ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 26, ఆగష్టు 2025 | 16 పేజీలు



## కౌజు పిట్టల పెంపకం యూనిట్, చేపల పెంపకం యూనిట్‌ను పరిశీలించిన కలెక్టర్

16వ పేజీలో...



- బిల్లుల చెల్లింపునకు ఊరట
- వివరాలు సేకరిస్తున్న అధికారులు
- ప్రభుత్వ కార్యాలయాలకు సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు
- విద్యుత్ వినియోగం ఆధారంగా వివరాల సేకరణ

# సౌర విద్యుత్ కల్పనకు సమాయత్తం

2లో..

**ప్రభాతవార్త, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి :** రోజురోజుకూ విద్యుత్ వినియోగం పెరుగుతుంది. విద్యుత్ కనెక్షన్లు తీసుకునే వారి సంఖ్య అధికమవుతుంది. గృహ, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు సంబంధించి కనెక్షన్ల సంఖ్య పెరుగుతూ పోతుంది. విద్యుత్తు లేకుండా ఏ ఒక్కరు కూడా ఉండలేని పరిస్థితి నెలకొంది. పది నిమిషాలు కరెంటు లేకపోతే ఉక్కిరిబిక్కిరి అవుతారు. విద్యుత్ కోసం ఎదురు చూస్తుంటారు. మానవుడి జీవితంలో విద్యుత్తు కూడా రోజువారి వస్తువుగా మారింది. ఈ క్రమంలోనే విద్యుత్ వినియోగము పెరుగుతుంది. ప్రభుత్వ కార్యాలయాలలో సైతం విద్యుత్ వాడకం అధికమైంది. కార్యాలయ పనులు ఉన్నప్పుడు కొన్ని సందర్భాల్లో రాత్రి 10 గంటల వరకు కూడా సిబ్బంది పనులు చేస్తుంటారు. దీంతో విద్యుత్తు బిల్లులు అధిక మొత్తంలో వస్తున్నాయి. ప్రభుత్వానికి బిల్లులు చెల్లించటం భారంగానే పరిణమించింది.

వేలు, లక్షల్లో బిల్లులు చెల్లించాలంటే ఆర్థిక భారం అవుతుంది. జిల్లా కలెక్టరేట్ వంటి కార్యాలయాల్లో మరింత ఎక్కువ విద్యుత్తు బిల్లులు వస్తున్నాయి. బిల్లుల భారం తగ్గించేందుకు గాను ప్రభుత్వము ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు సమాయత్తమైంది. అన్ని ప్రభుత్వ భవనాలకు సౌర విద్యుత్ అందించాలని ప్రభుత్వం నిర్ణయించి వివరాల సేకరణలో పడింది. విద్యుత్తు బిల్లుల చెల్లింపు భారమైన నేపథ్యంలో



వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ డీఎస్పీ రమేష్



**చుంచుపల్లి, ఆగస్టు 25- ప్రభాతవార్త:** పెర్టిలైజర్ షాపు యజమాని నుంచి లంచం తీసుకుంటూ వ్యవసాయశాఖ

## ఏసీబీకి వలలో వ్యవసాయ శాఖ
# అసిస్టెంట్ డైరెక్టర్

రూ.25 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన నరసింహారావు

- వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ రమేష్

2వ పేజీలో...

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా..
# నిర్వహించాలి



**ఖమ్మం, ఆగస్టు 25, ప్రభాతవార్త**

వైభవోపేతంగా, ప్రశాంతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, వైభవోపేతంగా జరగాలని అన్నారు. వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఘనంగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, గణేష్ మండపాలకు విద్యుత్ సరఫరా, నిమజ్జనం పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో మంచి



2లో..

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వినాయక విగ్రహాల తరలింపు సమయంలో జాగ్రత్తలు పాటించాలి
- ప్రతి గణేష్ మండపం వద్ద ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలు ఉంచాలి
- ప్రతి గణేష్ మండపానికి లైన్ మెన్ విద్యుత్ కనెక్షన్ అందిస్తారు
- నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనంపై ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులతో సమీక్షించిన కలెక్టర్

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. నవరాత్రి వేడుకల సందర్భంగా ఖమ్మం జిల్లాలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. గణపతి విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడా విద్యుత్ షాక్ గురికాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ కాకుండా ఏర్పాట్లు చేయాలని, ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు అధికారులతో పూర్తి స్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 7 చోట్ల ఎక్కువ సంఖ్యలో నిమజ్జనం జరిగే ప్రాంతాల వద్ద అవసరమైన బారికేడ్లు, క్రేన్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, లైటింగ్ ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం అమ్మడానికి వీలు లేదని, మధ్య నిషేధం కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నిమజ్జనం పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము తేలు కాటు మందులు అందుబాటులో పెట్టాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద 3 షిఫ్టుల్లో పారిశుద్ధ్య సిబ్బంది నియమించి పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్ లలో అదనపు డ్రైవర్ లు, క్రైయిన్ మరమ్మత్తు చేసే మేకానిక్ లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు నాడు ఉదయం 6 గంటల వరకు క్రెయిన్ లు సిద్ధంగా ఉండాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో అడ్డు వచ్చే చెట్టు కొమ్మలను తొలగించాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన మేర గజ ఈతగాళ్ళ ను షిఫ్టుల వారిగా నియమించాలని, స్విమ్మర్స్ తో ముందుగానే చర్చించి వారికి షిఫ్టు వివరాలు తెలియజేయాలని అన్నారు. ప్రతి వినాయక మండపం వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్, హెల్త్ మొదలగు ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలతో కూడిన చిన్న పోస్టర్ ప్రదర్శించాలని అన్నారు. గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. నిమజ్జన పాయింట్ లకు అప్రోచ్ రోడ్డు సరిగ్గా ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలో ప్రతి వినాయక విగ్రహం మండపం రిజిస్టర్ కావాలని, ప్రతి విగ్రహం వద్ద చేసే ఏర్పాట్ల వివరాలు ముందుగానే తెలుసుకోవాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే ఇంటర్నెట్, కేబుల్ లను సరి చేయాలని అన్నారు. ప్రతి గణేష్ మండపానికి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం ఉచిత విద్యుత్ కనెక్షన్ అందిస్తుందని, మండపానికి విద్యుత్ కనెక్షన్ ను లైన్ మెన్ అందిస్తారని, ప్రజలు ఎవరు అనవసరంగా విద్యుత్ కనెక్షన్ పెట్టబోయి ప్రమాదాలకు గురి కావద్దని కలెక్టర్ కోరారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ నిమజ్జనం రోజు ఊరేగింపు కార్యక్రమం, చివరి పూజ సూర్యాస్తమం కంటే ముందే సాయంత్రం 4.00 గంటల ప్రాంతంలో ప్రారంభించాలని ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు. నిమజ్జనం నాడు విగ్రహం తరలించే వాహనాలు ముందుగా బుక్ చేసుకోవాలని, విగ్రహం తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేసుకోవాలని అన్నారు. వినాయక మండపం సమీపంలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపు ఉంటే, అబ్కారీ శాఖ అధికారులు వెంటనే కట్టడి చేయాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు వివాదాస్పద ప్రాంతాల్లో మండపాలు పెట్టవద్దని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్, ఉత్సవ సభ్యులు, పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన సమయంలో రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద త్రాగునీటి సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉండాలని అన్నారు. ఆర్టిసి నుంచి డ్రైవర్లు, మెకానిక్ లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరపడానికి సంపూర్ణ సహకారం పోలీస్ శాఖ నుంచి అందిస్తామని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. నగరాలు, పట్టణ స్థాయిలో కూడా వినాయక నిమజ్జనం, నవరాత్రి ఉత్సవాలపై రివ్యూ సమావేశం నిర్వహించాలని అన్నారు. మున్సిపాలిటీ స్థాయిలోనే వివిధ శాఖల మధ్య కోఆర్డినేషన్ ఉండాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ, పోలీస్ బందోబస్తు, విద్యుత్ సరఫరా, ఫైర్ సేఫ్టీ చాలా కీలకంగా పరిగణించాలని అన్నారు. అనంతరం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మట్టి గణపతి విగ్రహాల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మ శ్రీ, టీజీ ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, సహాయ ఎక్సైజ్ పర్యవేక్షకులు వి. వేణుగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్, ఇరిగేషన్ అధికారి వెంకట్రామ్, జిల్లా రవాణా అధికారి వెంకట రమణ, ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఖమ్మం అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, ఎఫ్.ఆర్.ఓ. నాగేశ్వర రావు, ఈఈ పంచాయతీ రాజ్ యు. మహేష్ బాబు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవీందర్, మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, స్థంభాద్రి గణేష్ ఉత్సవ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ విద్యాసాగర్, కార్యదర్శి జైపాల్ రెడ్డి, కన్వీనర్ ప్రసన్న కృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు సాయి కిరణ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

అసిస్టెంట్ డైరెక్టర్ ఏసీబీ అదికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఏసీబీ డీఎస్పీ రమేష్ వెల్లడించారు. మండలంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహారావు ఇటీవల తనిఖీల్లో భాగంగా యూరియా అమ్మకాలకు సంబంధించి పాల్వంచ మండలంలోని ఉల్వనూరులో ఉన్న ఫెర్టిలైజర్ షాపు సిబ్బందిని మీ వద్ద ఎలాంటి లైసెన్సులు లేవని బెదిరించి రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో వారు ఏసీబీని ఆశ్రయించారు. ఏసీబీ అధికారుల సూచనల మేరకు సంబంధిత వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌కు ఫోన్ చేసి తాము అంత ఇచ్చుకోలేమని చెప్పడంతో రూ.30 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఏసీబీ అధికారుల సూచనల మేరకు తాము రూ.25 వేలు ఇస్తామని చెప్పడంతో సదరు అధికారి ఒప్పుకున్నారు. దీంతో రూ.25 వేలు నగదును సదరు అదికారికి ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడులు చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎవరైనా ఏ ప్రభుత్వ అదికారి అయినా చట్టబద్దంగా పనిచేయాలి కానీ, ఎవరైనా డబ్బులు అడిగితు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064, లేదా అధికారిక నంబర్ 9154388981కు కాల్ చేయాలని, 24 గంటలు అందుబాటులో ఉంటామని, ఏ స్థాయిలో ఉన్న అధికారి అయినా కానీ లంచం అడిగితే తమకు ఫిర్యాదు చేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని డీఎస్పీ వెల్లడించారు.




## సురవరం సుధాకర్‌రెడ్డికి ఘన నివాళులు

చింతకాని, ప్రభాతవార్త



మండల కేంద్రంలో గంగవరపు విజయకుమార్ భవన్లో జరిగిన సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి సంతాప సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురవరం పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గం సభ్యులు కొండపర్తి గోవిందరావు ఏపూరి రవీంద్రబాబు పావులూరి మల్లికార్జునరావు కూచిపూడి రవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు ఖమ్మం మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు మండల సహాయ కార్యదర్శిలు మార్గం శ్రీను అబ్బురి మహేష్ మండల నాయకులు దొబ్బల వెంగళరావు సింగారపు సత్యనారాయణ కొల్లి రవి గోగుల ఆది వేముల జానికిరాములు నారపోగు హైమ తాళ్లూరి యాదరిగి పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లకు నోడల్ అధికారిగా గృహ నిర్మాణ శాఖ పీడి చొరవ తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ. ప్రభాతవార్త. ఆగస్టు 25

ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక, మెటీరియల్ విషయాలలో ఇబ్బందులు కలుగకుండా నోడల్ అధికారిగా గృహ నిర్మాణ శాఖ పీడి చొరవ తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక ట్యాక్స్ ను పంచాయతీ రాజ్ శాఖ సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. మిర్యాలగూడ నియోజక వర్గ పరిధిలో ఏర్పాటు చేయనున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు 1000 మెట్రిక్ టన్నుల ఇసుకను ఇచ్చేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ తీర్మానిం చింది. అలాగే మూసి పూర్తిస్థాయిలో ప్రవహి స్తున్నందున పరివాహక ప్రాంతంలో అందు బాటులో నదీ తీర ప్రాంతం నుండి ఇసుకను తతీసేందుకు కమిటీ తీర్మానించింది. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మైన్స్ శాఖ సహాయ సంచాలకులు జాకబ్, డిపిఓ వెంకయ్య, గృహనిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్ హాజరయ్యారు.

## సౌర విద్యుత్ కల్పనకు సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి..)

సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తే బిల్లులు తగ్గనున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల సంస్థ(టీజీ రెడ్కో) అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. కొన్ని ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు ఉన్నాయి. మరికొన్ని కార్యాలయాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. అయితే పక్కాభవనాలు ఉన్న కార్యాలయాలలో మాత్రమే ముందుగా సౌర విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు రెడ్ కో అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

ప్రతి మండల కేంద్రంలో వివిధ శాఖలకు సంబంధించి కార్యాలయాలు ఉన్నాయి. కొన్ని పక్కాభవనాల్లో నిర్వహిస్తుండగా మరికొన్ని అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. మండల పరిషత్, తాసిల్దార్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, ఆస్పత్రి, పశువైద్యశాల, సహకార సంఘాలు, విద్యా సంస్థలు, తదితర కార్యాలయాలు ఉన్న సంగతి తెలిసిందే. ప్రతి కార్యాలయంలో సిబ్బంది విధులను నిర్వహిస్తున్న నేపద్యంలో విద్యుత్ బిల్లులు పెద్ద మొత్తంలోనే వస్తున్నాయి.

ఈ క్రమంలో పక్కాభవనాలు ఎక్కడెక్కడ ఉన్నాయి, భవనాలు ఎంత విస్తీర్ణం లో ఉన్నాయి, అక్కడ ఎంత విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లను ఏర్పాటు చేస్తే బాగుంటుంది తదితర వివరాలను సేకరించే పనిలో అధికారులు ఉన్నారు. మండల కేంద్రంలోని పక్కా భవనాల్లో నిర్వహిస్తున్న ప్రభుత్వ కార్యాలయాలకు తప్పనిసరిగా సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. విద్యుత్ వినియోగం వివరాలను తెలుసుకుంటున్నారు. ఒక్కొక్క కార్యాలయానికి నెలకు ఎంత బిల్లు వస్తుంది వివరాలు రాబడుతున్నారు.

ఆ తర్వాత రెండు కేటగిరీలుగా విభజించి సోలార్ విద్యుత్ ప్లాంట్లను అమర్చనున్నారు. తక్కువ విద్యుత్తు వినియోగము ఉన్న కార్యాలయాల్లో ఎల్టీ సర్వీస్ కింద సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తారు. విద్యుత్ వినియోగము ఎక్కువగా ఉన్న భవనాలకు హెచ్ టి సర్వీస్ కింద సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తారు. 2000 రూపాయల నుంచి 3000 రూపాయలు విద్యుత్ బిల్లు వచ్చే కార్యాలయాలకు ఎల్టి సర్వీస్ కింద మూడు నుంచి ఐదు కిలోవాట్ల సామర్థంతో కూడిన సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు.

అదేవిధంగా విశాల భవనాలలో అధిక విద్యుత్ వినియోగించే వాటికి హెచ్ టి సర్వీస్ కింద 100 కిలో వాట్లకు పైగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు నిర్ణయించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. వివరాల సేకరణ పూర్తికాగానే జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతారు. ఆ తర్వాత ప్రభుత్వము ఆమోదించి బడ్జెట్ కేటాయిస్తుంది. టెండర్లు ఆహ్వానించి సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు పనులు ప్రారంభిస్తారు. ఇప్పటికే కొన్ని విద్యాసంస్థల్లో సౌర విద్యుత్ ప్లాంట్లు అమలు చేస్తున్నారు. జిల్లాలో సాధ్యమైనంత తొందరలో ఈ ప్లాంట్లు ఏర్పాటు చేసే దిశగా రెడ్ కో అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతము రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు. లోటు బడ్జెట్ తో ఆర్థిక సమస్యలు తలెత్తుతున్నాయి.

ఈ క్రమంలోనే భారం తగ్గించుకునేందుకు ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు.

పలు సందర్భాల్లో విద్యుత్ బిల్లులు చెల్లించక కనెక్షన్లు కట్ చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. దీంతో కార్యాలయాల ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకే ప్రభుత్వము సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు నిర్ణయం తీసుకుంది.

# మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన ఎంఈవో

**కేజీబీవీలో విద్యార్థులతో కలిసి భోజనం..**
**మెనూ ప్రకారం వండి, వడ్డించాలని సిబ్బందికి సూచన**
**ఉపాధ్యాయులు ఉన్నతమైన బోధన చేయాలి..**

*కూసుమంచి, ఆగష్టు25 (ప్రభాతవార్త) :* ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉన్నతమైన శిఖరాలు అధిరోహించేందుకు దోహదపడే విధంగా బోధన చేయాలని మండల విద్యాధికారి బీవీ రామాచారి కోరారు. సోమవారం మండలంలోని జీళ్లచెరువు ప్రాథమిక పాఠశాల, కూసుమంచి ప్రాథమిక పాఠశాల, గంగబండతండ ప్రాథమిక పాఠశాల, కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనం పరిశీలించారు. సిబ్బంది మెనూ ప్రకారం



వండి విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. ప్రభుత్వం అన్ని విధాల ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పింస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు భోధన చేసి విద్యార్థుల ఉన్నతికి పాటుపడాలని కోరారు. అనంతరం గంగబండ తండ సమీపంలోని కేజీబీవీ ని సందర్శించి విద్యార్థులతో పాటు కలిసి మధ్యాహ్న భోజనం



చేశారు. వంటశాలను ప్రత్యేకంగా పరిశీలించి పరిశుభ్రత పాటించాలని, నాణ్యమైన భోజనం విద్యార్థినీలకు అందించాలన్నారు. అనంతరం కేజీబీవీలో పలు రికార్డులను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలలో ఎంఈవోతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత లేకుండా అందించాలి..

*కొనిజర్ల ఆగష్టు 25 ప్రభాత వార్త:* సకాలంలో వర్షాలు కురుస్తుండడంతో రైతులు వ్యవసాయ పంటలు సాగు చేస్తున్న తరుణంలో ప్రస్తుతం యూరియా కొరత ఏర్పడటం వల్ల రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే వ్యవసాయ పంటలకు సరిపడా యూరియా ఎరువులు అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కొనిజర్ల మండల సమితి ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు రైతు సంఘం కొనిజర్ల మండల సమితి ఆధ్వర్యంలో మండల తహాసీల్దార్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్యాలయము ధర్నా నిర్వహించి. అనంతరం తహాసీల్దార్,వ్యవసాయ శాఖ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ జిల్లా రైతు సంఘం కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు లు పాల్గొని మాట్లాడుతూ ఖరీఫ్




పంటలు సాగు చేసే సమయంలో కేంద్ర ప్రభుత్వం రైతుల పంటలకు యూరియా ఎరువును సరఫరా చేయకుండా తెలంగాణ రైతులను ఇబ్బందులు గురిచేస్తుందని వారి ఆరోపించారు బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారుల వచ్చినప్పుడు నుండి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా రైతులపై సవితి తల్లి ప్రేమను అవలంబిస్తుందని వారు పేర్కొన్నారు దేశానికి అన్నం పెట్టే రైతులను ఇబ్బంది పెట్టే దుర్మార్గమైన ఆలోచన బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేయటం వారి పతనానికేనని వారు ఆరోపించారు యూరియా ఎరువులు రైతులకు అందించడంలో నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం వల్లే రైతులు వ్యవసాయ పనులు వదిలిపెట్టి యూరియా ఎరువు కోసం పడిగాపులు కాస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వ్యవసాయ పంటలకు సరిపడా యూరియా ఎరువులు సంపూర్ణంగా అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఇట్టి ధర్నా కార్యక్రమంలో జిల్లా నాయకులు స్వర్ణ రమేష్,తోటపల్లి సీతారాములు, మండల అధ్యక్షులు దేరంగు లలక్ష్మయ్య,కార్యదర్శి సోమయ్య, పెద్దమల్ల రత్తయ్య, చింతల ఆదినారాయణ, బుఖ్య సూర్యం, కొమ్మినేని వెంకయ్య, అడపా బాబు, పుట్ట సత్యనారాయణ, చింతల ఆదిరెడ్డి, కొమ్మినేని నరసరావు, సూరంపల్లి రమేష్,ఎర్ర శ్రీను, తుప్పతి రామారావు, తమ్మిశెట్టి ఉపేందర్,చల్లా గోపాలకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మల్లి బాబు యాదవ్,

*కామేపల్లి,ఆగష్టు 25 ప్రభాత వార్త:* డిసిసిబి డైరెక్టర్,మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్,అఖిల భారత యా దవ మహాసభ జిల్లా నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్ ఆదివారం పలు బాధి త కుటుంబాలను పరామర్శిం చారు.కొణిజర్ల మండలం చిన్నగోపతి గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి పగడాల మధు సోదరుని కుమారుడు పగడాల మనోజ్ కుమార్, కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ జిల్లా నాయకులు, జిల్లా యాదవ సంఘం నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు సతీమణి పుచ్చకాయల గురవమ్మ, ఖమ్మం నగరానికి చెందిన యాదవ సంఘం నాయకులు దాసరి నాగయ్య ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది.సోమవారం జరిగిన వారి దశదినకర్మ కార్యక్రమాల కు అఖిల భారత యాదవ మహాసభ నేతలు మేకల మల్లిబాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్ హాజరైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.వారి కుటుంబాలను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తదనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన ముచ్చర్ల గ్రామానికి చెందిన సిరిపురం లలితమ్మ, కూతురు వివాహం జరిగి అప్పగింతలు అయ్యే సమయంలో గుండెపోటుతో మరణించిన అబ్బాస్ పురం గ్రామానికి చెందిన బానోతు కళ్యాణి,,బారుగూడెం శ్రీ సిటీ వద్ద జరిగిన బొడ్డు లక్ష్మయ్య దశదినకర్మ కార్యక్రమాలలో మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబాలను ఓదార్చి మనోధైర్యం కల్పిం చారు.ఈ కార్యక్రమంలో గూదే భద్రయ్య,దేగల ఉపేందర్, రామారావు,ఏపూరి లలితాదేవి, వీరబాబు, మాదాల లింగయ్య,సుశీల, బుచ్చయ్య, నల్లపునేని వినోద రావు,ధరావత్ లాలు,ధరావత్ రవి, కుమార్,తేజ పాల్గొన్నారు.

# ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని బిజెపి ధర్నా

*కామేపల్లి, ఆగష్టు 25 ప్రభాత వార్త:* కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ బిజెపి రాష్ట్ర నాయకులు ప్రదర్శన నిర్వహిం చారు.అ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన మెమోరాండంను సిహెచ్ సుధాకర్ కు అందజేశారు. రాష్ట్ర నాయకులు భాగం రంగారావు, భూక్య శ్రీను నాయక్, మండల అధ్యక్షులు జర్పుల రామారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చే ముందు అనేక హామీలు ఇచ్చిందని,నేటికీ హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో జాలే శ్రీను యాదవ్,



జర్పుల కృష్ణ,రాయల రమణయ్య,రవీందర్, కొమ్మినేని భద్రయ్య,వేముల వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిబంధనలు పాటించాలి

*కామేపల్లి, ఆగష్టు 25 ప్రభాతవార్త :*



గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ శాఖ ో జారీచేసిన నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సిఐ బి.తిరుపతి రెడ్డి, ఎస్సై బి.సాయికుమార్ కోరారు. సోమవారం ప్రత్యేక సమావేశంలో ఉత్సవ నిర్వాహకు లు,కమిటీ సభ్యులు,మత పెద్దలు,రాజకీ య పక్షాల నాయకులతో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో వారు ప్రసం గించారు.శోభాయాత్రల సమయంలో డీజే లు పెట్టవద్దని, టపాసులు కాల్చవద్దని కోరారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకు నేందుకుగాను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలీస్ శాఖ చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహక రించాలని కోరారు.ప్రజలు పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు

### శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి.. ఎస్సై

*కొణిజర్ల ఆగష్టు 25 ప్రభాత వార్త:* గణేష్ నవరాత్రుల ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని స్థానిక కొణిజర్ల ఎస్సై జి సూరజ్ కోరినారు.గణేష్ మండపాల నిర్వహణ కమిటీల సమావేశం సోమవారం స్థానిక మండల పోలీస్ స్టేషన్లో నిర్వహించి దిశా నిర్దేశం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూశాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు జరుపుకోవాలనీ, గణేష్ మండపం నిర్వహణ కోసం పోలీసుశాఖ వారు రూపొందించిన పోర్టల్ ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఆన్లైన్ నమోదు అనేది కేవలం మండపం నిర్వహణకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని, ఇట్టి సమాచారం ద్వారా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత,, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసువారికీ సులువుగా ఉంటుందన్నారు.పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని,అటు తరువాతనే వినాయక మండాపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు దిశా నిర్దేశం చేశారు.గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమనిబంధనలు తెలుపుతూగణేష్ మండపం నిర్వహణ కోసం పోలీసుశాఖ వారు రూపొందించిన పోర్టల్ [illegible] లో ధరఖాస్తు చేసుకొని అనుమతి తీసుకోవాలి,విగ్రహం ఏర్పాటు స్థలం ప్రైవేట్ వ్యక్తికి చెందినదైతే, సంబంధిత వ్యక్తుల నుండి ఎటువంటి అభ్యంతర లేదని ధృవీకరణ పత్రం పొందాలని,గణేష్ మండపాల నిర్వహణకు అవసరమైన విద్యుత్ కోసం విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలనివిద్యుత్ షార్ట్ సర్క్యూట్ నివారించేందుకు,నాణ్యమైన విద్యుత్ తీగలు,పరికరాలు గణేష్ మండపాల వద్ద ఉపయోగించాలని,వర్షంకాలాన్ని దృష్టి పెట్టుకొని ప్రతీ మండపాన్ని రేయిన్ ప్రూఫ్ టెంట్ తో పాటు, తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని,పశువులు, కోతులు, కుక్కలు గణేష్ మండపాలలోకి రాకుండా నిర్వాహలు బాధ్యతలు తీసుకోవాలని,గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్ల ను మండపంలో ఏర్పాటు చేయాలని,సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో శోభాయాత్ర సందర్భంగా ఎట్టిపరిస్థితులోను డిజేను ఏర్పాటు చేయరాదు. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలల్లో క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలని,గణేష్ మండపాల వద్ద వెలిగించే దీపాల విషయంలో తగిన ముందస్తు జాగ్రత్తలు పాటింస్తూ,విద్యుత్, తదితర కారణాల వల్ల ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్లలో ఇసుక,నీళ్లు ఏర్పాటు చేసుకోవాలి,గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ బుక్ ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరినారు.

# రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి



*బూర్గంపహాడ్, ఆగస్టు 26, ప్రభాతవార్త:*

రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని బూర్గంపాడు మండల రేషన్ డీలర్ అధ్యక్ష బానోత్ బాలాజీ, కార్యదర్శి బానోత్ రెడ్యానాయక్‌లు అన్నారు. సోమవారం రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం కొరకు, రాష్ట్ర వ్యాప్తంగా ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న రేషన్ డీలర్ల కమీషన్ విడుదల కొరకు తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ అధ్యక్షులు నాయకోటి రాజు పిలుపు మేరకు వారి ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్యకు మెమోరాండం అందించారు. అనంతరం అధ్యక్షులు బానోత్ బాలాజీ మాట్లాడుతూ ఏ ప్రభుత్వ ఉద్యోగికి అయినా ఒక నెల లేద రెండు నెలలు జీతం రాకపోతే కుటుంబ పోషణ ఎంత ఇబ్బందిగా ఉంటుందో మనకందరికీ తెలిసిందేనని, అలాంటిది ఐదు నెలలుగా కమీషన్ రాకపోవడంతో డీలర్లు అప్పులపాలై జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో జూన్, జులై, ఆగస్టు మూడు మాసాలకు కలిపి ఒకే సారి బియ్యం పంపిణీ చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించిందని, అయినా ఎనో వ్యయ ప్రయాసాలనోర్చి ఉదయం 7గంటల మొదలు రాత్రి 10గంటల వరకు బియ్యం పంపిణీ చేశామని తెలిపారు. ప్రభుత్వం ఆదేశానుసారం ఏ పనికైన సిద్ధ ఉన్నా డీలర్ల సమస్యలు తీర్చకపోవడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర నాయకత్వం పిలుపు మేడా ఆమరణ నిరాహార దీక్షలు చేయడానికి కూడా వెనుకాడబోమని అన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ హుస్సేన్, డీలర్లు వెంకటేశ్వర్లు, రమేష్, శ్రీను, బీ కృష్ణాచారి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికి యూరియా సరఫరా చేయాలి

## -బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వ్యవసాయాధికారికి వినతి



*చర్ల, ప్రభాతవార్త :*

బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు చర్ల మండల కేంద్రంలోని అగ్రికల్చర్ కార్యాలయం ముందు పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో యూరియా కొరతపై ధర్నా నిర్వహించి వ్యవసాయాధికారి లావణ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ .. రైతుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెసు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులకు మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెసు ప్రభుత్వం నట్టేట ముంచుతుందని, ప్రభుత్వ ముందు చూపు లేకపోవడం వల్లన యూరియా సరఫరా సక్రమంగా జరగక పోవడంతో రైతులు రోడ్డుపైకి రావలసిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. పంటలు పండక పండిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల్లో కూరుకుపోయిన రైతులకు కనీసం యూరియా కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉందని, రైతుల పట్ల కాంగ్రెసు ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని, రైతు రుణ మాఫీ రైతులందకి చేయలేదని, రైతు బంధు పూర్తిగా ఇవ్వలేదని, రైతు బీమా లేదు నీళ్ళు లేవు కరెంటు లేదు అంటూ దుయ్యబట్టారు. కెసిఆర్ 9 సంవత్సరాల పరిపాలనలో ఏనాడు యూరియా ఇబ్బందులు లేవని, ఇప్పటికైన ప్రభుత్వం రైతులకు సరిపడే యూరియా అందించాలని లేని ఎడల రేపు రాబోయే ఎన్నికల్లో రైతులు ఓటు ద్వారా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పంజా రాజు, తడికల బుల్లబ్బాయి, డివిజన్ యూత్ నాయకులు కాకి అనిల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంబత్తిని రాము, బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు అంబోజీ సతీష్, కారం కన్నారావు, సాదిక్, కట్టం కన్నారావు, రత్నాల శ్రీరామ్మూర్తి, బట్ట కొమరయ్య, తడికల చంద్రశేఖర్, సంత పూరి సతీష్ ,ఎడ్ల రామదాస్, గాదం శెట్టి కిషోర్, కుక్క డపు సాయి, గుమ్మల నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన విద్యుత్ శాఖ ఉద్యోగులకు చెక్కులు అందజేత



*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

టీజీఎన్‌పీడీసీఎల్ విద్యుత్ సంస్థలో విధులు నిర్వరిస్తున్న మరణించిన వారి కుటుంబాలకు మునుపెన్నడూ లేని విధంగా మొదటిసారిగా ఆర్టీసన్స్ కు వర్క్‌మెన్ కాంపెన్సేషన్ చెక్కులు మంజూరు కాగా సోమవారం భద్రాచలం డివిజనల్ ఇంజనీర్ కే.జీవన్‌కుమార్ ఆ చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా డీఈ జీవన్‌కుమార్ మాట్లాడుతూ .. పినపాకకు చెందిన కొత్తపల్లి రమేష్ ఆర్టీసన్‌కు విద్యుత్ కార్మికులు, ఉద్యోగులు కలిసి ఆర్థిక సహాయం నిమిత్తం రూ.2లక్షలు సేకరించి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడం జరిగిందని, అదేవిధంగా రూ.12,03,500లు వర్క్‌మెన్ కాంపెన్సేషన్ కింద చెక్కు మంజూరు అయ్యిందని, ఇటీవల మరణించిన తాటి కోటేశ్వరరావు ఆర్టీసన్‌కు రూ.14,45,050లు మంజూరు కాగా ఆ చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏడీఈ టీ.వేణు, ఏ.ఈ లు రాజారావు, జ్యోతి, రోహిణి, సీఐటీయూ కార్యదర్శి వెంకటరాజు,జూనియర్ పరిపాలనా అధికారులు రాజ్ కుమార్, షబ్బీర్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా గ్రంధాలయ చైర్మన్‌ను కలిసిన బీసీ ఐక్యవేదిక నేతలు



*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

జిల్లా గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబుని బీసీ ఐక్యవేదిక భద్రాచలం నాయకులు సోమవారం గ్రంథాలయంలోని కార్యాలయంలో కలిసి వారిని శాలువాతో ఘనసత్కారం చేసి ఆయనను భద్రాచలం బిసి ఐక్యవేదిక కార్యాలయం రావాలని ఆహ్వానించారు. సాను కూలంగా స్పందించి తప్పకుండా వస్తానని బీసీ ఐక్యత సభ్యులందరినీ కలుస్తారని హామీ ఇచ్చి ఉన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బొలిశెట్టి రంగారావు ప్రధాన కార్యదర్శి బండారునాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు అను గోజు నరసింహ చారి, పూజారి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు లైఫ్ స్కిల్స్‌పై అవగాహన



*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతారామపురం గ్రామంలో ఉన్న ఏకలవ్య మోడల్ పాఠశాలలో విద్యార్థులకు లైఫ్ స్కిల్స్‌పై అవగాహన కల్పించారు. ఎఫోర్ట్ అండ్ క్రై సంస్థ ద్వారా సోమవవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులలోని ఆత్మగౌరవాన్ని పెంచడానికి దృడమైన ఆత్మవిశ్వాసం కలిగి జీవించడానికి, విద్యారంగంలో విభిన్న ఆలోచనలు కలిగి ముందుకు కొనసాగడానికి, విద్యార్థుల యొక్క హక్కులను, వివరించుట, భవిష్యత్తు వైద్యరంగంలో, విద్యారంగంలో నూతనమైన ఆలోచన కలిగి జీవించడానికి, జీవితంలో స్వేఛగా మాట్లాడే హక్కుల గురించి, విద్యారంగంలో, క్రీడారంగంలో ఉన్నతమైన స్థాయిలో ఎదగడానికి తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఫోర్ట్ కమ్యూనిటీ ఆర్గనైజర్స్ సీతరామయ్య, నర్సింహారావు, గోపి, మోనిక, పాఠశాల ప్రిన్సిపాల్ విజెందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.




# పదోన్నతి పొందిన బెక్కంటికి పలువురు అభినందనలు

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*





దుమ్ముగూడెం మండలం నర్సపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి, ఆదిలక్ష్మమ్మ మెమోరియాల్ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్న బెక్కంటి శ్రీనివాసరావుకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి లభించింది. దీంతో బెక్కంటి శ్రీనివాసరావును దుమ్ముగూడెం ఎంపీడీవో వివేక్ రామ్, ఎంఈవో సున్నం సమ్మయ్యలు సోమవారం ఆయనను పాఠశాలలో సన్మానించి, అభినందించారు. అలాగే పీజీ హెచ్‌ఎంగా ప్రమోషన్ పొందిన బెక్కంటిని, పలువురు యుటిఎఫ్ మండల నాయకులు, ఐటీసీ పీఎస్‌పీడీ సారపాకకు చెందిన సిబ్బంది సన్మానించి, అభినందించారు.

# రెండు తలాల పాము పట్టివేత

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*





దుమ్ముగూడెం మండల పరిధిలోని రేగుబల్లి గ్రామంలో రెండు తలాల పాము ప్రత్యక్షమయింది. దీంతో గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న దుమ్ముగూడెం ఎఫ్‌ఆర్‌ఓ కమల తన సిబ్బందితో కలిసి రేగుబల్లి గ్రామం వెళ్లారు. రెండు తలాల పాము గ్రామస్తుల నుండి స్వాధీన పరుచుకుని, అటవీ ప్రాంతంలో వదిలేసినట్లు రేంజర్ విలేఖర్లకు తెలిపారు.

# 2,3 తేదీలలో మండల స్థాయి ఆటల పోటీలు

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

దుమ్ముగూడెం మండలంలో సెప్టెంబర్ 2,3 తేదీలలో ఎస్‌జిఎఫ్ఐ ద్వారా మండలంలోని కే.రేగుపల్లి1 పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య తెలిపారు. ఆటల పోటీల నిర్వహణపై సోమవారం వివిధ పాఠశాలల పీఈటీలు, పీడీలతో ఒక సమావేశం నిర్వహించారు. బాలబాలికలకు అండర్ 14, అండర్ 17లలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు మండలంలోని ప్రభుత్వ, ఆశ్రమ, ఏకలవ్య, కేజీబీవీ, ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ ఆటల పోటీలలో పాల్గొనన్నురాని ఆయన తెలిపారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ప్రజావాణి ధరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## - అదనపు కలెక్టర్ వేణుగోపాల్

కొత్తగూడెం, ఆగస్టు 25 - ప్రభాతవార్త:

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. అశ్వాపురం మండలం కళ్యాణపురం గ్రామానికి చెందిన గుమ్మడి సాగర్ ఇంటర్ వరకు చదివి నిరుద్యోగిగా ఉన్నానని కుటుంబ పోషణ భారంగా ఉన్నదని తనకు ఏదైనా ఒక కార్యాలయంలో అటెండర్ జాబు గాని వాచ్ మెన్ జాబు గాని ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన తలారి ముత్తయ్య ప్రజాపాలన కార్యక్రమంలో ఉచిత కరెంటు కొరకు గృహ జ్యోతి పథకంకి దరఖాస్తు చేసుకొని ఉన్నానని కానీ నా ఇంటికి కరెంట్ బిల్లు వస్తున్నాదని తనకు గృహ జ్యోతి పథకం కింద ఉచిత కరెంటు మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం చంద్రుగొండ



ఎంపీడీవో కి ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం ఇందిరానగర్ కు చెందిన మహమ్మద్ సాదిక్ తన భర్త 10 సంవత్సరాల క్రితం చనిపోయాడని తన కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తాను తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి రేషన్ కార్డు బెనిఫిట్స్ సరిపోవడం లేదని తన తెల్ల రేషన్ కార్డును అన్నపూర్ణ కార్డుగా మార్చగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం జిల్లా పౌరసరఫరాల అధికారికి ఎండార్స్ చేశారు. జూలూరుపాడు మండలం కొమ్ముగూడెం గ్రామపంచాయతీలో గతంలో నిర్మించినటువంటి పశువుల భవనం శిథిలావస్థలో ఉన్నదని చుట్టుపక్కల గోడలు కూడా పగిలిపోయి ఉన్నాయని పశువుల వైద్యం కొరకు ఇబ్బందిగా ఉన్నదని వారి గ్రామానికి కొత్త పశువుల భవనము మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా పశుసంవర్ధక అధికారికి ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ పాఠశాలలో పిల్లలను చేర్పించండి...

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, ఆగస్టు 25 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ పాఠశాలలలో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు. జిల్లాలోని 21 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీకి తరగతుల ప్రారంభించడానికి ప్రభుత్వము నుండి అనుమతి వచ్చిన సందర్భంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ ఈ 21 పాఠశాలల పరిధిలోని నాలుగు సంవత్సరాలు నిండిన బాల బాలికలను ప్రీ ప్రైమరీ తరగతులలో జరిపించడానికి మండల విద్యాశాఖ అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ పిల్లలకు కావలసిన యూనిఫామ్, పుస్తకాలు, క్రీడా పరికరాలు, అందించనున్నామని, పాఠశాలను రంగులతో ఆకర్షణీయంగా తయారు చేసి పిల్లలను ఆకర్షించాలని అన్నారు. ఈ పిల్లలకు మధ్యాహ్న భోజనం అదేవిధంగా అల్పాహారం కూడా అందించనున్నామని కలెక్టర్ తెలిపారు. పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు చేసి వారికి కావలసిన వైద్య సహాయం కూడా




అందించడానికి ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. పిల్లలకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో మండల విద్యాశాఖ అధికారులు ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని, ప్రతి పాఠశాలలో కనీసం 20 మంది పిల్లలు ఉండేటట్టుగా ఏర్పాట్లు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 1వ తేదీ నాటికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తిచేసి పిల్లలను ఒక పండగ వాతావరణం లో పాఠశాలల్లో చేర్పించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలతా లేనినా, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# తాచుపామును పట్టుకున్న సంతోష్

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 25 - ప్రభాతవార్త:

ఇరుకు ప్రదేశాలే పాములకు నిలయాలు కొత్తగూడెం కార్పొరేషన్ లోని న్యూ గొల్లగూడెంలో ఓ ఇంట్లో సోమవారం సాయంత్రం కోళ్ల గూట్లోకి తాచుపాము చేరి కలకలం సృష్టించింది. కోళ్లు కేకలు వేయడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఓ పాము కోళ్ల గూట్లోకి దూరడం చూసి భయంతో వెంటనే ప్రాణధార ట్రస్ట్ స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్ కు సమాచారం ఇచ్చారు. వెంటనే వారిని అప్రమత్తం చేసిన సంతోష్ అక్కడకు చేరుకుని చాకచక్యంగా గూట్లో దూరిన ఐదు అడుగుల తాచు పామును పట్టి బంధించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా ఇరుకు ప్రదేశాలు, రాళ్ల కుప్పలు, నిరుపయోగ సామానులే సర్పాలకు ఆవాసాలు





కాబట్టి ఇల్లు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం మంచిది అలాగే ఏజెన్సీ ప్రాంతం కాబట్టి సర్పాల పట్ల అవగాహన కలిగి ఉండడం అవసరమని వివరించారు.

# కారుణ్య నియామకాలను ఎత్తివేయాలని కాంగ్రెస్ కుట్రలు...

## - నోరుమెదపని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు

## - టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ

రుద్రంపూర్, ఆగస్టు 25 - ప్రభాతవార్త:

కొత్తగూడెం టీబీజీకేఎస్ కార్పొరేట్ ఆఫీసులో వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీను ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ పాల్గొని మాట్లాడారు...సింగరేణిలో కారుణ్య నియామకాలను ఎత్తివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ఏఐటియుసి, ఐఎన్టీయూసీ సంఘాలు నోరుమెదపడం లేదని, కార్మికులను మభ్యపెడుతూ మళ్లీ కార్మికులకులను మభ్యపెడుతూ చేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. కపట నాటకాలు ఆడుతు కార్మికులను కలుస్తున్న ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ నాయకులు స్పందించాలని, గతంలోనూ కారుణ్య నియమకాలను ఎత్తివేసే విధంగా చేసింది కూడా ఈ సంఘాలే అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికుల అనారోగ్యాలను దృష్టిలో పెట్టుకొని కారుణ్య నియమకాలను అమలు చేసిన ఘనత తొలి ముఖ్యమంత్రి




కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీదే అని అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28, 29 తేదీల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. 28వ తేదీన బొగ్గు గనులపై నల్ల బ్యాడ్జీలు ధరించి బీవీడీ లకు వినతి పత్రాలు సమర్పించుట , 29వ తేదీన అన్ని ఏరియాల బీబీ లకు వినతి పత్రాలు సమర్పించుట, సెప్టెంబర్ 2వ తేదీన సాయంత్రం 3.30 గంటలకు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీను గారు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య , ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్ హుస్సేన్ గారు,పిట్ సెక్రటరీ సూర్యనారాయణ, సెంట్రల్ జాయింట్ సెక్రటరీ వశీకర్ల కిరణ్ కుమార్ , సెంట్రల్ కమిటీ సభ్యులు బోరింగ్ శంకర్ మాదాసు ఈశ్వర్, గిన్నారపు ఎంటెక్ మహేందర్, వెంకట్, పాల్గొన్నారు.

# కోనేరు పుట్టినరోజు సందర్భంగా పారిశుధ్య సిబ్బందికి నిత్యావసరాలు పంపిణీ

చుంచుపల్లి, ఆగస్టు 25 - ప్రభాతవార్త:



సీనియర్ లయన్ మెంబర్ కోనేరు నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా చుంచుపల్లి మండలం నర్సింగ్ నగర్ బాదావత్ తండా గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ లయన్ కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి కోనేరు పూర్ణచంద్రరావు మాట్లాడుతూ... పారిశుధ్య సిబ్బందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం శుభ పరిణామమని ప్రతి ఒక్కరూ పారిశుధ్య సిబ్బందికి తమవంతుగా సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. పారిశుద్ధ సిబ్బంది సేవలను వెలకట్టలేమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్. కార్యదర్శి కలవల చంద్రశేఖర్ కోశాధికారి శ్రీశైలం జయ కుమార్ లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు పల్లపోతూ శ్రీనివాస్, షేక్ దస్తగిరి శ్రీధర్ రావు నగేష్ పాల్గొన్నారు.

# యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలి: 3వ టౌన్ సీఐ శివప్రసాద్

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 25 - ప్రభాతవార్త:

యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలని పట్టణ 3వ టౌన్ సిఐ కె. శివప్రసాద్ అన్నారు. పట్టణంలో పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు,కోచ్ షమీఉద్దీన్ జిమ్ ప్రారంభించి 10వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శివప్రసాద్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని,ప్రతీ రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా దృఢంగా,ఆరోగ్యంగా ఉంటారన్నారు.మనం ఏదైతే లక్ష్యం నిర్దేశించుకుంటామో దాని ఫలితం కోసం మనమే కష్టపడాలని ప్రతీ కష్టానికి ఫలితం తప్పకుండా ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరూ ఒక లక్ష్యం పెట్టుకొని ఆ లక్ష్యం కోసం 365 రోజులు నిరంతరం సాధన చేయాలని, సాధన చేస్తే సాధ్యం కానిదంటూ ఏది ఉండదన్నారు. గతంతో పోల్చుకుంటే క్రీడాకారులకు అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి వస్తున్నాయని తద్వారా క్రీడాకారులు ఎక్కువ సాధన చేసి రాష్ట్ర స్థాయిలో,జాతీయ స్థాయిలో జిల్లాకు పేరు వచ్చేలా కృషి చేయాలన్నారు. షమీఉద్దీన్ కోచ్ ఎన్నో ఏళ్ళుగా తన శిక్షణలో వందలాది మంది యువతీ,యువకులను రాష్ట్ర,జాతీయ బాడీ బిల్డింగ్,పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో ఎనలేని కృషి ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జేటీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, వై. శివసుబ్రమణ్యం,న్యాయవాది గోపికృష్ణ,మాలోత్ రాజా,ధారా నగేశ్,ఎలక్ట్రికల్ ఏడి రవి,ధర్మేందర్,లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు సకాలంలో యూరియ అందించాలని బిఆర్ఎస్ ధర్నా

**పాల్వంచ టౌన్, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**

రైతులకు సకాలంలో యూరియా అందించాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పాల్వంచ మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మాజీ సొసైటీ వైస్ చైర్మన్ కంపల్లి కనకేష్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పూసల విశ్వనాథం పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు రాజు గౌడ్ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొని రైతులు యూరియా కోసం పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. . ఈసందర్భంగా రైతులు యూరియా కోసం పడుతున్న బాధలు ఈ ప్రభుత్వం రైతులను గోసబుచ్చుకుంటుందని కాంపెల్లి కనకేష్ వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నాలో తెలిపారుగత పడేండ్లల్లో ఏరోజు యూరియా కోసం రైతులు గోస పడలేదాని గుర్తుచేసున్నారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు



పూసల విశ్వనాథం మాట్లాడుతూ... రైతులకు సకాలంలో యూరియా అందించాలేని అసమర్ధ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని దుయ్యబాట్టారు. పొలాల్లో ఉండాల్సిన రైతులను రోడ్డు మీదకు తేచ్చిన కాంగ్రెస్ కు రైతుల గోస తగులుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రమణ మూర్తి నాయుడు సింధు తపస్వి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు నెలల కమీషన్‌ను ఇవ్వాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**పాల్వంచ టౌన్, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**

రేషన్ డీలర్లకు గత ఐదు నెలలుగా రావాల్సిన కమీషన్‌ను వెంటనే ఇవ్వాలని కోరుతూ పాల్వంచ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు అధ్యక్షులు,పెండ్యాల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి, నెమలి పూరి రాజయ్య, అంగోత్ భావసింగ్, కూర చంద్రం,



కాట్రగడ్డ శ్రీనివాస్, దేవి, రాజీనామెరి, సోయం ధర్మయ్య పాల్గొన్నారు.

## సరస్వతి శిశుమందిర్‌కు టార్పాలిన్ అందజేత

**పాల్వంచ టౌన్, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**

పాల్వంచ శిశు మందిర్ స్కూల్‌లో ఇటీవల కురిసిన వర్షాలకు విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తెలియజేయగా వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్ స్పందించారు. కేశ శ్రీనివాస్ సహకారంతో ఒక టార్బల్ పట్టా ఇవ్వడం జరిగింది అది మొత్తానికి సరిపోతుంది అనుకున్నాము కానీ ఒక్క రూమ్ కి మాత్రమే సరిపోయింది ఇంకా మిగతా రెండు రూములకు సరిపోలేదు అని అన్నారు. దీంతో ఆ మూడు పట్టాలు కృష్ణమోహన్ మ్యాచింగ్ సెంటర్, రవి కిరాణం, వేమిశెట్టి సోమేష్‌లు ముందుకొచ్చి ముగ్గురు మూడు పట్టాలు శిశు మందిర్ స్కూల్ కోసం వారు ఇచ్చారు. ఈ సందర్భంగా వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ మాట్లాడుతూ... హిందూ సాంప్రదాయాలకు పెట్టింది పేరైన శిశు మందిర్ స్కూల్ మెయింటినెన్స్‌కి ఇబ్బందిగా ఉండటం చాలా బాధాకరమైన విషయం ఆయన అందులో ఉండే టీచర్స్ సాంప్రదాయాలకు విలువనిస్తూ



కేవలం రూ.4 వేల రూపాయలు జీతానికి మాత్రమే పనిచేస్తున్నట్లు తెలియజేశారు. త్వరలో దాతల సహకారంతో రేకులు ఉన్న ప్లేస్ లో ఒక స్లాబ్ చేద్దామని ఆలోచనలో ఉన్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు తోట జ్యోతి, మనీషా, సాయి లిఖిత్ పాల్గొన్నారు.

## మున్నూరుకాపులకు అండగా ఉంటాం : కనకేష్ పటేల్

**పాల్వంచ టౌన్, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**

పాల్వంచ మండలం, సత్యనారాయణపురం (మొండికట్ట) గ్రామ నివాసి మున్నూరు కాపు సంఘం సభ్యుడు కుడక వెంకన్న ఆరోగ్యంతో ఆదివారం ఉదయం చనిపోయారు. వారిది చాలా నిరుపేద కుటుంబం దహన సంస్కారాలు చేయడానికి కూడా వారి కుటుంబం వద్ద డబ్బులు లేకపోవడంతో ఆ గ్రామానికి చెందినటువంటి వారు విరాళాలు వేసుకుని దహన సంస్కారాలు చేస్తున్నారని, కుడక వెంకన్న కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం యొక్క వాట్సాప్ గ్రూప్ నందు ఇట్టి విషయాన్ని తెలియపరచగా స్పందించిన గ్రూపు సభ్యులు స్వచ్ఛందంగా 27,816 నగదును విరాళాలు అందించగా వాటిని ఈరోజు కుడక వెంకన్న కుటుంబ సభ్యులకు అందించడం జరిగినది. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ... పాల్వంచ పట్టణ, మండలాలలో ఉన్నటువంటి మున్నూరు కాపులకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన ఆదుకోవడానికి తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం ముందుంటుందని మున్నూరు కాపులలో



ఉన్నటువంటి పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడానికి తమ సంఘ సభ్యులు సహృదయంతో చేయుత అందిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా విరాళాలు అందించినటువంటి ముఖ్యులు చింతా నాగరాజు, ఆకుల ఆనంద్ మద్దుల వీర మోహన్ రావు, ఎడవల్లి నవీన్, యామినేని ఉప్పల్ రావు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, తోట మల్లేశ్వర రావు, గంధం నరసింహారావు, కనకం రామయ్య, ముళ్లపాటి శ్రీకాంత్ తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు చింత నాగరాజు, ఆకుల ఆనంద్, పూజల ప్రసాద్, తోట లోహిత్ సాయి, సత్యనారాయణపురం గ్రామస్తులు అన్నం ప్రభాకర్, బండారి వేణు, బండి వెంకన్న, మద్దిరాల అశోక్, దేశెట్టి కృష్ణయ్య, కుడక వెంకన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ఆటలు పోటీలు...

**- ఎంఈఓ ఆనంద్ కుమార్**

**- పిఈటి చంద్రకళ మృతి పట్ల మోనం పాటించిన ఉపాధ్యాయులు**

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి ఆటలు పోటీలు నిర్వహించడం జరుగుతుందని. విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ తెలియజేశారు. అన్నపురెడ్డిపల్లి మండల విద్యా వనరుల కేంద్రంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం సోమవారం ఏర్పాటు చేశామన్నారు. ఆటలు పోటీలను ఆగస్టు 29,30వ తేదీల్లో నిర్వహించాలని. సమావేశంలో నిర్ణయించామన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలురు గురుకుల పాఠశాల్లో ఆటలు పోటీలు జరుగుతాయని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వ్యాయామ ఉపాధ్యాయురాలు చంద్రకళను ఉపాధ్యాయులందరూ స్మరించుకుంటూ రెండు నిమిషాలు మోనం పాటించి నివాళులర్పించామన్నారు. ఈ సమావేశములో ప్రిన్సిపాల్‌లు ఏ వెంకటేశ్వరరావు, బాలరాజు, చైతన్య,భాస్కర్,శంకర్ మహదేవన్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, వెంకటమ్మ, జనపయ్య, శ్రీదేవి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ యస్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.




## యూరియా కొరతపై బీఆర్ఎస్ ధర్నా

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**



బి ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు ధర్నా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో నెలకొన్న యూరియా కొరత పట్ల దృష్టి పెట్టి రాష్ట్రంలోని రైతులందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియా అందజేయాలని లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతుల తిరుగుబాటు తప్పదని కొట్టి వెంకటేశ్వరరావు తెలియజేస్తూ లక్ష్మీదేవిపల్లి రైతు వేదిక నందు వ్యవసాయ శాఖ ఏవోకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ రైతు సంఘం నాయకులు కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, బట్టు కనకరాజు, బానోత్ శ్రీకాంత్ నాయక్, చిర్రా వెంకన్న, తరాల మహేష్, లావుడియా వెంకటేష్, బద్రు ,భానోత్ రవి ,పొగాకు వెంకటేశ్వర్లు ,మాలోత్ రాజు ,కొంపల్లి వెంకన్న పరిపూర్ణ చారి, తరాల దాము, జక్కుల శీను, మాలోతు రాజు, లాల్ తండ శీను, మాజీ సర్పంచులు కోరెం చంద్రశేఖర్ ,తాడూరి రజాక్ మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటాచలం, కోట రాంబాబు గోనె సురేష్ తంబళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చదువే మనిషికి ఆస్తిదేవుడిచ్చిన వరం...

**- రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**




సమాజంలో ప్రతి ఒక్కరు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని చదువే మనిషికి ఆస్తి అని దేవుడిచ్చిన వరం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని దంతేల బోర గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది కాటూరి సంజీవరావు కుమార్తె కాటూరి బిందు న్యాయవాద విద్యను అభ్యసించి తెలంగాణ రాష్ట్రంలో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన సందర్భంగా ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేశారు. పాల్వంచ మునిసిపాలిటీ పరిధిలోని ఇందిరాకాలనీ లోని సంజీవరావు స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సివిల్ జడ్జిగా ఎంపికైన బిందు ని కొత్వాల శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామంలో పుట్టి న్యాయవాద వృత్తి చేపట్టి జడ్జి స్థాయికి ఎదిగిన బిందు అభినందనీయురాలని ఆమె మరెన్నో పదవులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్, కొత్తపల్లి సోమయ్య, కాపర్తి వెంకటాచారి, అలెక్స్, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, షేక్ బాషా, జగన్నాథం అజిత్, చింతలచెరువు రమేష్, సైదులు, చింతలచెరువు వేణు తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు వెలిగేందుకు చర్యలు తీసుకోవాలి

**- టీఎస్ యుటిఎఫ్**

బోనకల్, ప్రభాతవార్త:

పాఠశాలల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలి టీఎస్ యుటిఎఫ్ బోనకల్ సోషల్ వెల్ఫేర్ నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు వీధి దీపాలు వెలిగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంపీడీవో కి టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా వర్షాల కారణంగా విష జ్వరాలు ప్రబలుతున్నందున గురుకుల మరియు కేజీబీవీ ఉన్నత పాఠశాలలో మరిన్ని ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని , పాఠశాలలకు ప్రథమ చికిత్స కిట్స్ అందజేయాలని స్థానిక ప్రభుత్వ వైద్య అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా



కార్యదర్శి గుగులోతు .రామకృష్ణ, మండల అధ్యక్షులు చిన్న రంగారావు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు, మండల కార్యదర్శి పసుపులేటి నరసింహారావు, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో ఎరువులను సరఫరా చేయాలి

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్కుల**

బోనకల్, ప్రభాతవార్త:

రైతులకు సకాలం లో ఎరువులను సరఫరా చేయాలని సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేపట్టారు . ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్కుల రామారావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనంద రావు లు మాట్లాడుతూ రైతుల పంటలకు వేయవల్సిన యూరియా ఎరువులు సక్రమంగా పంపిణీ చేయకపోవడంతో రైతులు దుకాణాలు, సొసైటీ ల వద్ద లైన్లో గంటల కొద్దీ నిలబడాల్సి వస్తుందని అన్నారు. రైతులకు ఇచ్చే యూరియా సరిపడ ఇవ్వకుండా సిలింగ్ పెట్టడం వల్ల రైతులు ఇబ్బందులను ఎదుర్కుంటున్నారన్నారు. రైతులు పొలాల్లో పని చేసుకోలేకా, యూరియా కోసం లైన్లో నిలబడలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కుంటున్నారని వాపోయారు. ప్రభుత్వాలు రైతులకు సరిపడ ఎరువులను ఏంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రైతులు వేసిన పంటలకు రైతు భీమా అమలు చేయాలని కోరారు. రైతు



భీమా అమలు చేయకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని అతివృష్టి, అనావృష్టి వాళ్ల రైతులు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, వెంటనే రైతులకు భీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ మద్దెల రమాదేవి, మండల వ్యవసాయ అధికారి పసుపునూరి వినయ్ కుమార్ లకు వినతిపత్రం సమర్పించారు.వారు మాట్లాడుతూ రైతులు ఇబ్బందులూ ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కారమే అయ్యే లాగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కొంగర భాస్కరరావు, ఏలూరి పూర్ణచంద్ర రావు, మండల సీపీఐ సహాయ కార్యదర్శి బుర్రి నాగేశ్వరరావు, మండల నాయకులు వల్లేబోయిన వీరభద్రం, తోటపల్లి ఆనందరావు, వంగాల కృష్ణ, మరీదు ఈశ్వరమ్మ, ఆకెన పవన్, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, గుంపుల జయరాజు, డిహెచ్‌పిఎస్ నాయకులు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సుధాకర్ రెడ్డి మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు: జమ్ముల

చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 26:

పేద ప్రజల కోసం నిరంతరం తపించి, కమ్యూనిస్టు పార్టీని కుటుంబంగా భావించి అసువులు బాసిన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. సోమవారం చింతకాని మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ కార్మిక కర్షక పీడిత జనావళి కోసం సుధాకర్‌రెడ్డి త్యాగాలు వెలకట్టలేనివని స్పష్టం చేశారు. విలువలతో కూడిన రాజకీయాలే చేసి విద్యార్థి దశ నుంచే ఉద్యమాల వైపు నడిచి ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, ఏఐవైఎఫ్ జాతియ అధ్యక్షులుగా, రెండు సార్లు నల్గొండ పార్లమెంటు సభ్యులుగా పనిచేసి పోరాటాలు నిర్వహించిన పోరాట యోధుడు సుధాకర్ రెడ్డి అనిఅన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమనిర్మాణంలో కీలకపాత్ర పోషించాడన్నారు. గొప్ప మేధావిని కోల్పోవడం భాధాకరమని ఆయన మరణం చాలా భాదకరమన్నారు. ఈ



సంతాప సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండవర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు వేపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లిఖార్జునరావు, కూచివుడి రవి, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులు అబ్బూరి మహేష్, మార్గం శ్రీను, రైతు సంఘం జిల్లా కోశాధికారి దొబ్బల వెంగళరావు, వ్యకాస నాయకులు సింగరావు సత్యనారాయణ, గోగుల ఆది, వేముల జానకిరామయ్య, కొల్లి రవి, మాజీఎంపీటీసీ నారపోగు హేమ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, మాజీమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అబద్ధ హామీలపై సీపీఎం రగులింపు

**- ఇందిరమ్మ కమిటీలను తక్షణమే రద్దుపరిచి అర్హులకి ఇల్లు మంజూరు చేయాలి**

ముదిగొండ, ప్రభాతవార్త ఆగస్టు 25:

ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ పార్టీని సీపీఎం మండల నాయకులు తీవ్రంగా ధ్వజమెత్తారు. "ప్రజల్ని మోసం చేస్తూ అధికారంలోకి వచ్చి వాగ్దానాలను విస్మరించడం కాంగ్రెస్‌కు అలవాటైపోయింది" అని మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం మండిపడ్డారు. ముదిగొండ మచ్చ వీరయ్య భవనం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు సీపీఎం భారీ ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ, రైతులకు వాగ్దానం చేసిన రెండు లక్షల రుణమాఫీ మోసపూరితంగా జరిగిందని, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులు అధికార పార్టీ



నేతల బంధువులకు, అనర్హులకు కేటాయించారని, ఇళ్ల కేటాయించడానికి రూపొందించినటువంటి ఇందిరమ్మ కమిటీలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే మహిళలకు నెలకు ..2500/ ఆర్థిక సాయం ప్రతి అర్హత కలిగిన మహిళకూ ఇవ్వాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రభుత్వం వెనకాడకుండా అమలు చేయాలని కోరారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులు కలిసి తమ వినతి పత్రాన్ని తహసీల్దార్ సునీత ఎలిజబెత్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు టి.ఎస్. కళ్యాణ్, వేల్పుల భద్రయ్య, మంకెన దామోదర్, ఇరుకు నాగేశ్వర్ రావు, బట్టు రాజు, మందారపు పద్మవతి, మందారపు వెంకయ్య, కొల్లేటి ఉపేందర్, రఘుపతి, కందుల భాస్కర్ రావు, మెట్టెల సతీష్, కట్టకూరి ఉపేందర్, సామినేని రామయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఆట వస్తువులతో చదువు నేర్చుకునే పరికరాలను దివ్యాంగ విద్యార్థులకు పంపిణీ చేసిన ఎంఈఓ దామాల

బోనకల్, ప్రభాతవార్త :



మండలంలోని నలుగురు దివ్యాంగ విద్యార్థులకు ఆట వస్తువుల ద్వారా చదువుకునేందుకునే పరికరాలు పంపిణీ కార్యక్రమం మండల వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య సోమవారం పంపిణీ చేశారు.గత సంవత్సరం ఖమ్మంలో జరిగిన అలింకో క్యాంపు నందు గుర్తించిన విద్యార్థులకు ఈ పరికరాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ముగ్గురు మానసిక వైకల్యం గల విద్యార్థులకు 15 వేల రూపాయల విలువ చేసే పరికరాలు, ఒక విద్యార్థికి చక్రాల కుర్చీ పంపిణీ చేశారు. సందర్భంగా విద్యాశాఖ అధికారి పుల్లయ్య మాట్లాడుతూ దివ్యాంగుల విద్యార్థులు అలింకో క్యాంపు ద్వారా పరికరాలు పంపిణీ పొందటం చాలా సంతోషకరమన్నారు. ఈ పరికరాలను ఉపయోగించుకొని వారు తగిన సామర్థ్యాలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఐ ఈ ఆర్ పి రేగళ్ల పుల్లారాణి ,ఎంఆర్ సి సిబ్బంది మల్లికార్జున్, నాగుల్ మీరా, సి ఆర్ పి మహబూబ్ పాషా,అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఎరువులను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం: ఏడిఏ

చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 25 :



ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మధిర వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయచంద్ర తెలిపారు మండల పరిధిలో చింతకాని, నాగిలిగొండ, పాతర్లపాడు నాగులవంచ గ్రామాల్లోని ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు... ఈ సందర్భంలో ఎరువుల స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్ ,బిల్ బుక్, ఇన్వాయిస్ లను పరిశీలించారు స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలియజేశారు రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని మనకు జిల్లా నుంచి ఎప్పటికప్పుడు మండల కోటను కేటాయిస్తున్నారని రైతులు ఎవరు ఆందోళన చెందా వద్దని చెప్పారు. అలాగే ప్రైవేట్ ఎరువుల డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అలానే ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి సోమలపల్లి మానస పాల్గొన్నారు.

# రాజీవ్ స్వగృహ ఫ్లాట్ కొరకు పేరు రిజిస్టర్ చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 8 టవర్‌లలో అసంపూర్తిగా ఉన్న 576 ప్లాట్లు ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయింపు
- లాటరీ పద్ధతిలో రిజిస్టర్ చేసుకున్న ఉద్యోగులకు ఫ్లాట్‌ల కేటాయింపు
- రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్‌పై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు 25, ప్రభాతవార్త :**

రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ లో ఫ్లాట్ కొరకు ఆసక్తి గల ఉద్యోగులు ఆగస్టు 30 లోపు 2 లక్షల రూపాయలు చెల్లించి పేరు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, రాజీవ్ స్వగృహ సీఈ భాస్కర్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ పై సోమవారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ..జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ ప్రాజెక్టు 9 ఎకరాల 22 గుంటలలో నిర్మించిన 8 టవర్లలో అసంపూర్తిగా ఉన్న 576 ఫ్లాట్ లను ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో నోటిఫికేషన్ జారీ చేసి సమావేశం నిర్వహించామని, గజం భూమి 1150 రూపాయల ధర నిర్ణయించామని అన్నారు. జలజ టౌన్ షిప్ లో ఉన్న 8 టవర్లు ఉద్యోగులకు లాటరీ పద్ధతిన అందించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సొంత ఇళ్ళు కావాలని ఆసక్తి ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఈ లాటరీలో పాల్గొని తమ కలను నెరవేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. రివర్ వ్యూ తో టవర్స్ బాగా ఉన్నాయని, ఖమ్మం నగరంలో అభివృద్ధి త్వరగా జరిగే ప్రాంతంలో ఈ టవర్లు ఉన్నాయని తెలిపారు. ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి వల్ల రోడ్డు కనెక్టివిటీ పెరుగుతుందని, మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణంతో వరద ముంపు ఇకపై ఉండదని అన్నారు. టౌన్ షిప్ వద్ద 60 అడుగుల రోడ్డు, జలజ టౌన్ షిప్ కు అన్ని రకాల అనుమతులు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆసక్తి గలవారు ఫ్లాట్ పొందవచ్చని అన్నారు. రాజీవ్ స్వగృహ సీఈ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..జలజ టౌన్ షిప్ లో 9.22 ఎకరాల విస్తీర్ణంలో 8 టవర్ లలో మొత్తం 576 ప్లాట్స్ నిర్మించడం జరిగిందని అన్నారు. చదరపు గజానికి 1150 రూపాయల ధర నిర్ణయించామని అన్నారు. భవన నిర్మాణ నాణ్యతలో ఎటువంటి లోపాలు లేవని అన్నారు. జలజ టౌన్ షిప్ లోని ప్లాట్లు ప్రభుత్వ ఉద్యోగులకు విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆసక్తి గల ఉద్యోగులు ఫ్లాట్ కోసం రెండు లక్షల రూపాయలు చెల్లించి సెప్టెంబర్ 8న జరిగే లాటరీలో పాల్గొన్నాలని అన్నారు. లాటరీ విధానం ద్వారా టౌన్ షిప్ అలాట్ మెంట్ జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ధర చదరపు గజానికి 1150గా నిర్ణయించిందని, మనం కొనుగోలు చేసి మరో 1100 రూపాయలు ఖర్చు చేసుకుంటే అన్ని సౌకర్యాలతో ఇంటి నిర్మాణం పూర్తవుతుందని అన్నారు. టిజిఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ..టౌన్ షిప్ లో ఫ్లాట్ కొనుగోలు చేయడం వల్ల జీఎస్టీ చెల్లించాల్సి న అవసరం ఉండదని అన్నారు. ఉద్యోగులకు బ్యాంకర్లు రుణాలు అందించేందుకు కూడా సుముఖంగా ఉన్నారని అన్నారు. ఉద్యోగులు ప్రస్తుతం రెండు లక్షల రూపాయలు చెల్లించి బుక్ చేసుకుంటే తర్వాత మనకు బ్యాంకు రుణాలు దొరుకుతాయని అన్నారు. జలజ టౌన్ షిప్ లో ఇప్పటి వరకు 76 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, మిగిలిన ఇండ్ల కోసం ఆసక్తి గలవారు రెండు లక్షల రూపాయలు చెల్లించి రిజిస్టర్ చేసుకోవాలని అన్నారు. టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ.. అసోసియేషన్, హౌజింగ్ బిల్డింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూములు ఇవ్వవద్దని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల దృష్ట్యా, ఉద్యోగస్తుల సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ లో ఉన్న 576 ఫ్లాట్ లను 1150 రూపాయలకు అందించాలని నిర్ణయించామని అన్నారు. మరో 1350 రూపాయలు చదరపు గజానికి చెల్లిస్తే పెండింగ్ నిర్మాణ పనులు పూర్తి చేయడంతో పాటు ఫ్లాట్ అందించడం జరుగుతుందని అన్నారు. 28 లక్షలతో ఒక ఫ్లాట్ మనకు వస్తుందని ఆసక్తి గల ఉద్యోగులు త్వరగా తమ పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో గణేషుని ఉత్సవాలు జరగాలి

- సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ

**భద్రాచలం, ప్రభాతవార్త :**



ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా సంబంధిత అధికారులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక బాధ్యతతో వ్యవహరించి వినాయక చవితి పండుగ జరుపుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రీనాలి శ్రేష్ట అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వినాయక భక్త మండలి ఉత్సవ కమిటీ సభ్యులు మరియు వివిధ శాఖల అధికారులతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహణ తీరుపై ఆయన శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచనల మేరకు గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అధికారులకు ఆదేశించారు. అన్ని గణేష్ మండపాల నిర్వాహకులు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అధికారులకు అందించాలని అన్నారు. మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులకు సూచనలు సలహాలు అందించాలని, గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, భక్తమండలి సభ్యులు మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలపై విద్యుత్ అధికారులు మండపాల్లో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని, మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. అధికారులందరూ గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళికలు రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని సూచించారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని, వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలని, ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లుచేయాలని పోలీస్ శాఖ వారికి సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తిపాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని, అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అధికారులకు సహకరించాలని అన్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అన్నారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని, వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని, పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రాలు పర్యావణానికి హాని కలిగిస్తాయన్నారు. భద్రాచలంలోని స్వచ్ఛంద సంస్థలు ఉచిత మట్టిగణపతులు పంపిణీ చేయనున్నారని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఈవో ఎస్ ఎస్ ఆర్ డి అజయ్ కుమార్, ఎడి ఫిషరీస్ ఇంతియాజ్ ఖాన్, డి ఈ ఆర్ అండ్ బి హరిలాల్, ఎం వి ఐ పుల్లయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ చైతన్య, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నారాయణ మరియు వివిధ మండలాల తాసిల్దార్ లో ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నాళ్లు.... పడిగాపులు...

- బ్యాంకులు చుట్టూ తిరిగి అలసిపోతున్న మహిళలు...
- 20 రోజుల నుంచి నానఅవస్థలు పడుతున్నామంటూ ఆవేదన
- మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ లేక తీవ్ర ఇబ్బందులు...
- పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు...




**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 25 :**

నిత్యం వేల రూపాయలు డిపాజిట్ చేయటం వాటిని మరలా తీసుకోవడం అలాగే మహిళా డ్వాక్రా గ్రూపుల ద్వారా బ్యాంకు లింకేజీ ,సీసీఎల్ ,శ్రీనిధి వంటి రుణాలు తీసుకోవడం వీరికి తోడు రైతులు పంట రుణాలు వ్యక్తిగత రుణాల లావాదేవీలతో రద్దీగా ఉండే తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకులో పడిగాపులు కాసే పరిస్థితి దాపురించింది వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన చింతకాని, నాగులవంచ గ్రామాలలో తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకులు గలవు ఈ మండలంలో ఈ రెండు బ్యాంకుల ద్వారానే ఆనాటి నుంచి ఈనాటి వరకు కూడా నిత్యం లక్షల్లో లావాదేవీలు జరుగుతున్నాయి కానీ గత 20 రోజుల నుంచి అన్ని లావాదేవీలు మందకోడిగా సాగటమే కాకుండా పూర్తిస్థాయిలో ఆగిపోతున్నాయి అంతేకాకుండా ఈ బ్యాంకు చుట్టూ తిరిగి తిరిగి అలసిపోతున్నామని పెద్ద ఎత్తున మహిళా సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చింతకాని బ్రాంచ్ మేనేజర్ భాను ప్రసాద్ ,ఫీల్డ్ ఆఫీసర్ ఎస్ వి ప్రకాష్ వీరిద్దరూ గత 20 రోజుల క్రితమే బదిలీ అయి వెళ్లిపోయారని వారి స్థానంలో ఎవరిని వరకు కేటాయించలేదని కస్టమర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదే విధంగా నాగులంచ బ్రాంచ్ లో పనిచేసే మేనేజర్ కూడా బదిలీ అయ్యి గత చాలా రోజులుగా ఉన్నాగాని ఆక్కడ కూడా మేనేజర్ ను కేటాయించకపోవడం విశేషం ఏది ఏమైనా కమర్షియల్ బ్యాంకులకు దీటుగా చింతకాని ,నాగలవంచ బ్యాంకులో లక్షలు కొలది నిత్యం లావాదేవీలు జరుగుతున్న క్రమంలో పూర్తిస్థాయిలో ఈ సేవలో నిలిచిపోవడం ఆర్థిక వ్యవస్థకు బ్రష్టు పట్టడమే కాకుండా బ్యాంకు ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని వారు తెలిపారు ఇప్పటికైనా జిల్లా ఆ సంబంధిత అధికారులు స్పందించి ఆయా బ్రాంచ్ లో ఉన్నటువంటి మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేసి కస్టమర్లకు సరైన సేవలు అందించాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు

# కమీషన్‌కై రేషన్ డీలర్ల తిరుగుబావుట

## - నల్ల బ్యాడ్జీలతో తహసీల్ ఆఫీస్ ఎదుట నిరసన

**రఘునాథపాలెం, ఆగస్టు25 ప్రభాతవార్త :**



కమీషన్‌ఖి కోసం రేషన్ డీలర్లు కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబావుట ఎగరవేశారు.. ఐదు నెలలుగా కమీషన్ విడుదల చేయకపోవడంతో తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం పిలుపు మేరకు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసనకు దిగారు. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలోనూ అన్ని మండల తహసీల్దార్ కార్యాలయాల వద్ద రేషన్ డీలర్లు నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో ప్రభుత్వానికి ప్రజలకు మద్య వారధులుగా పని చేసే రేషన్ డీలర్లకు రావాల్సిన కమీషన్ను నెలల తరబడి పెండింగ్లో పెట్టడంతో రేషన్ డీలర్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బానోతు వెంకన్న పేర్కొన్నారు. ఓ పక్క రేవంత్ సర్కారు కమీషన్ ఇవ్వకపోవడంతో రేషన్ షాపుల ద్వారా ప్రతి నెలా పేదలకు బియ్యం పంపిణీలో అయ్యే ఖర్చులను భరించే పరిస్థితి లేక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితితులు ఉన్నాయన్నారు. గోదాము నుంచి షాపులకు బియ్యం దిగుమతి చేసుకునే సమయంలో హమాలీ ఖర్చులు, షాపు అద్దె, కరెంటు బిల్లులు, హెల్పర్లకు అయ్యే ఖర్చులు చెల్లించలేక డీలర్లు అప్పులపాలవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు ఇచ్చే కమీషన్ను వేర్వేరుగా కాకుండా పాత పద్ధతిలోనే ఏ నెలకు ఆ నెల ఖాతాల్లో జమయ్యే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో డీలర్లంతా కలిసి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ నైదులు, ఆర్టిజో నర్సింహారావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనలో పాల్గొన్న వారిలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీమియా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దొండా దుర్గయ్య,, నగల అద్యక్షుడు షేక్ ఇబ్రహీం, వట్నాల బాబు, జానీమియా, యలగందుల సత్యనారాయణ, షరాబు మహేశ్, విబూది నాగేశ్వరరావు, వై సత్యనారాయణ, షేక్ రహీమా, సీహెచ్ శ్రీనివాసరావు, బలియుద్దీన్, సుశీల, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ అకాడమీలపై చర్యలు తీసుకోవాలి

## - అనుమతులు లేకుండా ఇంటర్ తరగతులు నిర్వహిస్తున్న అకాడమీలు

## - డిఎస్ఎఫ్ఐ జాతీయ సహాయ కార్యదర్శి మాళోత్ శాంతి కుమార్

## - భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆందోళన

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 25, ప్రభాతవార్త:**




భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (డిఎస్ఎఫ్ఐ), ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో అనుమతులు లేకుండా ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్న అకాడమీలపై చర్యలు తీసుకోవాలని స్థానిక బ్యాంకు కాలనీ డిఎమ్ జూనియర్ కళాశాల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. పెద్ద ఎత్తున నినాదాలు చేసారు, కాసేపు విద్యార్థి సంఘ నాయకులకు అకాడమీ యాజమాన్యాలకు మధ్య వాగ్వాదా నెలకొంది. ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ఐ జాతీయ సహాయ కార్యదర్శి మాళోత్ శాంతి కుమార్, రాష్ట్ర అధ్యక్షులు బి.వీరభద్రం, రాష్ట్ర కోశాధికారి గుగులోత్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో అనేక నీట్ కోచింగ్ సెంటర్లు వేరు వేరు అకాడమీల పేరుతో నిర్వహిస్తూ లక్షల రూపాయల ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూళ్ళు చేస్తున్నారనీ, ఆయా కోచింగ్ సెంటర్లపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఇదే అదునుగా భావించిన కోచింగ్ సెంటర్ల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్రమైన ఒత్తిడులకు గురిచేస్తూ ఫీజులు చెల్లించాలని జలగల్లాగా పట్టి పీడిస్తున్నారనీ, ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా కొన్ని అకాడమీలు ఇతర కళాశాలల పేరుతో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు చేసి బాహ్యటంగా ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్నారని, అకాడమీలలో నీట్ కోచింగ్ పొందే విద్యార్థులలో మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న వారే ఎక్కువ అనీ, అక్కడ కోచింగ్ పొందే విద్యార్థులకు తాము ఏ కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్ పొందారో తెలియదనీ, కనీసం తమ కళాశాల పేరేంటో తెలియదనీ, అడ్మిషన్ల చేర్పింపు సమయంలో తమకు అన్ని రకాల అనుమతులు ఉన్నట్లు నమ్మబలికి చివరికి ఏదో ఓ కళాశాల పేరుతో అడ్మిషన్ చేస్తారనీ, విద్యార్థులను, తమ తల్లిదండ్రులను మోసగించే ఇటువంటి చర్యలు ఎలా చట్టబద్ధమైనవో ఇంటర్మీడియట్ బోర్డు అధికారులే సమాధానం చెప్పాలని కోరారు. లాంగ్ టర్మ్ , షార్ట్ టర్మ్, క్రాష్ కోర్స్, లియో, ఎయిమ్స్ , జిప్మర్, నీట్ 20 స్పెషల్ ఫోకస్డ్ బ్యాచ్ పేరుతో, టాప్ మార్కులు, సింగిల్ డిజిట్, డబుల్ డిజిట్, ట్రిపుల్ డిజిట్ ర్యాంకుల పేరుతో తల్లిదండ్రులను ప్రైవేట్, కార్పోరేట్ మాయాజాలంలోకి దింపి లక్షల రూపాయలు వసూళ్ళు చేస్తున్నారన్నారని వారు ఆరోపించారు. ఖమ్మం పట్టణంలో శ్రీచైతన్య, నారాయణ, డాక్టర్స్ మెడికల్ అకాడమీ, ఎలైట్ మెడికల్ అకాడమీ, ఆకాష్, శ్రీ వైవిధ్య మెడికల్ అకాడమీ, ప్రజ్ఞ, ఫిజిక్స్ వాలా, పిటిఆర్ ఆర్యభట్ట, రైట్ వే కోచింగ్ సెంటర్లు విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడి చేస్తున్నాయన్నారు. తక్షణమే అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లపై, ఈ వ్యవహారంలో భాగమైన కళాశాలలపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి తగు చర్యలు తీసుకోవాలనీ, కోర్సు పూర్తైనా విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇవ్వకుండా, డబ్బులు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్ ఇస్తామని విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా కోచింగ్ సెంటర్లలో చదివే విద్యార్థులు కొందరు ప్రభుత్వం ఇచ్చే ఉపకారవేతనాలకు దూరమవుతున్నారనీ, కొందరి విద్యార్థుల ఉపకార వేతనాలు అడ్మిషన్ ఇచ్చిన కళాశాలలే లాగేసుకుంటున్నాయనీ, తక్షణమే జిల్లా కలెక్టర్, ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి స్పందించి తప్పుడు పద్దతుల్లో నిర్వహిస్తున్న అకాడమీలపై, ఇంటర్మీడియట్ కళాశాలలపై తగు చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు తల్లిదండ్రులకు తగు న్యాయం చేయాలని, అధిక మొత్తంలో ఫీజుల వసూళ్ళు నియంత్రించాలని, కోచింగ్ సెంటర్లకు ప్రతీ యేటా జిల్లా కలెక్టర్ స్థాయిలో నిర్ణీత ఫీజు నిర్ణయించాలని భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ( డిఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ సిహెచ్ రామ్ చరణ్, ఎర్ర దిలీప్, ఖమ్మం పట్టణ ఇన్ చార్జి హరిచందర్, పెరుమండ్లపల్లి సిద్దార్థ, మన్నె రాజేష్, గోపి, రాము , వెంకీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐటిలో ప్రాంగణ నియామకాలు

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 25, ప్రభాతవార్త:**



సాఫ్ట్వేర్ రంగాలే కాకుండా పవర్, ఆటోమేషన్ విభాగాలలో కూడా ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణలో చివరి సంవత్సర ఈ.సి.ఈ., ఈ.ఈ.ఈ. విభాగాలకు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ కోర్ బ్రాంచ్ విద్యార్థులు సాఫ్ట్వేర్ రంగాలవైపు చూడకుండా తమ సొంత విభాగాల పై ఆసక్తి చూపించాలని కోరారు. మాతృవిభాగాలపై ఉన్న పట్టు ఇతర విభాగాలపై ఉండదని తెలిపారు. ఎంకోర్ టెక్నాలజీస్ సంస్థలో టెస్టింగ్ ఇంజనీర్ ఉద్యోగాలకు నియామకాలు చెపట్టామని, ఈ.సి.ఈ. విభాగం నుంచి 5గురు ఈ.ఈ.ఈ. విభాగం నుంచి 5గురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు శిక్షణ అనంతరం 4 నుంచి 5 లక్షల వార్షిక వేతనం అందుకుంటారని తెలిపారు. గ్రాడుయేట్ ఫ్రెషర్స్ కు ఇప్పుడు ఉన్న డిమాండ్ను అనుసరించి చివరి సంవత్సరం ప్రారంభంలోనే ప్లేస్మెంట్స్ ఆరంభించామని, మరిన్ని ఉద్యోగాలను కల్పించేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ప్యానల్ ఇంజనీరింగ్, పవర్ సిస్టమ్ ఎనాలసిస్, పవర్ ఆటోమేషన్ ప్రాజెక్టులు కలిగిన ఎంకోర్ టెక్నాలజీస్ తమ కళాశాల విద్యార్థులను ఎంపిక చేయడం హర్షనీయమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సంస్థ సేవలను వినియోగించుకోవడానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు, తద్వారా విద్యార్థులకు ప్రాజెక్ట్, ఇంటర్న్షిప్ , ఇండస్ట్రియల్ టూర్లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంకోర్ టెక్నాలజీస్ సీనియర్ ఎంబడెడ్ ఇంజనీర్ సత్యప్రసన్న కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# నాగసాయి హీరోగా నేనే చక్రవర్తి

## - కొత్తపల్లి శేషు దర్శకత్వంలో మరో లఘు చిత్రం

**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 25 ప్రభాతవార్త:**



ప్రముఖ భక్తిగీతాల గాయకుడు, రచయిత నాగసాయి తొలిసారిగా కథానాయకుడి పాత్రలో కనిపించబోతున్నారు. సోమవారం ఈ మేరకు చిత్రానికి సంబంధించిన వివరాలను సాయి వెల్లడించారు. దర్శకులు కొత్తపల్లి శేషు దర్శక సారధ్యంలో రూపొందుతున్న ఖనేనే చక్రవర్తిఖలఘు చిత్రంలో తాను హీరోగా నవ్య అనే కొత్త నటి హీరోయిన్ గా పరిచయం అవుతున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ అవార్డులందుకున్న కల్లూరు అప్పయ్య, సంక్రాంతి చిత్రాలకు దర్శకత్వం వహించిన శేషు ద్వారా వెండితెరకు పరిచయమైన నాగసాయి మల్లం రమేష్ నిర్మించి దర్శకత్వం వహించిన వందే భారత్, పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రాలతోపాటు అమ్మ, అంతా భ్రాంతియేనా, మా ఊరి విజయం, కడదాకా నీ వెంట, సినిమా పిచ్చోడు తదితర చిత్రాల్లో నటించారు. తగిన గుర్తింపు పొందారు. నేనే చక్రవర్తి చిత్రంలో పరికపల్లి శ్రీనివాస్, ఈశ్వర్ బహుదూర్, డ్రామా జూనియర్స్ బాల నటుడు గుణ, కావేరి రామారావు, శోభన్ బాబు, ఉపేందర్, శారద, ఉమారాణి, మహేశ్వరి, అశోకరాణి, పునీత్ తదితర నటులు చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి హర్షవర్ధన్ కెమెరామెన్‌గా వ్యవహరిస్తున్నారు.

# త్రివేణిలో పర్యావరణహిత గణేశుని ఎగ్జిబిషన్

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 25, ప్రభాతవార్త:**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో గ్రీన్ గణేశా పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ రూపాలలో పర్యావరణహిత వినాయక విగ్రహాలను ఆకులు, పూలు, పండ్లు, ధాన్యాలు, రకరకాల పిండితో తయారుచేసి ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ పర్యావరణ అనుకూలమైన గణేష్ విగ్రహాలు మట్టి, ఆవుపేడ, పచ్చి కొబ్బరి చిప్పలు, కలప, కాగితం గుజ్జు వంటి సహజ సిద్ధమైన, సులభంగా కరిగిపోయే పదార్థాలతో తయారు చేయబడతాయి. ఇవి ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వలె పర్యావరణాన్ని కలుషితం చేయవు. ఈ విగ్రహాలను పూజించిన తర్వాత సులభంగా నీటిలో కరిగించవచ్చు అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి పండగ వెనకా ఓ మహోన్నత లక్ష్యం దాగి ఉంది. ప్రకృతిలో మమేకమవుతూ నేలనీరు, చెట్టు పుట్ట తదితర ప్రకృతి శక్తులన్నింటినీ ఆరాధించడం మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# యూరియా కొరతపై బిఆర్ఎస్ పోరుబాట

**- ప్రభుత్వంపై ధ్వజమెత్తిన బిఆర్ఎస్**

**- షరతులు లేకుండా యూరియా ఇవ్వాలి**

అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 25 :





సోమవారం అశ్వాపురం మండల కేంద్రంలో భద్రాద్రి కొత్తగూడెం పార్టీ జిల్లా అధ్యక్షుడు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు యూరియా కొరతపై రైతుల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయం ముందు నాయకులు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందచేశారు. మండల పార్టీ కార్యాలయం నుండి ఏ ఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ మాట్లాడుతూ మాయ మాటలతో ప్రజలను ,రైతులను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్నా కనీసం రైతులకు యూరియా కూడా సరఫరా చేయలేని పరిస్థితులు దాపురించాయన్నారు. ప్రస్తుతం వరి, ప్రత్తి, మొక్కజొన్న వంటి తదితర పంటలు వేసిన రైతులకు ఎరువులు దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలకు సరియైన సమయంలో పోషకాలు అందక నష్టపోతున్నారని, రైతు సమస్యలను పట్టించుకోవటం లో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందన్నారు. యూరియా కోసం రైతులు పొద్దంతా పడిగాపులు కాయాల్సి వస్తుందని, అయినా కానీ ఒక రైతుకు రెండు మూడు బస్తాలు మాత్రమే ఇస్తున్నారని, రైతు ఎన్ని ఎకరాల పొలం సాగుచేసినా ఇచ్చేది మాత్రం రెండు మూడు బస్తాలేనని, ఈ విధంగా రైతులు రోజుల తరబడి వేచి ఉండి వ్యవసాయ పనులు చేయలేక నష్టపోతున్నారని, ప్రభుత్వం రైతుల సమస్యలపై దృష్టి కేంద్రీకరించి షరతులు లేకుండా యూరియా సరఫరా చేయాలన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ పరిపాలనలో ఎక్కడా కూడా ఎరువుల కొరత రాలేదని, సీజన్ కు ముందే ఎరువులు తెచ్చి నిల్వ ఉండేయన్నారు. ఈ ప్రభుత్వం అవగాహన లేక రైతులను ఇబ్బందులకు, నష్టాలకు గురిచేస్తుందన్నారు. యూరియా అడిగితే నానో యూరియా ఉందని బదులిస్తున్నారని చిన్న సన్నకారు రైతులు ఈ నానో యూరియా పిచికారి చేయాలంటే రెట్టింపు ఖర్చును భరించాల్సి వస్తుందని, ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం మళ్ళీ పాత రోజులు తెచ్చారని ,చెప్పుల లైన్లు, క్యూ లైన్లు ఏర్పడ్డాయని మండిపడ్డారు. పరిస్థితులు క్షేత్ర స్థాయిలో ఇలావుంటే మంత్రులు ,అధికారులు నాయకులు యూరియా కొరతే లేదని ప్రగల్భాలు పలుకుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి క్షేత్ర స్థాయిలో పర్యటనలు జరిపి, రైతుల సమస్యలపై దృష్టి కేంద్రీకరించి షరతులు లేకుండా యూరియా ను రైతులకు అందుబాటులో ఉంచాలని, లేని పక్షంలో భవిష్యత్తులో ప్రధాన ప్రతిపక్షంగా రైతుల తరుపున పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించడానికి కూడా వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, మండల పార్టీ యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు ఈదర సత్యనారాయణ, కందుల కృష్ణార్జున్ రావు, సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షుడు వెన్నా అశోక్ కుమార్, నేలపట్ల సత్యనారాయణ రెడ్డి, మొగిళ్ళ వీరారెడ్డి, నక్కనబోయిన పాపారావు, చిలకా వెంకట్రామయ్య, చుంచు రామ్మూర్తి, మాజీ ఉపసర్పంచులు భూక్యా చందూలాల్, టేకుల సురేష్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

**- భారతీయ జనతా పార్టీ డిమాండ్**

అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 25 :



అశ్వాపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఉమ్మ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేయాలని ర్యాలీ నిర్వహించి స్థానిక తహశీల్దార్ కు వినతిపత్రం అందచేసినారు ఈ సందర్భంగా గొందిగూడెం క్రాస్ రోడ్డు నుండి గౌతమీ నగర్ కాలనీ గేటు మీదుగా తహశీల్దార్ ఆఫీస్ వరకు బిజెపీ శ్రేణులు జండాలు పట్టుకొని హామీలు అమలు చేయాలని నిరశన ర్యాలీ చేశారు. కార్యాలయం ఆవరణలో తహశీల్దారు మణిధర్ కి అశ్వాపురం మండలంలో పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఉమ్మ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలలో మహిళలకు నెలకు 2500రు ఇవ్వాలని, వికలాంగులకు ఇస్తామన్న 6 వేలు పెన్షన్ వెంటనే ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు అర్హులను గుర్తించి వెంటనే మంజూరు చేయాలని, కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం తక్షణమే నెరవేర్చాలని, అర్హులైన పేదలకి రేషన్ కార్డులు మంజూరు చేయాలని, నిరుపేద గిరిజనకుటుంబాలకి అటవీ హక్కులతో పాటు, పోడుభూముల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ సామా కృష్ణకుమారి ప్రధాన కార్యదర్శి సురేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీలత, తదితరులు పాల్గొనారు.

# రేషన్ డీలర్ల వినతిపత్రం కమీషన్లు చెల్లించాలి

అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 25 :



జిల్లా రేషన్ డీలర్ల సంఘ అధ్యక్షుడు కొడాలి వెంకటేశ్వర రావు ఆదేశాల మేరకు మండలంలోని రేషన్ డీలర్లు తమకు రావలసిన అయిదు నెలల కమీషన్ల బకాయిలను చెల్లించాలని కోరుతూ అశ్వాపురం తహశీల్దార్ మణిధర్ కు వినతిపత్రం అందచేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ప్రభుత్వం గత అయిదు నెలలుగా కమీషన్లు చెల్లించాలని, చౌక దుకాణాల అద్దెలు కట్టలేకపోతున్నామని, హమాలీ ఛార్జీలు అప్పులు తెచ్చి చెల్లించాల్సి వస్తుందని, తమ కుటుంబ పోషణ కూడా భారమై పోతుందని, ప్రభుత్వం తమకు చెల్లించాల్సిన కమీషన్లు తక్షణమే చెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తులసి రజిత, పాయం స్వరూప, కొండ్రు వంశీ, పాయం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకల్లో నిబంధనలు పాటించాలి

**- సిఐ వెంకటేశ్వరరావు**

పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 25:



వినాయక చవితి వేడుకలలో నిర్వహకులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఇ బయ్యారం సి ఐ వెంకటేశ్వరావు తెలిపారు. ఇ బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో వినాయక మండపాల ఏర్పాటుకు సంబందించి నిర్వహకులు తప్పనిసరిగా ఆన్లైన్ దరఖాస్తు చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు కాపీ సమర్పించి అనంతరం అనుమతులు పొందాలని అయన తెలిపారు. ప్రధాన రోడ్ పై ప్రయాణించే వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటులను చేయాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరాను సురక్షితంగా అమర్చాలని అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన ముందస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. డీజే లకు ఎలాంటి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి సౌండ్ సిస్టం పెడితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# 100 రాయితీతో చేప పిల్లలు అందిస్తున్నాం

**- జిల్లా మత్స్యశాఖ అధికారి ఇంతియాజ్**

పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 25:



ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చెరువుల్లో చేపపిల్లల పంపిణీకి జిల్లా యంత్రాంగం కసరత్తు ప్రారంభించిందని జిల్లా మత్స్య శాఖ అధికారి ఇంతియాజ్ తెలిపారు. మండల పరిధిలోని టి కొత్తగూడెం గ్రామంలో ఆయన మత్స్య కారులతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. 100శాతం రాయితీతో మత్స్యకారుల జీవనోపాధికి ప్రవేశపెట్టిన కార్యక్రమంలో చేపలు అందజేస్తున్నట్లుగా తెలియజేశారు. నీటి వనరుల్లో 5.32 కోట్ల చేప పిల్లలను విడుదల చేయాలని అధికారులు లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. టి కొత్తగూడెం గ్రామ పంచాయతీలో గల చెరువు వేలంపాట నిర్వహించారు. కార్యక్రమంలో పినపాక ఎంపిఓ వెంకటేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రైతులకు యూరియా అందించాలి

**- రైతుల పక్షాన నిరసన తెలిపిన బీఆర్ఎస్ నాయకులు**

**- వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేత**

కరకగూడెం, ప్రభాతవార్త:



రైతులు పండించే పంటలకు షరతులు లేకుండా యూరియా అందించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమ య్యఅన్నారు. సోమవారం మండల కేంద్రంలో రైతులతో కలిసి ప్రధాన రహదారి పై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రావుల సోమయ్య మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచిన రైతులను పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదం వ్యక్తం చేశారు. రైతులు పండించే పంటలకు సకాలంలో యూరియా కూడా సరఫరా చేయలేని దినస్థితిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు మూచుకొని ఉందన్నారు. అనంతరం రైతుల సమస్యలను పరిష్కరించి, సకాలంలో ఎరువులు అందించాలని రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో జరిగే కాంట్రాక్టు కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

**- ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సీతారామయ్య**

ఇల్లందు అర్బన్, ఆగష్టు 25 ప్రభాతవార్త:

కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని,అన్ని రకాల కాంట్రాక్టు కార్మికులను పర్మినెంటు చేయాలని, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం 26వేలు ఇవ్వాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సెప్టెంబరు 7న హైదారాబాద్ లో జరిగే సదస్సు ను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధానకార్యదర్శి జె. సీతారామయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సదస్సులో ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్



అపర్ణ,జాతీయ ఉపాధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు, బి.ప్రదీప్,జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్, జాతీయ నాయకులు కర్ణాటక న్యాయవాది బాలన్ ముఖ్య వక్తలుగా హాజరై ప్రసంగిస్తారని అన్నారు.అన్ని రంగాల కాంటాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎండి. రాసుద్దీన్,డి.ప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, రావూరి ఉపేందర్ రావు,పందిర్లపల్లి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలని పూజిద్దాం

**- పర్యావరణాన్ని కాపాడుదాం**

ఇల్లందు అర్బన్ ఆగస్టు 25, ప్రభాతవార్త:

సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మట్టి విగ్రహాలని పూజిద్దాం మహాగణపతి ప్రకృతి రూపం పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ సుమారు 250 మంది మట్టి విగ్రహాలతో ప్రదర్శన జై కే కాలనీ నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు సోమవారం ప్రదర్శన చేశారు. ప్రకృతి యొక్క పర్యావరణాన్ని కాపాడుదాం సుస్థిరమైన అభివృద్ధి కోసం వినాయకుడిని మట్టి విగ్రహంతో పూజిద్దామని విద్యార్థిని విద్యార్థులు స్లొగన్స్ తో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాసరావు, అకాడమిక్ ఇంచార్జ్ బి శ్రీనివాసరావు ,గ్రీన్ కోర్ ఆర్గనైజర్



సెక్రెటరీ జి ధనలక్ష్మి, ఏ శ్రీనివాసరావు సీనియర్ ఉపాధ్యాయులు నరసమ్మ , రవీందర్ ఎన్సిసి ఆఫీసర్ రాజ గౌడ్ ,స్కాట్ మాస్టర్ మహేష్, పిఈటి రాధా ఉపాధ్యాయులు,విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈనెల 30న సీఎం పర్యటన

**- ఎమ్మెల్యే జారే**

**- లక్ష మందికి పైగా జన సమీకరణకు ఏర్పాట్లు...**

**- సభ ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే**

**- అధికార పార్టీ నాయకుల మొఖంలో ఆనందం**

చంద్రుగొండ ప్రభాతవార్త :



మండలంలో ఈనెల 30న సీఎం పర్యటన ఉన్నట్లు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు సభా ప్రాంగణాన్ని అంతా ఆయన కలయ తిరిగి ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించినారు జర్మనీ టెక్నాలజీ ని ఉపయోగించి సభా ప్రాంగ్న ణఅంత టెంట్లను వేయిస్తున్నట్లు తెలిపారు అనంతరం సభా ప్రాంగణంలో స్టేజి మరియు టెంట్లు ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులతో ఆయన మాట్లాడి



ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని చర్చించినారు ఇప్పటికే సభ ప్రాంగణంలో పనులు 50 పూర్తయిందన్నారు మరో రెండు రోజుల్లోనే పూర్తి చేస్తామని తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ ఈనెల 31న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయుచున్నారు అన్నారు ఈసారి ఆరు నూరైనా నూరు ఆరైనా సరే సీఎం పర్యటన పక్కా అంటూ ఆయన తెలిపారు అధికారులందరూ సమన్వయంతో పని పూర్తి చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించినారు ఎమ్మెల్యే రాకతో అధికార పార్టీ నాయకుల లో కొత్త ఉత్సాహాన్ని తెచ్చిపెట్టింది ఈనెల 21న సీఎం పర్యటన కొన్ని అని వారి కారణాల వలన వాయిదా పడటంతో ఆ నాయకులందరూ నిరుత్సాహ ఉన్నారు మళ్లీ మండలంలో సీఎం పర్యటన ఉంటుందో లేదు తెలియని సమయంలో ఎమ్మెల్యే మరియు మంత్రులు భాగ్యనగరం వెళ్లి ముఖ్యమంత్రితో పర్యటన చర్చించి ఈ నెల 30న మండల పర్యటన కన్ఫామ్ కావడంతో ఆ పార్టీ నాయకుల మొఖంలో కొత్త ఆనందాన్ని నింపింది దీంతో మళ్లీ ఆ పార్టీ నాయకులు సీఎం పర్యటన ఏర్పాటులో నిమగ్నమైనారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాలోత్ బొజ్జ నాయక్ అంకిరెడ్డి కృష్ణారెడ్డి నల్లమోతు రమణారావు తుమ్మలపల్లి సురేష్ శేఖర్ తదితరులు ఉన్నారు

## యూరియా కూడా సరఫరా చేయని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం

**- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకుల ధర్నా**

ములకలపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త :

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుల పిలుపుమేరకు రైతులకు తక్షణమే యూరియా కొరత తీర్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం ములకలపల్లి వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం మండల వ్యవసాయాధికారికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి, మాజీ ఎంపీపీ మట్ల నాగమణిలు మాట్లాడుతూ అన్నదాతలకు సకాలంలో యూరియా ఎరువులు కూడా సరఫరా చేయలేని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వమని, యూరియా కొరత తక్షణమే తీర్చాలని, షరతులు లేకుండా రైతుల వ్యవసాయం అవసరాలకు తగినంత యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అలివిగాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయలేని దయనీయ పరిస్థితుల్లో ఉందన్నారు. మండలవ్యాప్తంగా రైతులు తీవ్రమైన ఎరువుల కొరతను అనుభవిస్తున్నారని యూరియా కొరత వల్ల పంటల పెరుగుదల నిలిచిపోవడంతో పాటు పంట దిగుబడిపై కూడా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని, ప్రభుత్వం తక్షణమే ఎరువులు రైతులకు సరిపడా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శెనగపాటి సీతారాములు, తాండ్ర రాంబాబు, తుర్రం శ్రీను, బండి కొమరయ్య, పుష్పాల చందర్రావు, సున్నం బాబూరావు, సాయిని సుబ్బారావు, నున్నా నవీన్, నున్న సుమన్, భరత రాంబాబు, పూరేటి నర్సింహారావు, సూరం పుల్లారావు, పుష్పాల గోపి, కుంజా వెంకటేష్, తానం కృష్ణ, గడ్డం బాబూరావు, సున్నం రాజు, కుంజా సూర్యనారాయణ, మిడియం బాబూరావు, బజ్జూరి కృష్ణ, ఊరబెద్ది వెంకన్న, పుష్పాల సాయి, బాలకృష్ణ, సురేష్, కాకటి భాస్కర్, తమ్మిశెట్టి శ్రీను, కాంపాటి సోందు, పత్తి భిక్షం, ఏసుపాక వెంకటేశ్వర్లు, కొట్టే శేషు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## యూరియా కోసం బిఆర్ఎస్ ధర్నా..

ఇల్లందు, ఆగస్టు 25, ప్రభాతవార్త:



రైతులకు అవసరమైన యూరియాను తక్షణమే అందించాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ లు డిమాండ్ చేశారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గోవింద్ సెంటర్ లోని వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు రైతులు, పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు ఇల్లందు నియోజకవర్గంలో యూరియా కొరత విలయతాండవం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కి రాజకీయాలే తప్ప రైతుల గోస పట్టదా అని ప్రశ్నించారు. నేడు యూరియా కోసం రైతన్నలు తెల్లవారుజాము నుండి చెప్పులు, ఆధార్ కార్డులు పెట్టి నిరీక్షించే పరిస్థితి వచ్చిందని, పట్టాదారు పాస్ పుస్తకాన్ని చూపిస్తేనే యూరియా అందిస్తున్నారని, అది కూడా ఒక బస్తానే అని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా పంపిణీ విషయంలో కౌలు రైతులకు పూర్తిగా అన్యాయం చేశారని, కౌలు రైతుల దగ్గర పట్టాదారు పాసు పుస్తకం ఎక్కడ ఉంటుందని, మరి వారికి యూరియా ఎలా లభిస్తుందని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చే ముందు కౌలు రైతులకు రూ.12వేల సహాయాన్ని అందిస్తానన్న ప్రభుత్వం కనీసం రెండు బస్తాల యూరియాను కూడా అందించలేని పరిస్థితిలో ఉందని ఆరోపించారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నప్పుడే యూరియా నిల్వలు డిమాండ్ కు తగ్గట్టుగా అందుబాటులో ఉంచారని, పదేళ్లలో లేని యూరియా సమస్య కేవలం 20 నెలల్లో ఎలా వచ్చిందన్నారు. నియోజకవర్గంలో ఉన్న యూరియా కొరతపై అధికారులతో ఎమ్మెల్యే ఎందుకు సమీక్ష సమావేశాలు నిర్వహించడం లేదన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను యూరియా కేంద్రాల వద్ద పోలీసులతో పహారా పెట్టించి లాఠీచార్జిలతో రైతన్నను ఇబ్బందులను పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే ఆనాటి రోజులు తెస్తానన్నా రేవంత్ రెడ్డి మరల నిజంగా అలాంటి రోజులే తెచ్చి చూపించారని విమర్శించారు. తక్షణమే ఎరువుల కొరత నియంత్రణ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వ్యవసాయ శాఖ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శిలం రమేష్, దేవిలాల్ నాయక్, కృష్ణ ప్రసాద్, మండల, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, యూత్, మహిళా, సోషల్ మీడియా విభాగ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవిద్యాభ్యాసలో వితరణ

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు25 ః

మణుగూరు మండలం సంతోష్నగర్ గ్రామంలోని శ్రీవిద్యాభ్యాస పాఠశాలలో సోమవారం ప్రముఖ సినీహాస్యనటులు పిట్టా ఇజ్రాయిల్(తడివేలు) ఆధ్వర్యంలో తన కుమారుడు పిట్టా రాకేష్జ్ఞాపకార్థం 25కేజీల బియ్యం అందజేసి, విద్యార్థుల నడుమ కేక్ కట్చేసి పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతోనే యూరియా కొరత

**దమ్మపేట మండల బిఆర్ఎస్ నాయకులు**

*దమ్మపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతోనే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిరదని, రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండల బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. సోమవారం దమ్మపేటలో రైతులకు యూరియా, ఎరువులు కొరత లెకండా చుడాలని డిమాండ్‌చేస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల వ్యవసాయశాఖ అధికారికార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎఓ చంద్రశేఖర్ రెడ్డికి వినతిపత్రంఅందజేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్నయూరియా కొరత వల్ల రైతులు తమ పంటలకు ఎరువులు దొరక్క తీవ్ర ఆందోళనలోఉన్నారన్నారు. రైతు భవిష్యత్తు దెబ్బతింటున్నా, పంటలు ఎండిపోతున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఈ యూరియా కొరతకుపూర్తి కారణం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన, నిరక్ష ్యం అని అన్నారు. గత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు సరైనసమయానికి ఎరువులు అందించి ఏలోటు రాకుండా చూసుకున్నారాని గుర్తు చేసారు. రైతు సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, యూరియాసరఫరా నిరంతరాయంగా, పారదర్శకంగా, బ్లాక్ మార్కెట్ లేకుండా, ఎటువంటిఆంక్షలు లేకుండా, రైతులకు బస్తాల పరిమితి విధించకుండా నిజమైన ధరకుఅందించాలని, యూరియా అందక నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ప్రత్యేక పరిహారంఅందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దొడ్డారమేష్, సోయం విరభద్రం, అంకత ఉమా మహేశ్వరావు, రావుల శ్రీనివాసరావు, గాజుబోయిన ఏసుబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, రావూరి వీరయ్య, చీకటిరామయ్య, మోరంపూడి రత్నాజీ, బేతిని నాగేశ్వరావు, చీపు వెంకటేశ్వరావు, అబ్దుల్ జిన్న, ప్రసాద్, సుదర్శనరావు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థులకు స్ఫూర్తిదాయక వేదిక ఇన్స్పైర్, ఇగ్నైట్ కార్యక్రమం

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

*దమ్మపేట/అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త:*






ఇన్స్పైర్, ఇగ్నైట్ కార్యక్రమం గ్రామీణ విద్యార్థిని, విద్యార్థులకు ఒకస్ఫూర్తిదాయక వేదిక అని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణపేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గంలోని దమ్మపేట ట్రైబల్ వెల్ఫేర్‌గురుకుల పాఠశాలలో, గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో, అశ్వారావుపేటలోని వికెడివిఎస్ రాజు జూనియర్ కళాశాలల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణప్రత్యేక చొరవతో ఇన్స్పైర్, ఇగ్నైట్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులోభాగంగా హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా విచ్చేసిన మోటివేషన్ స్పీకర్లువిద్యార్థులకు చదువులో విజయం సాధించేందుకు అవసరమైన సూచనలు అందించారు. సమయాన్ని వృథా చేయకుండా వినియోగించు కోవడం, ఆత్మవిశ్వాసాన్ని ఎంపొందించుకోవడం, పట్టుదలతో కృషి చేయడం, జీవిత లక్ష్యాలను సాధించేందుకు నిరంతర శ్రమ అవసరం అనే విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే జారె ఆదినారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణప్రాంతాల నుండి కూడా ప్రతిభావంతులు తయారు చేయాలనే ఉద్దేశంతో ఇటువంటికార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. పట్టుదలతో ముందుకు సాగితేడాక్టర్లు, ఇంజనీర్లు, కలెక్టర్లు కావడం సాధ్యమేనని భవిష్యత్తు మీచేతుల్లోనే ఉందని విద్యార్థులకు ఆయన స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల, కళాశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు, ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ డైరెక్టర్‌రంజిత్, శ్రీరామ్, సుధాకర్, ట్రైనర్స్ సంపత్, శ్రావణ్, సురేంద్ర, అయ్యప్ప, డైపాల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడ యూరియా సరఫరా చేయాలి

**ఎఓకి బిఆర్ఎస్ వినతి**

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త:*





రైతులకు సరిపడ యూరియాను ప్రభుత్వం సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారంఅశ్వరావుపేట వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూరాత్రంతా రైతులను యూరియా కోసం నిల్చోబెట్టడం కాంగ్రెస్ తెచ్చిన మార్పులోభాగమే అని ఎద్దేవా చేశారు. యూరియా కొరకు నిరసన తెలిపే రైతులను అసలురైతులే కాదంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం తన మూర్ఖపు వైఖరిమార్చుకోవాలన్నారు. గత ప్రభుత్వంతో ఇన్ని కష్టాలు లేవు చూడలేదని కాని ఈకాంగ్రెస్ ప్రభుత్వం అస్సలు రైతులకు కనీసం గౌరవం ఇచ్చింది లేదు ఇప్పటికివరకూ రేవంత్ సర్కార్ అసమర్థత కారణంగా పనులన్నీ వదిలేసుకుని ఒకే ఒక్కయూరియా బస్తా కోసం క్యూ లైన్లలో గోసపడుతున్న వీరంతా రైతులే కారా అనిఅన్నారు. తెలంగాణలో ఏ మూల చూసినా యూరియా కొరతతో రైతులు తమ గోసలుపడుతున్నారని, యూరియా సరఫరా చేయడం చేతకాక రైతులపై నిందలు వేస్తారాఇదెక్కడి దిక్కుమాలిన రాజకీయం అని అన్నారు. రైతు దేశానికి వెన్నుముక అనిమర్చిపోయి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందనిఅన్నారు. ఇప్పటికైనా రైతాంగ సమస్యలను అతీత్వరగా పరిష్కరించాలని కోరుతూవ్యవసాయ శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిజల్లిపల్లి శ్రీరామమూర్తి, చిట్లూరి ఫణీంద్ర, పట్టణ అధ్యక్షులు సత్యవరపుసంపూర్ణ, సంకా ప్రసాద్, వెంకన్నబాబు, వగ్గెల పూజ, చిప్పనపల్లి బజారి, దుర్గారావు, శివశంకర్‌ప్రసాద్, రాజశేఖర్, జ్యోత్స్నబాయి, మోహన్, వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసికోల్లాసం

*చిట్యాల రూరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త :*

క్రీడలతోనే మానసికోల్లాసం లభిస్తుందని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు క్రీడా రంగంలో రాణించి భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటాలని జిల్లా ఎఫ్ఏఓ యోగేంద్రనాథ్, చిట్యాల ఎంఈవో పానుగోతు సైదానాయక్ అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సోమవారం మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) క్రీడలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఎదుళ్ల రఘుపతిరెడ్డి ఆర్థిక సహకారంతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయగా, మధ్యాహ్న భోజన వసతిని కూడా కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పి.శ్రీధర్, ఉపాధ్యాయులు లుకేందర్‌రెడ్డి, రాధ, యశోధరరెడ్డి, కైలాష్, లచ్చిరెడ్డి, యాదగిరిరెడ్డి, రవీందర్, విజయలక్ష్మి ్మ, యుగేందర్ రెడ్డి, పీఈటీలు బ్రహ్మయ్య, శ్రీదేవి, రమణ, జానకి, గఫార్, జోజిరాణి, శంబులింగం తదితరులు పాల్గొన్నారు.




# పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత




*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త:*

పర్యావరణాన్ని పరిరక్షి ంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్థానిక మున్సిపల్‌కమీషనర్ నాగరాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఎకోక్లబ్ ఆధ్వర్యంలో హెచ్ఎం పరుచూరి హరిత అధ్యక్షతన జరిగినపర్యావరణ అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. పంచభూతాలను కాపాడుకోవాలని మొక్కలు విరివిగా నాటి సంరక్షి ంచాలని గణేష్‌నవరాత్రుల సందర్భంగా ధ్వని కాలుష్యం కాకుండా చూడాలని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు హరిత మాట్లాడుతూ పర్యవరణాన్ని కాపాడుకోకపోతేభవిష్యత్తులో స్వచ్ఛమైన ప్రాణవాయువు లభించడం కష్టమవుతుందనివిద్యార్థులందరూ రాబోయే కాలానికి తగిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులతో తయారుచేసిన వినాయక విగ్రహాలనుకాకుడా పర్యావరణ రక్షి త విగ్రహాలను పూజకు వినియోగించాలని అన్నారు. ప్రతివిద్యార్థి అమ్మపేరుపై ఒక మొక్కను నాటాలని అన్నారు. ఈ సందర్భంగానిర్వహించిన మట్టి వినాయక ప్రతిమల తయారీ పోటీలో గెలుపొందిన చరణ్‌తేజ, బిలాస్య, సిహెచ్ చరణ్‌లకు ప్రథమ, ద్వితియ, తృతీయ బహుమతులను అందచేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మోటివేషన్ ప్రోగ్రామ్

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త:*

అశ్వరావుపేట లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నేడు అనగా మంగళవారం స్థానికవికెడివిఎస్ రాజు కళాశాల, హైస్కూల్ ప్రాంగణంలో యువ వికాస్ మోటివేషన్‌ప్రోగ్రామ్‌ను నిర్వహించడం జరుగుతుందని లయన్స్‌క్లబ్ సభ్యులు తెలిపారు. అదే విధంగా వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతిని పర్యావరణ పరిరక్షణకొరకు ఉచితంగా లయన్ కంచర్ల రమేష్ సహకారంతో మంగళవారం ఉదయం 11 గంటలకునుండి ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున కావలసినవారు వచ్చిస్వామి వారి విగ్రహాలను ఉచితంగా తీసుకెళ్లవచ్చు అని లయన్ అధ్యక్షులులక్కినేని నరేంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్‌మెంబర్స్ కొఠారి చలపతిరావు, యూఎస్ ప్రకాష్‌రావు, కోటగిరి మోహన్‌రావు, జూపల్లి బ్రహ్మారావు, బలమూరి సూర్య రావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కంచర్ల జన్మదిన వేడుకలు

*చిట్యాల, ఆగస్టు 25, ప్రభాతవార్త*

నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను చిట్యాల లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక కనకదుర్గ దేవాలయం సెంటర్లో జరిగిన కార్యక్రమంలో కంచర్ల భూపాల్ రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు, అంతకుముందు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష ్మయ్య గౌడ్ నాయకులు పాటి నర్సిరెడ్డి, తోకల నరేందర్ రెడ్డి, కూరెళ్ళ లింగస్వామి, అప్సర్, గుత్తా సతీష్ రెడ్డి, చేపూరి సత్తిరెడ్డి, ఆరూరి సత్తయ్య తదితరులు ఉన్నారు.

## కేతేపల్లి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు వెంటనే ఇవ్వాలి

*ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 25*

ఈరోజు కేతేపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు పిట్టల వెంకట్ ఆధ్వర్యంలో కేతేపల్లి మండలంలో గల వివిధ రకాల సమస్యలపై ఎంపీడీవో శ్రీనివాసరావుమెమోరండం ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ జిల్లా బిజెపి కార్యదర్శి పబ్బు వెంకటేశ్వర్లు హాజరై, కేతేపల్లి గ్రామానికి మొదటి విడత లో ఏ ఒక్క కుటుంబానికి కూడా ఇల్లు ఇవ్వలేదని ప్రజలకు ఇండ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, రెండవ విడత లో కేతేపల్లి గ్రామానికి ఇల్లు ఇస్తామని మాయ మాటలు చెబుతున్నారని, నమ్మి ఓట్లు వేసిన ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు ఇవ్వకుండా నట్టేట ముంచుతుందని, వెంటనే మొదటి విడత లోనే కేతపల్లి గ్రామానికి ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు,

# ఒకేసారి కమిషన్ విడుదల చేయాలి

కారేపల్లి ఆగష్టు 25 ప్రభాతవార్త

రేషన్ డీలర్లకు ప్రభుత్వం చెల్లించాల్సిన కమిషన్ను ఒకేసారి విడుదల చేయాలని డీలర్ల సమస్యలు పరిష్కరించాలని మండల రేషన్ షాప్ డీలర్ల సంఘం అధ్యక్షుడు ధారావత్ బద్రు నాయక్ అన్నారు. తాసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం రేషన్ షాప్ డీలర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ తమ సమస్య పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించి ప్రజావాణిలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూరాష్ట్రంలో పనిచేస్తున్న రేషన్ డీలర్లకు గత ఐదు నెలలుగా కమిషన్ రానందున కుటుంబాలు గడవలేని దీన పరిస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 17,200మంది రేషన్ డీలర్లు ఉన్నారని ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా 2025 ఏప్రిల్ వరకు నెలవారీగా, జూన్, జులై, ఆగస్టు మూడు నెలలకు కలిపి ఒకేసారి రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేసిందన్నారు. ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఏ నెల కమిషన్ ఆ నెలలో జమ చేయకపోవడం వల్ల అప్పుల పాలవుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మాదిరిగానే పాత పద్ధతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు వేరువేరుగా కాకుండా ఒకేసారి కమిషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారుఖర్చులన్నీ పోనూ చివరకు మిగిలేది రిక్తహస్తాలే అన్నారు. దిగుమతి చా ర్జీలు సైతం తామే భరించడం వల్ల ఏమీ మిగలడం లేదంటున్నారు. ఒక్కోసారి తామే అదనంగా భరించా ల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు.. ఒక డీల ర్ వంద క్వింటాళ్ల బియ్యం బస్తాలను దిగుమతి చేసు కుంటే రవాణా, డ్రైవర్, కూలీ మొత్తంగా రూ.2 వేల వరకు భరించాల్సి వస్తోందని తెలిపారు. వంద క్వింటాళ్ల బియ్యాన్ని విక్రయిస్తే క్వింటాలుకు రూ. 140 చొప్పున మొత్తంగా రూ.14 వేలు కమిషన్



రూపంలో డీలర్కు లభిస్తుంది. ఈ ఆదాయంలో షాపు అద్దె, వి ద్యుత్ చార్జీలు, హమాలీ కూలీలు, ఇతరత్రా ఖర్చుల చె ల్లింపులు జరిగితే ఏమీ మిగలడం లేదని చెబుతున్నా రు. ఈ క్రమంలో దిగుమతి చార్జీలు మరో భారంగా మారాయంటున్నారు. దీనిని ప్రభుత్వం గుర్తించి దిగు మతి చార్జీలను భరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ మతిన్, ఉపాధ్యక్షులు ఈసం మంగతాయి, డీలర్లు సూర్యకుమార్ వీరభద్రం, నాగేశ్వరరావు, భూక్య భీముడు మంగ్య, మంగిలాల్, బాసు, దల్ సింగ్, ఎల్లబోయిన వెంకన్న, బొందల జానయ్య, గోపమ్మ వీరభద్రమ్మ, కుర్సం నాగేశ్వరరావు, ఎట్టి నాగేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ రైతులంతా పాల్గొనండి

కామేపల్లి, ఆగష్టు 24 ప్రభాత వార్త :

వానాకాలం పంటలలో ఎరువులు,సూక్ష్మ పోషకాల నిర్వహణపై కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి,పాత లింగాల,కొమ్మి నేపల్లి రైతు వేదికలలో మంగళవారం ఉద యం 10 గంటలకు రైతు నేస్తం వీడియో కా న్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు కామేపల్లి మండ ల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి ఆదివారం తెలిపారు.కాన్ఫరెన్స్ లో శాస్త్రవే త్తలతో పరస్పర సంభాషణ ఉంటుందని తె లిపారు.మండల పరిధిలోని రైతులంతా ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొనాలని ఆమె కోరారు.

# గణేష్ మండపాలకు అనుమతులు తీసుకోవాలి

కారేపల్లి ఆగష్టు 25 ప్రభాతవార్త.

సింగరేణి మండలంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసే గణేష్ మండపాలకు నిర్వాహకులు తప్పనిసరిగా వివిధ శాఖల అనుమతులు తీసుకోవాలని తెలుపుతూ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు ఉంటాయని కారేపల్లి రూరల్ సిఐ తిరుపతి రెడ్డి ఎస్సై బైరు గోపి లు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి పోలీస్ స్టేషన్లో సోమవారం నిర్వాహక కమిటీ సభ్యులు ప్రజలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో. సి ఐ మాట్లాడుతూమండపాలకు కర్రలు, ఇనుప పైప్స్, రేకులను నాణ్యమైన వాటిని వినియోగించి పటిష్టంగా ఏర్పాటు తీసుకోవాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా గాలి, దుమారం వచ్చినప్పుడు మండపానికి ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. గణనాథుడి వద్ద దీపాలు వెలిగిస్తుండడాన్ని దృష్టిలో ఉంచుకొని దానికి దగ్గరలో అగ్నికి అంటుకునే స్వభావం కలిగిన వస్త్రాలు పూలదండలు, అలంకరణ సామగ్రి, పెట్రోల్, కిరోసిన్ లాంటి వాటిని ఉంచవద్దు అన్నారు. దీంతో పాటు విద్యుత్ తీగల ముందు మండపాలను ఏర్పాటు చేయరాదు. నిమజ్జనానికి తరలించే సమయంలో గణనాథుడిని వాహనంలోకి ఎక్కించే క్రమంలో ప్రమాదం జరిగే అవకాశం పొంచి ఉండే అవకాశం ఉందని అందుకే అన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యుత్ ప్రమాదాలపై ప్రధాన



దృష్టి పెట్టాలని విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు. మండపాల నిర్వాహకులు ఎక్కువ మంది అధికారికంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకోకుండా స్తంభాలకు వైర్లను వేలాడదీస్తుంటారు. విద్యుత్ ప్రమాదాలు జరిగేందుకు ఇక్కడే అవకాశం ఉంటుందన్నారు. వినాయక చవితి ఉత్సవాలలో నిర్వాహకులు భక్తిరసమైన పాటలను మాత్రమే పెట్టాలి. అలాకాకుండా సినిమా పాటలు పెట్టి పవిత్రతను కోల్పోనియొద్దన్నారు.

## రైతులకు నానో యూరియా పై అవగాహ



కారేపల్లి ఆగష్టు 25 ప్రభాతవార్త

సింగరేణి మండలంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా సరఫరా జరుగుతుందని అవసరానికి మించి నిల్వలు ఉన్నాయని తెలుపుతూ ప్రధానంగా రైతులు నానో యూరియాను వినియోగించాలని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య అన్నారు. సింగరేణి మండలం లో గల సహకార వ్యవసాయ పరపతి సంఘం నీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దానసరి పుల్లయ్య తనిఖీ చేశారు. యూరియా నిల్వలు రైతులకు రైతులకు ఎలా చేరుతున్నాయని అంశంపై మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా జరుగుతుందన్నారు. నానో యూరియాఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేయబడినటువంటి ప్రత్యేక రకమైన ద్రవరూపమైన ఎరువు అన్నారు. దీనివల్ల మొక్కల రంధ్రాల ద్వారా పోషకాలు నేరుగా మొక్కలోకి వెళతాయని చెప్పారు. యూరియాఉపయోగించడం వల్ల మోతాదులో తక్కువ వ్యయం, తక్కువ వృధా ఉంటుందన్నారు.. పంటలకు నేరుగా రసాయనం చేరడంతో మంచి దిగుబడులు లభిస్తున్నాయని తెలిపారు. నానో యూరియ డ్రోన్ ద్వారా పిచికారీ చేయడం వల్ల పని తక్కువగా ఉండి సమయాన్ని ఆదా చేయవచ్చని దీని వలన ఖర్చులు తగ్గి ఫలితాలు మెరుగ్గా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో హనుమంతరావు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లకు కమిషన్ వెంటనే చెల్లించాలి

కామేపల్లి,ఆగష్టు 25 ప్రభాతవార్త:

రేషన్ డీలర్లకు కమిషన్ ను కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు తక్షణమే విడుదల చేసి చెల్లించి ఆదుకోవాలని రేషన్ డీలర్ల సంక్షేమ సం ఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బానోత్ నరసింహ నాయక్ డిమాండ్ చేశారు. గ్రామాల్లో పనిచేస్తున్న రేషన్ డీలర్లకు తక్షణమే కమిషన్ అందజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.సో మవారం కామేపల్లి తాహసిల్దార్ కార్యా లయం ఎదుట రాష్ట్ర,జిల్లా కమిటీల పిలుపు మేరకు రేషన్ డీలర్లు నిరసన వ్యక్తం చేశారు.డిమాండ్లతో కూడిన మె మోరండమును




తహసిల్దార్ సిహెచ్ సుధాకర్ కు అందజేశారు.అనంతరం నరసింహ నాయక్ మాట్లాడుతూ గత 5 నెలల నుండి రేషన్ డీలర్లకు ఇవ్వాల్సిన కమిషన్ తక్షణమే చెల్లించాలని,రేషన్ డీలర్ల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.ప్రతి నెల గౌరవ వేతనంగా రేషన్ డీలర్లకు రూ.5వేలు చెల్లించాలని కోరారు.డీలర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అన్నారు.ఎన్నికలకు ముందు అనంతరం ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలను అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు భూక్య కుమార్, ప్రధాన కార్య దర్శి కిన్నెర రవి,గౌరవ అధ్యక్షులు బి.శంక ర్,ఉపాధ్యక్షులు వినయ్,అజ్మీర మంగిలా ల్,మాజీ మండల అధ్యక్షులు నాగప్రసా ద్,డీలర్లు రాంబాయి,తదితరులు పాల్గొ న్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కారేపల్లి, ఆగష్టు 25 ప్రభాతవార్త



అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన సింగరేణి గ్రామపం చాయతీ మాజీ కార్మికుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. టిఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ సోమవారం బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం 5000 రూపాయల నగదును కుమారుడు ఆదిరెడ్డి శ్రీని వాసుకు అందజేశాడు. వెంకటయ్య నాకు సుపరిచితుడు తను గ్రామపంచాయతీలో ఎన్నో సంవత్సరాలు స్వీపర్గా పనిచేశాడని గ్రామంలో ప్రతి ఒక్కరికి తెలిసిన వ్యక్తి అని కొనియాడారు. తను వయసు నిమిత్తము అనారోగ్యంతో మృతి చెంద డం బాధాకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఎప్పటికీ తోడుగా ఉంటానని అధైర్యపడద్దని సూచించాడు . సింగరేణి గ్రామంలో సేవా దృక్పథంతో ఏకుటుంబంలో ఎలాంటి ఆపదలు వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి తనకు తోచిన సాయం అందిస్తున్న గౌసుద్దీన్ ను గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పిటిసి వాంకులోత్ జగన్ మాజీ ఉపసర్పంచ్ మునుగొండ నాగేశ్వరావు మాజీ వార్డు సభ్యుడు కలియుల్లా ఖాన్ బిక్షపతి ఫిరోజ్ అబ్దుల్ వాహిద్ ముస్తాక్ సింగరేణి గ్రామపంచాయతీ ని పంపు డ్రైవర్ దిండి లచ్చయ్య పాల్గొన్నారు .

## గురవమ్మ మృతి తీరని లోటు

కామేపల్లి,ఆగష్టు 25 ప్రభాత వార్త:

తాళ్లగూడెం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకు రాలు,మండల సిపిఐ కార్యద ర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు సతీమణి గురవమ్మ ఇటీవల మృతి చెందింది.సోమవారం వారి నివాస గృహంలో గుర వమ్మ దశదిన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూష ణం,ఇల్లందు మాజీ ఎమ్మెల్యేబానోత్ హరిప్రియ,కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్, ఎ ప్పూరి లతా దేవి,మండల పార్టీ నాయకులు పుచ్చకాయల వెంకటకృష్ణ, షేక్ సలీం,పుచ్చకాయల కోటయ్య,కొండాయిగూడెం పిఏసిఎస్ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, కొండపర్తి గోవిందరావు,వంకాయలపాటి ప్రసాద్ వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు, రైతులు,మహిళలు గురవమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురవమ్మ మృతి తీరనిలోటని, సేవలు మరువలేనివని అన్నా రు.పుచ్చకాయల వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

## సంత నిర్వహణ వేలంపాట వాయిదా

కారేపల్లి ఆగష్టు 25 ప్రభాతవార్త:

కారేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ (సంతగుడి) ప్రాంగణంలో ప్రతి ఆదివారం నిర్వహించే పశువుల సంతలో క్రయ,విక్రయాలకు సంబంధించి కొనుగోలుదారులు,అమ్మకం దారుల నుండి రుసుము వసూలు చేసుకునే లైసెన్స్ హక్కులకు సంబంధించిన బహిరంగ వేలంపాటను సోమవారం నిర్వహించారు.. అయితే ముగ్గురు పాటదారులు వేలం పాటలో పాల్గొన్నగా ఎండోమెంట్ శాఖ నిర్దేశించిన టార్గెట్ కు అనుగుణంగా పాట రాకపోవడంతో వాయిదా వేసినట్లు ఆలయ ఈఓ నల్లమోతు శేషయ్య .తెలిపారు. గత సంవత్సరం వేలం పాట ద్వారా ఐదు లక్షల 30 వేల ఆదాయం లభించింది అన్నారు. అయితే పాటదారులు రెండు లక్షల 55 వేల వరకు రావడంతో వాయిదా వేసినట్లు తెలిపారు. పాటదారులైన డి రామస్వామి డి వెంకటేశ్వర్లు ఈ నరసింహులు వేలంపాటలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది ఖమ్మం డివిజన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు జూనియర్ అసిస్టెంట్ మూడు మోహన్ సత్యం గోపాల్ రావు గ్రామస్తులు సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో గణేష్ మండపం...

### - ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముమ్మరంగా మండపం పనులు...

*సత్తుపల్లి ఆగస్టు 25 (ప్రభాతవార్త) :*

గణేష్ నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా సత్తుపల్లి పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం ప్రాంగణంలో మండల, పట్టణ, వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ సంయుక్త ఆధ్వర్యంలో 16వ వాసవి గణపతి నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు చేయటానికి ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 27వ తేదీ నుంచి ప్రారంభమైతున్నకఉత్సవాల్లో ప్రతిరోజు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆధ్యాత్మిక భావాలతో కార్యక్రమాలు నిర్వహించడానికి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, ఉత్సవ కమిటీ కో చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. రామాలయం ఆలయ ప్రాంగణంలో గణేష్ మండపం ఏర్పాట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ లు వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్, కమిటీ బాధ్యులు గుండు ఉమామహేశ్వరరావు గంగిశెట్టి జగదీష్ కుమార్లు చేస్తున్నారు. ఈ నవరాత్రి ఉత్సవాలను తొలిరోజు బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయ తలపెట్టినట్లు ఉత్సవ కమిటీ బాధ్యులు తెలిపారు. నవరాత్రులు ప్రతిరోజు పూర్తి ఆధ్యాత్మిక అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ దిగువ తెలిపిన విధంగా కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టినట్లు వందనపు సత్యనారాయణ సోమిశెట్టి శ్రీధర్లు తెలిపారు. తొలిరోజు వి డ్యాన్స్ అకాడమీ నవ్య మోనిక ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన, రెండో రోజు లక్ష్మీ సహస్రనామ పారాయణం, 29న లలిత సహస్రనామం, లలిత పారాయణం, 30న 108 రకాల ప్రసాదముల నివేదన దత్త పీఠం ఆధ్వర్యంలో సామూహిక భగవద్గీత పారాయణం, 31వ తేదీన భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం, ఒకటో తేదీన శ్రీ సత్య సాయి బాబా సేవ సమితి వారి వేద పఠనం, సత్సంగం, 2న హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణం, 3న బ్రహ్మశ్రీ ద్రోణంరాజు మల్లికార్జున శర్మ శిష్య బృందం సే అయ్యప్ప భజన నామ కీర్తన, 4 నా మహాగణపతి గానామృతం, 5 నా ఆడవాళ్ల మీకు జోహార్లు (వందనపు మంజుల సోమిశెట్టి వాసంతి గుండు రేణుక కార్యక్రమం) ఉదయం



11:30 గంటలకు మహా అన్న ప్రసాదము ఏర్పాటు చేయడం జరిగింది ఆరో తారీఖున సాయంత్రం అంగరంగ వైభవంగా స్వామివారి నిమజ్జన కార్యక్రమం ఏర్పాటు తలపెట్టినట్లు పైఉత్సవ కమిటీ బాధ్యులు తెలిపారు.

### నేడు మట్టి విగ్రహాలు పంపిణీ...

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏట మట్టి విగ్రహాలను ఉచితంగా అందిస్తున్నారు దీనిలో భాగంగా ఈ ఏడాది కూడా మండల, పట్టణ, ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్ సత్తుపల్లి గ్రేటర్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచితంగా మట్టి విగ్రహాలు పంపిణీ చేయనున్నారు. పట్టణ సీఐ తుమ్మలపల్లి శ్రీహరి చేతుల మీదగా ఈ మట్టి అగ్రహాలను ప్రజలకు పంపిణీ చేయనున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ కో చైర్మన్ వందనపు సత్యనారాయణ సోమిశెట్టి శ్రీధర్లు సోమవారం ప్రభాతవార్తకు తెలిపారు.



## సింగరేణి ఉద్యోగులకు మట్టి విగ్రహాలు పంపిణీ...

*సత్తుపల్లి ఆగస్టు 25 (ప్రభాతవార్త) :*

వినాయక చవితి నవరాత్రులపర్వ దినాలను పురస్కరించుకొని కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు ఆదేశాల మేరకు జేవీఆర్ఓసి లోని ఉద్యోగులకు ప్రాజెక్టు అధికారి ఎన్ వి ఆర్ ప్రహ్లాద్ సోమవారం మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాస్టర్ ఆఫ్ పారిస్ రసాయనాలతో చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయటం వల్ల అట్టి నీటి వల్ల పశువులు తాగిన పసువత్యాధులు మృత్యువాత గురవుతున్నాయని ఆయన అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సింగరేణి యాజమాన్యం గత కొన్ని సంవత్సరాల నుండి మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఉద్యోగులకు పంపిణీ చేయడం జరుగుతుందని పిఓ ప్రహ్లాద్ అన్నారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలతో ఆనందంగా



సంతోషంగా వినాయక చవితి ఉత్సవాల్లో జరుపుకోవాలని ఉద్యోగులను పిఓ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ ఎం బి రాజేశ్వరరావు మేనేజర్ ఆపరేషన్ జి కళ్యాణ్ రామ్, యూనియన్ ప్రతినిధులు జీ నరసింహారావు ఎన్ రామారావు రక్షణ అధికారి గోవిందు వెల్ఫేర్ ఆఫీసర్ దేవదాసు ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ కృష్ణ కాంతు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో యూరియా అందించాలి: దండు

*సత్తుపల్లి ఆగస్టు 25 (ప్రభాతవార్త) :*

రాష్ట్రంలో యూరియా కొరతతో రైతుల ఇబ్బంది పడుతున్నారని కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ రైతులకు యూరియా సరఫరా చేయటంలో ఘోరంగా విఫలమయ్యారని రైతులకు సరిపడ యూరియా సరఫరా చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. సోమవారం పత్రికలతో ఆయన మాట్లాడుతూ రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలని రైతులకు సరిపడా యూరియాను అందించి రైతుల ఆదుకోవాలని కోరుతూ సత్తుపల్లి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పున్నం సత్యనారాయణకు సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దండు ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వల్ల రాష్ట్రంలో యూరియా నిలువలు తగ్గి రైతులకు సరిపడా యూరియా అందడం లేదని కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ జోక్యంచేసుకొని రైతులకు సరిపడా యూరియా



అందించాలని ఆయన డిమాండ్ చేశారు. యూరియాలో సకాలంలో అందించకుంటే కేంద్ర మంత్రులను గెరావ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ నాయకులు కోలేటి వెంకటేశ్వరరావు నిమ్మటూరు రామకృష్ణ తడికమళ్ళ యోబు టౌన్ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య టౌన్ కమిటీ సభ్యులు రాజశేఖర్ నాగరాజు రామారావు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు తక్షణమే కమీషన్ విడుదల చేయాలి

*తల్లాడ, ఆగస్టు 25, (ప్రభాతవార్త) :*

రేషన్ డీలర్లకు ప్రభుత్వం తక్షణమే ఐదు నెలల కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వి. సురేష్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం ఐదు నెలల నుండి కమీషన్ విడుదల చేయలేదని, మూడు నెలల



బియ్యాన్ని ఒక్క నెలలోనే ప్రభుత్వాదేశాల మేరకు ఉదయం 7 నుండి రాత్రి 10 గంటల వరకు పారదర్శకంగా పంపిణీ చేయడం జరిగిందని, ప్రభుత్వం తక్షణమే రేషన్ డీలర్లకు కమీషన్ విడుదల చేస్తూ జీఓ జారీచేయాలని సంఘం అధ్యక్షుడు మాన్‌సింగ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఐనవనూరి కృష్ణ, గుర్రాల వెంకటరెడ్డి, పూనాటి రామారావు, జ్యోతి, బిందు మాధవి, నాగమణి, సుంకర నాగేశ్వరరావు, మణికంఠ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## వేంసూరు మండలంలో పలు కార్యక్రమాల్లో హాజరైన మంత్రి తుమ్మల

*వేంసూర్, ఆగస్టు 25, (ప్రభాతవార్త):*



వేంసూర్ మండలంలోని పలు కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు సోమవారం హాజరయ్యారు. మండలంలోని కల్లూరు గూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ రాచూరు గంగరాజు అనారోగ్యంగా ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకోవటంతో ఆయన్నిపరామర్శించారు. అనంతరం ఇదే మండలం రామన్నపాలెం లోనే దొడ్డ గణపతి రెడ్డి చిత్రపటానికిపూలమాలు ఏసి నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు జ్యేష్ఠ రమేష్ బాబు తల్లి దశదిన కర్మలో పాల్గొని నివాళులర్పించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు గాదె రామ్మోహన్‌రావు స్వర్గీయ సినీ హీరో కృష్ణ అన్న కట్టమనేని ఆదిశేషగిరిరావు, ఈ కార్యక్రమంలో తుమ్మల తో పాటు సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు విద్యాసంస్థల అధినేత చలసాని సాంబశివరావు, వినుకొండ కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు వీరేంద్ర, సురేష్, హరిబాబు, రవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రి ఆలయ డైరెక్టర్‌గా నాగిరెడ్డి ప్రమాణ స్వీకారం

*తల్లాడ, ఆగస్టు 25, (ప్రభాతవార్త) :*



పెనుబల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నీలాద్రీశ్వర స్వామి ఆలయ డైరెక్టర్‌గా తల్లాడకు చెందిన దగ్గుల నాగిరెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ నాగిరెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తనను డైరెక్టర్‌గా ఎంపిక చేసినందుకు నాగిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## గోపాలపేటలో రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేయాలి

*తల్లాడ, ఆగస్టు 25, (ప్రభాతవార్త) :*

మండల పరిధిలోని గోపాలపేటలో రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేయాలని గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, తహశీల్దార్ వి. సురేష్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో గోపాలపేట నుండి అన్నారుగూడెం రోడ్డు అధ్వాన్నంగా ఉందని అక్కడకు వెళ్లి బియ్యం తీసుకురావాలంటే ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, ప్రభుత్వం గోపాలపేటకు ప్రత్యేకంగా రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కమిషన్ బకాయిలు చెల్లించాలని రేషన్ డీలర్లు ధర్నా

*నేలకొండపల్లి ఆగస్టు 25 (ప్రభాతవార్త):* ప్రభుత్వ రేషన్ దుకాణాల డీలర్ ల పెండింగ్ కమిషన్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నేలకొండపల్లి మండల ప్రభుత్వ రేషన్ డీలర్ ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రేషన్ దుకాణాల డీలర్ లు సోమవారం స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా ఆందోళన నిర్వహించారు. ఐదు నెలల కమిషన్ పెండింగ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రేషన్ డీలర్ ల కమిషన్ రూ.300లు తో పాటు డీలర్ ల గౌరవ వేతనం రూ.5వేలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేసారు. పేదలకు రేషన్ బియ్యం



అందించే తాము ప్రభుత్వ విధానాల కారణంగా ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నామని, ఐదు నెలలుగా కమీషన్ పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడం తో తమ జీవనాధారం ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆందోళన వ్యక్తం చేసారు. పౌరసరఫరాల సంస్థ నుంచి కమీషన్ డబ్బులు సకాలంలో విడుదల కాక పోవడంతో తమ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేసారు. అనంతరం, స్థానిక మండల తాహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ప్రభుత్వ రేషన్ డీలర్ ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు అమరనేని శ్రీనివాసరావు, కార్యదర్శి తాళ్లూరి సత్యనారాయణ, ప్రభుత్వ రేషన్ డీలర్ ల సంక్షేమ సంఘం నాయకులు లక్ష్మీ నారాయణ, సోమయ్య, బట్టపోతుల కిరణ్, కృష్ణమూర్తి అప్పన ధనుంజయరావు, షరాబు పవన్ ,దేగల నరసింహారావు, షేక్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణి లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి వైఫల్యం

*నేలకొండపల్లి, ఆగస్టు 25 (ప్రభాతవార్త):* రైతుల పంటలకు అవసరమైన యూరియాను సరఫరా చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్ తీవ్రంగా ధ్వజమెత్తారు. సోమవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సిపిఐ శ్రేణులు, రైతులు ధర్నా ఆందోళన నిర్వహించారు. యూరియాను ప్రభుత్వాలు రైతులకు వెంటనే అందించాలని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు నినాదాలు చేస్తూ డిమాండ్ చేసారు. అనంతరం స్థానిక మండల తహసిల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లుకు వారు వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కర్నాటి భాను ప్రసాద్



మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల నిరక్ష్యంగా వ్యవహరించడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. రైతులు తిండి తిప్పలు లేకుండా తమ భార్య పిల్లలతో వచ్చి యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడితే ఆధార్ కార్డుకు ఓ బస్తా యూరియా అందించడమేమిటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అన్ని గ్రామాల్లో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల రైతు సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కార్యదర్శి పొల్తియా శ్రీనివాసరావు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, రైతు సంఘం మండల సభ్యులు బాగం నరసింహారావు, రాయల మాధవరావు, బాలిన కృష్ణంరాజు, వల్లాల కృష్ణ, చిర్ర ప్రసాద్ , సిపిఐ మండల సభ్యులు కాశబోయిన అయోధ్య, పాలపటి అశోక్, కుంచం బిక్షం, భూక్యా వెంకటేశ్వర్లు, ఠాకూర్ సింగ్,జిడుగు వెంకటేశ్వర్లు, తేజావత్ రూప్లా, బాలాజీ, కాసాని వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ ఎంపిడివోకు వినతి!

*!నేలకొండపల్లి, ఆగస్టు 25 (ప్రభాతవార్త):* నేలకొండపల్లి పట్టణంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నేలకొండపల్లి మండల సిపియం కార్యదర్శి కె.వి.రామిరెడ్డి డిమాండ్ చేసారు. నేలకొండపల్లి పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ పట్టణ సిపియం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంపిడివో యం. యర్రయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కే. వి. రామిరెడ్డి మాట్లాడుతూ నేలకొండపల్లి పట్టణంలో వీధి కుక్కలు అధికమవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. సైడ్ డ్రైన్లలో పేరుకు పోయిన చెత్తాచెదారం, విద్యుత్ సరఫరా వంటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత కొద్ది రోజులుగా



పట్టణంలో వీధి కుక్కలు వందల సంఖ్యలో రోడ్లపై స్వైర విహారం చేస్తూ చిన్న పిల్లలను, వృద్ధులను, మహిళలను వెంటపడి కరుస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ఆయన అన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు సైడ్ డ్రైన్లలో పేరుకు పోయిన చెత్తాచెదారంతో పాటు రోడ్ల వెంట నిలిచిన మురుగు నీటితో ఈగలు దోమలు చేరి ప్రజలు సీజనల్ వ్యాధులకు గురవుతున్నారన్నారు. రోడ్ల వెంట కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడం, శానిటేషన్ చేయించడంలో అధికారులు తీవ్ర నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. కూసుమంచి వెళ్లే రోడ్డులో బోదులబండ రోడ్డు ఎదురు వీధిలో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో విద్యుత్ సరఫరా లేక దోమలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యలపై స్పందించిన స్థానిక ఎంపిడివో యం.యర్రయ్య సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పట్టణ సిపియం గ్రామ శాఖ కార్యదర్శి కె.వి చారి, సిపియం నాయకులు వల్లంచెట్ల భాస్కరరావు, కాల్వ కోటేశ్వరరావు, మంకెనపల్లి నరసింహారావు, మున్సంగి లక్ష్మి , సామాల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# మండలవ్యాప్తంగా సమస్యలు పరిష్కరించాలని బీజేపీ డిమాండ్

*కూసుమంచి, ఆగస్టు 25 (ప్రభాతవార్త) :* మండలవ్యాప్తంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీజేపీ నాయకులు ప్రజావాణిలో కూసుమంచి తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. సోమవారం తహసీల్దార్ కార్యలయంలో తహసీల్దార్ కు మండల బీజేపీ అధ్యక్షురాలు చందనబోయిన పుణ్యవతి ఆధ్వర్యంలో నాయకులు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుణ్యవతి మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు సూచనమేరకు వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. మండలంలో యూరియా ప్రధానసమస్యగా మారిందని, పంచాయతీలకు పాలకవర్గం లేకపోవడంతో పారిశుధ్యం పడకేసిందని అన్నారు. దీంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. మండలకేంద్రంలో బస్టాండ్ లేక అనేక ఇబ్బందులకు ప్రయాణీకులు గురవుతున్నారని అన్నారు. వెంటనే బస్టాండ్ సమస్య పరిష్కరించాలన్నారు. వీధిదీపాల సమస్యకూడా వేధిస్తుందని, గ్రామాలలో నెలకొన్నసమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విజయరెడ్డి, మండల స్థానిక



సంస్థల ఎన్నికల ఇన్చార్జిగా టేకుమట్ల వీరుగౌడ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రవి రాథోడ్, మండల ప్రధాన కార్యదర్శులు గుగులోత్ మహేందర్ నాయక్, కొట్టు వీరన్న, జిల్లా నాయకులు బెల్లం మురళి, కొత్త శ్రీనివాసరెడ్డి, కోడి వెంకన్న, గుండా ఉపేందర్ రెడ్డి, బద్దం వెంకటరెడ్డి, ఆడప మధు, మోతీలాల్, పిట్టల వేణు, పాల్గొన్నారు.




## ఆక్రమణదారుల నుండి చెరువును రక్షించండి



*నేలకొండపల్లి, ఆగస్టు 25 (ప్రభాతవార్త):* చెరువుమాదారం చెరువు ఆక్రమణ నుంచి కాపాడాలని ఆ చెరువు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పాలకవర్గం సభ్యులు సోమవారం స్థానిక మండల తహశీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లుకు వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం జిల్లా కార్యదర్శి, మత్స్య సొసైటీ డైరెక్టర్ బోయిన బలరాం మాట్లాడుతూ చెరువుమాదారం చెరువును పరిసర ప్రాంతాలకు చెందిన కొంత మంది దాదాపు 200 ఎకరాలను ఆక్రమించి సాగు చేస్తున్నారని అన్నారు. 850 ఎకరాల విస్తీరణం ఉండాల్సిన చెరువు కేవలం 650 ఎకరాల మాత్రమే ఉందని అన్నారు. చెరువును ఆక్రమణదారుల నుంచి విముక్తి కల్పించాలని పలుమార్లు అధికారులను కోరినప్పటికీ పటించుకోవటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణదారుల నుండి చెరువును కాపాడి సరిహద్దులు నిర్ణయించి సొసైటీకి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెరువు మాదారం మత్స్య పారిశ్రామిక సొసైటీ అధ్యక్షుడు భాసిం, ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సభ్యులు శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా మారిన చెరువుమాదారం టూ రాయగూడెం రహదారి



*నేలకొండపల్లి, ఆగస్టు 25 (ప్రభాతవార్త):* చెరువుమాదారం టూ రాయగూడెం వెళ్లే రహదారికి ఇరుప్రక్కల ఏపుగా పెరిగిన కంపచెట్లు వలన వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారుతూ తరచూ ప్రమాదాలకు నిలయంగా మారింది. దీనికి తోడు చెత్తాచెదారం బాగా పెరిగిపోయి ఉండటంతో ఈ రహదారిలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు ఎదురెదురుగా ఏ వాహనాలు కనిపించకపోవడంతో వాహనదారులు యాక్సిడెంట్లకు గురవుతున్నారు. ఇటీవల అనేక మంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల గురై అనారోగ్యం పాలయ్యారు. ప్రతినిత్యం ఈ రహదారిపై ఐదారు గ్రామాలకు చెందిన ప్రజలు వాహనాలతో రాకపోకలు సాగిస్తుంటారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి రహదారికి ఇరుపక్కల ఉన్న తుమ్మ చెట్లను కొట్టించి వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని రాయగూడెం గ్రామానికి చెందిన షేక్.హుస్సేన్ ,బోయిన బలరాం, తీగ రమణయ్య, బోయిన వేణు, శీలం వెంకట నరసయ్య , ప్రసాద్ ,దేగల రోశయ్య, ప్రధానపు నాగయ్య, తీగ వెంకటేశులు కోరుతున్నారు.

## వెంకటేశ్వర టూర్ ట్రావెల్స్ ప్రారంభం.

*.కొణిజర్ల ఆగస్టు 25 (ప్రభాత వార్త):* మండల పరిధిలో గల పల్లిపాడు గ్రామంలో వెంకటేశ్వర టూర్ ట్రావెల్స్ ను స్థానిక వైరా రోడ్డు రవాణా శాఖ అధికారి (ఎంవిఐ) వరప్రసాద్ చేతుల మీదగా యూనియన్ ఆఫీస్ను సోమవారం ప్రారంభించడం జరిగింది. టూరిజం దృష్ట్యా ట్రావెల్స్ ఏర్పాటు చేయడం శుభపరిణామం అని,ప్రజల శ్రేయస్సు కోసం రోడ్డు రవాణా,భద్రతా నియమాలను పాటిస్తూ మెరుగైన రవాణా సౌకర్యాలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ముళ్లపాటి రంగా, మీరా, శ్రీను, రఫీ, కన్నా, రమేష్, సురేష్, హరీఫ్,మోసిన్,విజయ్, మనీ,

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, ఆగస్టు 25, ప్రభాతవార్త :**



ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో చేయగలిగిన పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనలను వివరిస్తూ సమాధానం ఇవ్వాలని సూచించారు. బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చెందిన నిమ్మతోట నాగయ్య తనకు నాగార్జునసాగర్ కాలువ బోనకల్ బ్రాంచ్ పరిధిలో 5 సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉందని, ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా లష్కర్ గా నియామకం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఇరిగేషన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కమీషన్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డీలర్లకు కమీషన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,

అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి. రమేష్ మార్క్ ఫెడ్ ద్వారా ఖరీఫ్ పెసర పంటను కొనుగోలు చేయుటకు ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎం మార్క్ ఫెడ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొణిజెర్ల మండలం తనికెళ్ళ గ్రామానికి చెందిన ప్రజలు తనికెళ్ళ గ్రామం నుంచి బోడ్యా తండా గ్రామానికి వెళ్లే డొంక రహదారి ఆక్రమణకు గురవుతుందని, డొంక రహదారికి ప్రభుత్వం సర్వే చేసి అభివృద్ధి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు రాస్తూ చర్యలు చేపట్టాలని అన్నారు. ఖమ్మం నగరం గాంధీ చౌక్ కు చెందిన రేపాల వెంకటరావు, నూతన రైల్వే 3వ లైన్ కొరకు తన ఇంటి స్థలం 24 గజాలు తీసుకొని 25 లక్షల నష్టపరిహారం చెల్లించారని, లూప్ లైన్ కొరకు మరో 17 చదరపు గజాలు జూలైలో తీసుకున్నారని, దీనికి నష్టపరిహారం 17 లక్షలు తక్షణమే చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ రైల్వే శాఖతో సమన్వయం చేస్తూ త్వరగా నష్టపరిహారం చెల్లించేలా చూడాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు మావోయిస్టులను అరెస్టు చేసిన పోలీసులు

## ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**




మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో పోలీసులను హతమార్చిన, హింసాత్మక సంఘటనలలో పాల్గొన్న సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఏరియా కమిటీ మెంబర్, పాఈర్ట మెంబర్లను జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్పీ రోహిత్‌రాజు వెల్లడించారు. కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ నిషేదిత సీపీఐ మావోయిస్టులు సంచరిస్తున్నారని సమాచారం మేరకు సోమవారం ఉదయం వన్‌టౌన్ సిబ్బంది, జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులు, మహారాష్ట్ర పోలీసులు సంయుక్తంగా బస్టాండ్ ఏరియాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు మావోయిస్టు సభ్యులను అరెస్టు చేయడం జరిగింది. వీరిలో చత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మినార్ గ్రామానికి చెందిన ఓయం భూదు అలియాజ్ అశోక్ అలియాజ్ మదన్, అతని భార్య అయిన పోడియం రామే అలియాస్ శిల్పాలను అరెస్టు చేశారు. గత కొంత కాలంగా నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీపై చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర పోలీసుల గాలింపు చర్యల నేపద్యంలో వారి స్థావరాల నుంచి తప్పించుకుఒని చిన్న చిన్న గ్రుపులుగా ఏర్పడి వివిధ ప్రదేశాల్లో పారిపోతున్నారని, దీనిలో భాగంగా జిల్లా పోలీసులకు పట్టుబడ్డారని అన్నారు.

# కౌజు పిట్టల పెంపకం యూనిట్, చేపల పెంపకం యూనిట్‌ను పరిశీలించిన కలెక్టర్

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**



కౌజు పిట్టల పెంపకం యూనిట్, చేపల పెంపకం యూనిట్, కూరగాయల తోటను భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌జితేష్ వి పాటిల్ పరిశీలించారు. కౌజు పిట్టల పెంపకం ద్వారా ఆదాయ మార్గాలను విస్తరించాలని సూచించారు. 10 గుంటల స్థలం ఉన్న ప్రతి మహిళా రైతు కూరగాయలు పండించడానికి ముందుకు రావాలని, జిల్లాలో వెయ్యి మంది మహిళా రైతులను గుర్తించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని శేషగిరినగర్ గ్రామ పంచాయతీలో పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన దుర్గాంబిక గ్రామ సంఘంలోని అరుణోదయ గ్రామ సమాఖ్యలోని ప్రణజ కౌజు పిట్టల పెంపకం యూనిట్‌ను జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జితేష్ వి. పాటిల్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో తొలిసారిగా కౌజు పిట్టల పెంపకం యూనిట్‌ను ప్రారంభించినందుకు మహిళా సంఘాలను అభినందించారు. ప్రతి మండలంలోని మహిళా సంఘాల సభ్యులు కూడా కౌజు పిట్టలను పెంచుకోవాలని, దాని ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. ప్రతి 40 రోజులకు ఒక్కసారి వీటిని అమ్ముకోవచ్చని, మార్కెట్‌లో వీటికి మంచి డిమాండ్ ఉందని తెలిపారు. తదనంతరం చేపల పెంపక యూనిట్‌ను పరిశీలించి వారికి అనేక సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం సుజాతనగర్ మండలంలోని రవి హైబ్రిడ్ సీడ్స్ వారి క్షేత్రాన్ని సందర్శించి, వారు పండిస్తున్న అన్ని రకాల కూరగాయల తోటలను పరిశీలించారు. జిల్లాలో కనీసం 10 గుంటల స్థలం కలిగిన ప్రతి మహిళా రైతు కూరగాయల సాగు ప్రారంభించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం అవసరమైన మౌలిక వసతులు (జిఐ వైరు, ఎదురు గడలు, పాలిథిన్ పేపర్, విత్తనాలు, పెన్సింగ్) వివరాలతో తక్కువ ఖర్చుతో డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను రెండు రోజుల్లో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఆ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఆధారంగా జిల్లాలో 1000 మంది మహిళా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. పైలట్ ప్రాజెక్ట్‌గా లక్ష్మిదేవిపల్లి మండలంలోని రైతు వేదికలో కూరగాయల సాగు, మునగ సాగు, కొర్రమీను చేపల పెంపకం మరియు కౌజు పిట్టల పెంపకాన్ని మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టి పర్యవేక్షించాలని సూచించారు. తరువాత సుజాతనగర్ మండలంలోని నాయకులగూడెం గ్రామంలో కొర్రమీను చేపల యూనిట్‌ను నిర్వహిస్తున్న శ్రీమతి మండే స్రవంతిని కలెక్టర్ అభినందించారు. అక్కడే కూరగాయలు, కౌజు పిట్టల పెంపకం చేపడితే అదనపు ఆదాయం లభిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, సుజాతనగర్ యం.పి.డి.ఓ, యం.ఆర్.ఓ, లక్ష్మీదేవిపల్లి యం.పి.డి.ఓ, ఎపియం ఫాం, రెండు మండల ఎపియంలు, సిసిలు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలకు పాల్పడుతున్న 13 మంది వ్యక్తుల అరెస్టు

## – వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**

గత రెండు రోజుల క్రితం ఎన్‌సీఆర్‌పీ (నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్) ద్వారా జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు అందిన ఫిర్యాదుల మేరకు టేకులపల్లి పోలీసులు, జిల్లా సైబర్ క్రైం పోలీసులు సంయుక్తంగా ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఉన్న 13 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారని ఎస్పీ రోహిత్‌రాజు చెప్పారు. ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. టేకులపల్లి మీ సేవా కేంద్రాన్ని నడుపుతున్న బోడా శ్రీధర్ అనే వ్యక్తికి టెలీగ్రామ్ యాప్ ద్వారా పరిచయమైన సైబర్ నేరగాళ్లు ఇతరులకు నగదును బదిలీ చేస్తే కమీషన్ ఇస్తామని చెప్పడంతో ఇతనితో పాటు టేకులపల్లి మండలానికి చెందిన మరో 12 మంది చదువుకున్న యువకులు నకిలీ పత్రాలతో 60 కరెంట్ అకౌంట్ల తెరిచి ఇతరుల బ్యాంకు ఖాతాల్లోకి నగదును పంపిస్తూ కమీషన్లు పొందుతూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. గత ఆరు నెలలుగా మొత్తం రూ.8.5 కోట్ల లావాదేవీలు జరిగినట్లుగా గుర్తించడం జరిగింది. వీరి వద్ద నుంచి 12 సెల్ఫోన్లు, ఒక బ్యాంకు పాస్ బుక్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. దేశవ్యాప్తంగా వీరి బ్యాంకు ఖాతాలపై 108 ఫిర్యాదులు అందాయి. పట్టుబడిన వారిలో ఏ1గా బోడా శ్రీధర్, బోడా రాజేష్, బోడా రాజన్న, బానోత్ జగదీష్, తేజావత్ నరేష్, పి.పవన్‌కల్యాణ్, భూక్యా వీరన్న, జాటోత్ నరేష్, బోడా జంపన్న, బోడా రాజారాం, భూక్యా ప్రవీణ్, మాలోత్ ప్రవీణ్, ఉరిమళ్ల భరత్ కృష్ణ ఉన్నారు. పట్టుబడిన ఈ 13 మంది వ్యక్తులను జుడీషియల్ రిమాండ్ నిమిత్తం ఇల్లెందు కోర్టుకు తరలించడం జరిగింది. సైబర్ నేరగాళ్లను టేకులపల్లి పోలీసు అధికారులు టేకులపల్లి సీఐ సత్యనారాయణ, ఎస్సై రాజేందర్, సైబర్ క్రైం సీఐ జితేందర్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు వివిధ రకాలుగా అమాయకుల ఖాతాల నుంచి డబ్బులను కాజేయాలని చూస్తున్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా ఇలాంటి నేరాలకు ఎవరైనా పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా సైబర్ నేరానికి గురై నగదును కోల్పోతే వెంటనే 1930కి ఫిర్యాదు చేస్తే కోల్పోయిన నగదును తిరిగి పొందే అవకాశం ఉంటుందని చెప్పారు.

# గణేష్ మండపాలకు అనుమతులు తీసుకోవాలి

## నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు

## కారేపల్లి రూరల్ సీఐ తిరుపతిరెడ్డి

**కారేపల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త**

సింగరేణి మండలంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసే గణేష్ మండపాలకు నిర్వాహకులు తప్పనిసరిగా వివిధ శాఖల అనుమతులు తీసుకోవాలని తెలుపుతూ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు ఉంటాయని కారేపల్లి రూరల్ సిఐ తిరుపతి రెడ్డి ఎస్సై బైరు గోపి లు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి పోలీస్ స్టేషన్లో సోమవారం నిర్వాహక కమిటీ సభ్యులు ప్రజలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో. సి ఐ మాట్లాడుతూమండపాలకు కర్రలు, ఇనుప పైప్లు, రేకులను నాణ్యమైన వాటిని వినియోగించి పటిష్టంగా ఏర్పాటు తీసుకోవాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా గాలి, దుమారం వచ్చినప్పుడు మండపానికి ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. గణనాథుడి వద్ద దీపాలు వెలిగిస్తుండడాన్ని దృష్టిలో ఉంచుకొని దానికి దగ్గరలో అగ్నికి అంటుకునే స్వభావం కలిగిన వస్త్రాలు పూలదండలు, అలంకరణ సామగ్రి, పెట్రోల్, కిరోసిన్ లాంటి వాటిని ఉంచవద్దు అన్నారు. దీంతో పాటు విద్యుత్ తీగల ముందు మండపాలను ఏర్పాటు చేయరాదు. నిమజ్జనానికి తరలించే సమయంలో గణనాథుడిని వాహనంలోకి ఎక్కించే క్రమంలో ప్రమాదం జరిగే అవకాశం పొంచి ఉండే అవకాశం ఉందని అందుకే అన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యుత్ ప్రమాదాలపై ప్రధాన దృష్టి పెట్టాలని విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు. మండపాల నిర్వాహకులు ఎక్కువ మంది అధికారికంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకోకుండా స్తంభాలకు వైర్లను వేలాడదీస్తుంటారు. విద్యుత్ ప్రమాదాలు జరిగేందుకు ఇక్కడే అవకాశం ఉంటుందన్నారు. వినాయక చవితి ఉత్సవాలలో నిర్వాహకులు భక్తిరసమైన పాటలను మాత్రమే పెట్టాలి. అలాకాకుండా సినిమా పాటలు పెట్టి పవిత్రతను కోల్పోనియోద్దన్నారు.

# చితికిన బతుకులపై సింగరేణి ఆంక్షలు

**- పొమ్మనకుండా పొగపెడుతోంది**

**- రాజుపేట గ్రామ అభివృద్ధిపై కన్నెర్ర**

**- శాశ్వత మౌళిక సదుపాయాలకు మోకాలడ్డు**

పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, ఆగస్టు 25 ః







ఆ గ్రామం వైపు ప్రభుత్వం కన్నెత్తి చూడకూడదట.. గ్రామస్తులకు శాశ్వత మౌళికసదుపాయాలు ఉండకూడదట.. గ్రామాభివృద్ధి అనే పదాన్ని శాశ్వతంగా మర్చిపోవాలట సింగరేణి కాలరీస్ సంస్థ బాధిత గ్రామంగా రికార్డుల్లో ఉన్న ఆ గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం రాష్ట్ర, కేంద్రప్రభుత్వాల నుంచి ఎటువంటి నిధులు మంజూరైనా ఖర్చు చేయడానికి వీలు లేదంటూ అనధికారికంగా ఆదేశాలిస్తూ ఆ గ్రామంపై సింగరేణి దాష్టీకం ప్రదర్శిస్తుంది. ఐదు దశాబ్ధాలుగా చిన్నా, చితకా ఇళ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన సుమారు 250 కుటుంబాలు ఎలా జీవించాలో కూడా సింగరేణి సంస్థే శాసించడం మూలంగా కనీస మౌళిక వసతులకు కూడా ఆ ప్రాంత ప్రజలు నోచుకోవడం లేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట గ్రామం పట్టణ ప్రాంతంలోనే ఉన్నప్పటికీ నేటికీ సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులపాలవుతుంది. ఒకపక్క సింగరేణి సంస్థ మణుగూరుఓసీలో బొగ్గు ఉత్పత్తి కోసం జరుపుతున్న పేళుల్ల తీవ్రతతో తాము నివశిస్తున్న చిన్న చిన్న రేకులషెడ్లు, గోడలు బీటలువారడం, రేకులు బద్దలైపోవడంతో ఎండా, వానలతోనే జీవనం సాగిస్తున్నారు. ముఖ్యంగా రాజుపేటకు సమీపంలో సింగరేణి మణుగూరు మొట్టమొదటి భూగర్భగని పీకే-1, పీకే-2 గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరిగినన్నాళ్లు ప్రత్యక్షంగా పరోక్షంగా సింగరేణిపై ఆధారపడి జీవించిన ఆ కుటుంబాలు నేడు పీకే-2 భూగర్భగని ఓసీగా మారిన క్రమంలో రెండు దశాబ్ధాలుగా తీవ్రమైనటువంటి కాలుష్యకోరల్లోకి నెట్టివేయబడ్డాయి. దీనికి తోడు సమీప గోదావరి తీరం నుంచి ఇసుక రేవులకు అనుమతులు రావడంతో సింగరేణి రోడ్డుకు ఆనుకొని కొండ్రాజులగుట్ట దిగవన నిర్మించుకున్న రాజుపేట గ్రామం రోజువారీగా వందలాడి బొగ్గు, ఇసుక లారీల రణగొన ధ్వనులు, వాహనాల రాకపోకలమూలంగా ఇండ్లపై వెదజల్లుతున్న దుమ్మూ, ధూళితో సహజీవనం చేస్తున్నారు. పోటీపోటీలుగా లారీలు గ్రామం పైనుంచి బొగ్గు, ఇసుక రవాణా చేస్తున్న సందర్భంగా ఏక్షణం ఏలారీ అదుపుతప్పి తమ ఇండ్లపైకి దూసుకువస్తుందో అర్థంకాక బిక్కుబిక్కుమంటూ పగలురాత్రి తేడాలేకుండా జీవనం గడుపుతున్నారు. ఇంతటి దుర్భర దారిద్ర్యంలో బతుకులు వెల్లబుచ్చుతున్న రాజుపేట గ్రామంపై పదేపదే సింగరేణి సంస్థ ఆంక్షల పంజా విసరడం మూలంగా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఎవ్వరూ అటువైపు రాకపోవడంతో అభివృద్ధి అన్నది ఆగ్రామానికి అందని ద్రాక్షే అయిపోయింది. కూలిన రేకులు సరిచేసుకోవాలన్నా సింగరేణి సెక్యూరిటీ గార్డు అనుమతి తీసుకోవాల్సిందే. సింగరేణి సంస్థ ఈ గ్రామ అభివృద్ధిని అడ్డుకోవడం కోసమే ప్రత్యేకంగా ఎస్అండ్పీసీ సిబ్బందికి విధులు వేస్తూ అనుక్షణం గ్రామంచుట్టూ పహారా కాపిస్తుంది. భారీవర్షాలకు ఇండ్లలో నుంచి బయటికి రావాలంటే కాలుపెట్టే వీలులేని మురుగు కాల్వలు దాటడానికి మహిళలు చిన్న పిల్లలు పడరాని పాట్లు పడుతున్నా మున్సిపాలిటీ పిరికెడు మట్టి కూడా పోయకూడదంటూ సింగరేణి సంస్థ కఠిన ఆంక్షలను జారీచేస్తుంది. రాజుపేట గ్రామంలో చీమచిటుక్కుమనాలన్నా తమ అనుమతి కావాల్సిందేనని, తాత్కాలిక మరమ్మత్తులు తప్ప శాశ్వత పనులంటూ ఇక్కడ ఏవీ జరగకూడదని మౌకిక ఆదేశాలిస్తూ మున్సిపాలిటీని కట్టడం చేయడంతో ఇటీవల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్వయంగా సింగరేణి రెండు లారీల గ్రావెల్తో మురుగుకాల్వలు, నీరు నిలిచిన చోట మట్టిపోసి చేతులు దులుపుకుంది. మణుగూరుఓసీ ప్రభావిత గ్రామంగా 2007 నుంచి గుర్తించబడ్డ రాజుపేట గ్రామాన్ని అక్కడి నుంచి తరలించాలని గ్రామస్తులు అనేక పర్యాయాలు ప్రభుత్వ అధికారులకు, కలెక్టర్లకు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకునే నాధుడులేకపోయాడు. పొమ్మనకుండా పొగబెడుతున్నట్లు రోజురోజుకు బ్లాస్టింగ్ తీవ్రత అధికమవడంతో పాటు 1, 2 ఇసుక ర్యాంపుల స్థానంలో 4, 5ఇసుక ర్యాంపులు పెరగడం రోజువారీగా రాజుపేట గ్రామంపై నుంచి తిరుగుతున్న లారీల సంఖ్య మరింతగా పెరగడంతో ఇంట్లో నుంచి రోడ్డుపైకి రావాలంటేనే ప్రాణాలు అరచేతపట్టుకుంటే తప్ప బయటికి వెళ్లలేని స్థితిలో గ్రామం వణికిపోతుంది. ఇంత తీవ్రమైనటువంటి పరిస్థితుల్లో పూర్తిగా చితికిపోయిన తమ బతుకులపై సింగరేణి ఆడుతున్న వింత నాటకానికి ముగింపు పలకాలని గ్రామాన్ని దత్తత గ్రామంగా కానీ లేదా సింగరేణి ప్రభావిత గ్రామం కావడంతో ప్రత్యామ్నాయ పునరావాసం ఏర్పాటుచేస్తామని కానీ ప్రకటించాల్సి ఉండగా నోరు తెరవకుండానే తమ నోళ్లలో మట్టి కొడుతున్న సింగరేణిపై అతిత్వరలో గట్టి ఉద్యమం చేయకతప్పదని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# అసమర్థ పాలన వల్లే యూరియా కొరత

**- బీఆర్ఎస్పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు25 ః





యూరియా కొరతకు పూర్తికారణం కాంగ్రెస్ప్రభుత్వ అసమర్థ పాలనే అని బీఆర్ఎస్పార్టీ మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలంలోని అగ్రికల్చర్ ఆఫీసు వద్ద బీఆర్ఎస్పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో యూరియా కొరత వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికే పంటలు ఎండిపోతున్నాయని, అయినా కాంగ్రెస్ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా రైతు సమస్యలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ప్రభుత్వం రైతులకు యూరియా కొరత సమస్యను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ అధ్యక్షులు కుంటా లక్ష్మణ్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ముద్దంగుల కృష్ణ, జావిద్ పాష, మేకల రవి, మడి వీరన్నబాబు, అక్కి నర్సింహారావు, వేర్పుల సురేష్, బర్ల సురేష్, దాసరి వెంకన్న, సకిని బాబూరావు, మూసా, బోశెట్టి రవి, గుర్రం సృజన్, జక్కం రంజిత్కుమార్, పద్దం శ్రీనివాస్, రేగులగడ్డ సుజాత, మడి స్వరూప, మేకల సుప్రియ, కర్నె సుహాసిని, మేకల జోష్నా, తదితరులు పాల్గొన్నారు.

# మండపాల నిర్వాహకులకు భద్రతపై అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు25 ః



మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రైవేటు ఎలక్ట్రీషియన్లకు భద్రతపై విద్యుత్శాఖ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా భద్రతా అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. ముఖ్యంగా విద్యుత్ లైన్ల కింద, ట్రాన్స్ఫార్మర్ల సమీపంలో గణేష్ మండపాల నిర్మాణాలు చేపట్టవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు విద్యుత్శాఖ ఉమారావు, మండలపాల నిర్వాహకులు ఎలక్ట్రీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్ను జయప్రదం చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు25 ః



సింగరేణి కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలపై వచ్చేనెల 7వ తేదీన నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు ఎస్డీ నాసర్పాషా కోరారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియాలోని బంగ్లాస్ కాలనీ, పేకేఓసీ -2, పీవీకాలనీ, ఎస్టీపీ ప్లాంటు, పార్కు వద్ద కాంట్రాక్టు కార్మికులతో సమావేశాలు నిర్వహించారు. సమస్యల పరిష్కారంలో కేంద్రరాష్ట్రప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, సమస్యల పరిష్కారం కోసం ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మిడిదొడ్ల నాగేశ్వరరావు, ఆంగోత్ మంగీలాల్, పెనుగొండ నాగార్జున, సాదనపల్లి రవి, నాగమణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు25 ః

మణుగూరు పట్టణంలోని ప్రధానరహదారిపై సెంట్రల్ లైటింగ్ లేకపోవడం వలన పూర్తి అంధకారం ఉంటుందని తక్షణమే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేయాలని మణుగూరు మండల రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు కోరారు. సోమవారం మణుగూరు పట్టణంలో వారు విలేకరులతో మాట్లాడారు. మణుగూరు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యధోరణిపై వారు మండిపడ్డారు. రాత్రివేళల్లో పట్టణంలో చోరీలు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, రోడ్లన్నీ చిమ్మచీకట్లతో నిండిపోతున్నాయని అన్నారు. ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడంలేదని, వెంటనే లైటింగ్ ఏర్పాటుచేయకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షురాలు పూనెం సరోజా, మహిళా సీనియర్ నాయకురాలు ఎండీ షబాన, కోరి శ్యామల, సౌజన్య, రేణుక, రమణలు పాల్గొన్నారు.



## మండలస్థాయి శిక్షణా తరగతులు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు25 ః

మణుగూరు మండలంలో నవభారత్ సాక్షరతా కార్యక్రమంలో భాగంగా ఉల్లాస్ మండలస్థాయి శిక్షణా తరగతులను సోమవారం ఎంఈవో స్వర్ణజ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా 14పంచాయతీల్లోని ఉపాధ్యాయులు, గ్రామధీపికలకు అవగాహన కల్పించారు. చదువకుందాం రండి, చదువునేర్పుదాం పదండి అనేక కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీవో టి.శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో



పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అశోక్‌నగర్‌లో హెల్త్‌క్యాంప్

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు25 ః

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో గల పీఎంహెచ్ బాయ్స్ హాస్టల్ నందు హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంప్‌లో భాగంగా విద్యార్థులకు ఫీవర్, మలేరియా, డెంగ్యూ వంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ నిషాంత్‌రావు వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కొరతపై గళమెత్తిన బీఆర్ఎస్ నేతలు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 25 – ప్రభాతవార్త:



రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతను తగ్గించాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనలతో సోమవారం కొత్తగూడెం రైతు వేదిక ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బైఠాయించి నిరసన తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి కరుణామయి, ఏఈఓ




అనూషలకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులకు యూరియా పంపిణీ చేయలేని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు బుద్ధి చెప్పాలన్నారు. వ్యవసాయ సీజన్లో యూరియా పంపిణీ చేయకుండా రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. చెప్పులను లైన్లో పెట్టి రైతులు రాత్రింబవళ్ల సొసైటీ కేంద్రాల ఎదుట పడికాపులు కాస్తున్నారని మండిపడ్డారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ.. కాలం వెళ్ళదీస్తున్నారని మండిపడ్డారు. వెంటనే రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, కౌన్సిలర్లు ప్రసాద్, తొగర్ రాజశేఖర్,రామిళ్ల మధు,సూరిబాబు, మొయినుద్దీన్ , అన్వర్,గోబ్రియా,పూర్ణచందర్,అశోక్ రైతులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులందరికీ హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలి

**- ఏబీకేఎంఎస్ కార్యదర్శి మాధవ నాయక్**

కొత్తగూడెం, ఆగస్టు 25 – ప్రభాతవార్త:





కాంట్రాక్టు కార్మికులందరికీ హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్టు మజ్దూర్ సంఘ్‌దేశవ్యాప్త ఉద్యమ కార్యాచరణలో భాగంగా సోమవారం రైటర్‌బస్తీ సివిల్ ఆఫీసు వద్ద సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్టు కార్మికుల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏబికేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ముఖ్య సంఘటన కార్యదర్శి టీ.ఎస్. పవన్‌కుమార్, కాంట్రాక్టు మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.సభలో ఏబికేఎంఎస్ జాతీయ కార్యదర్శి పి. మాధవ నాయక్ మాట్లాడుతూ... సింగరేణి కాంట్రాక్టు కార్మికులు తీవ్ర శ్రమదోపిడీకి గురవుతున్నారని, గత 12 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము కనీస వేతన చట్టాలు సవరించకపోవడం వల్ల రోజుకు కేవలం రూ.580 మాత్రమే చెల్లించి కార్మికులను దోపిడీ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ వేతనాల కారణంగా కాంట్రాక్టు కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.కోల్ ఇండియాలో అమలవుతున్నట్లే, సింగరేణిలో కూడా హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదనంగా, రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన సవరణ చట్టాన్ని సవరించి ప్రతి కాంట్రాక్టు కార్మికుడికి నెలకు కనీసం రూ.25,000 కంటే తక్కువ కాకుండా వేతనం ఇవ్వాలని కోరారు. జీతాల పెంపును ఆలస్యం లేకుండా వెంటనే అమలు చేయాలని బీఎంఎస్ డిమాండ్ చేస్తోందని వివరించారు. కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా బోనస్ మరియు పి ఎల్ ఆర్ బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.గత సంవత్సరం పిఎల్ఆర్ బోనస్ అమలులో జాతీయ బీఎంఎస్ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి కృషి వలన దేశవ్యాప్తంగా బొగ్గు గని కాంట్రాక్టు కార్మికులకు లాభం చేకూరిందని ఆయన గుర్తు చేశారు.కాంట్రాక్టు కార్మికులు మరియు వారి కుటుంబాల కోసం మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని, అందుకు ఈఎస్ఐ ఆసుపత్రి సేవలు వెంటనే అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, కార్మికులకు కనీస వార్షిక సెలవులు అమలు చేయాలని, అలాగే కాంట్రాక్టు కార్మికులకు క్వార్టర్స్ సదుపాయం కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు.చాలా ఏళ్లుగా అన్యాయాలకు గురవుతున్న కాంట్రాక్టు కార్మికుల వెన్నంటి ఎల్లప్పుడూ బీఎంఎస్ నిలుస్తుందని, కాంట్రాక్టు కార్మికుల హక్కులపై ఎవరైనా దాడి చేస్తే బీఎంఎస్ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా, దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా సెప్టెంబర్ 12 హెడ్ ఆఫీస్ ముందు జరగబోయే మహాధర్నా కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులంతా ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మెడికల్ కాలేజీకి మృతదేహం దానంచేసిన కుటుంబ సభ్యులు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 25 – ప్రభాతవార్త:



వామపక్ష భావాలు కలిగిన సామాజిక కార్యకర్త నామా వెంకటేశ్వరరావు తన మృతదేహాన్ని కొత్తగూడెం మెడికల్ కాలేజీకి దానం చేశారు. విద్యార్థుల వైద్య అభ్యాసానికి, శరీర నిర్మాణంపై లోతైన అధ్యయనానికి ఇది ఉపయోగపడనుంది.ఈ కార్యక్రమంలో జి.వి.రావు, రాణి గారు పాల్గొన్నారు. దేహదానం ద్వారా సమాజానికి శాశ్వతమైన సేవ చేయవచ్చని, మానవతా విలువలను మరణానంతరం కూడా కొనసాగించవచ్చని వారు పేర్కొన్నారు.వైద్యవిద్య అభివృద్ధికి దేహదానం ఎంతో అవసరమని వైద్యవర్గాలు అభిప్రాయపడ్డాయి. నామా వెంకటేశ్వరరావు నిర్ణయం యువ వైద్యులకు ఆదర్శంగా నిలుస్తుందని భావిస్తున్నారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన డీఎస్పీ

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 25 – ప్రభాతవార్త:




ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపీణీకార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెంలోని వనవాసీ కళ్యాణ పరిషత్ సేవాలాల్ మహరాజ్ విద్యార్థికి, శ్రీసత్యసాయి సమాజ సేవా ట్రస్ట్ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందిచడం జరిగింది.ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథి గా కొత్తగూడెం డీస్పీ అబ్దుల్ రహమాన్, 1 టౌన్ సిఐ కరుణాకర్‌లు పాల్గొని బ్యాగులను అందజేశారు. ఫ్రెండ్స్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ శ్రీకాంత్ లడ్డు, టీం మెంబెర్స్, శివ, ఉదయ్, సుధీర్ బాబు, సత్యసాయి, కౌశిక్, ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## బీసీ డెవలప్‌మెంట్ అధికారిగా విజయలక్ష్మీ



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 25 – ప్రభాతవార్త:

జిల్లా బీసీ డెవలప్‌మెంట్ అదికారిణిగా పి. విజయలక్ష్మీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఐడీవోసీలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## సూరీమేని జనార్ధన్ అకాల మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 25 – ప్రభాతవార్త:

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 19వ డివిజన్లోని వన్నందాస్‌గడ్డ శాఖ వన్ కార్యదర్శి సూరీమేని జనార్ధన్ అకాల మరణం సిపి ఐ పార్టీకి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. బ్రెయిన్ డెడ్ తో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వనందాస్ గడ్డ శాఖా కార్యదర్శి, ఆటో వర్కర్స్ యూనియన్ పట్టణ నాయకులు సూరీమేని జనార్ధన్ మరణ వార్త తెలుసుకున్న సాబీర్ పాష ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఉన్నందాస్ గడ్డ ప్రాంతం అలాగే సిపిఐ పార్టీకి ఆయన మరణం తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల సంతాపాన్ని వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య ,జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు , బుక్య శ్రీనివాస్



మునిగడప పద్మ, రామవరం బ్రాంచ్ కార్యదర్శి మరి గోపి, నాయకులు తుమ్మల శ్రీనివాస్, మండల రాజు, గుత్తుల శ్రీనివాస్, కమల్ సీనియర్ నాయకులు గంటాడు కోటేశ్వరరావు, బయన్న ఈశ్వరయ్య, అజ్మత్ పాషా, ఉన్నందాస్ గడ్డ శాఖ టు కార్యదర్శి ఎస్కె జలీల్, నాయకులు తోగరు నరేంద్ర కుమార్, బానోతు చందర్, గుగులోతు శంకర్ ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఖయ్యూం బానోత్ శ్రీనివాస్, దాట్ల శ్రావణ్, మహిళా నాయకురాలు మునిగడప పద్మ, కరిష్మా రత్నకుమారి, మహబూబి,షాహిన్, విజయలక్ష్మి ,భాగ్య, మార్తమ్మ ,క్రైసర తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 6వ తేదీన గూడెంలో గణేష్ నిమజ్జనం ఉత్సవంపై సమావేశం

**- వివరాలు వెల్లడించిన ఉత్సవ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్**

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 25 – ప్రభాతవార్త:

ప్రతి ఏడాది నిర్వహించే వినాయక ఉత్సవాలు ఈనెల 27వ తేదీన ప్రారంభమై వచ్చేనెల 6వ తేదీన నిమజ్జన ఉత్సవంతో ముగుస్తాయని గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని భజన మందిరం సమీపంలో ఉన్న వివేకానంద హై స్కూల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ తరువాత ఆ స్థాయిలో ఒక్క కొత్తగూడెంలో మాత్రమే గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని, 50 ఏళ్లుగా అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరుగుతున్నాయని ఈ ఏడాది కూడా ఆ స్థాయిలోనే నిర్వహించేందుకు కమిటీ నిర్ణయించిందని వివరించారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడం హర్షించదగిన పరిణామంగా అభివర్ణించారు. అదేవిధంగా పోలీస్ శాఖ కూడా మానవతాదృక్పథంతో వ్యవహరించి మైక్ పెర్మిషన్ కు సంబంధించిన రూ 1500 అనుమతులను ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని, విచ్చలవిడిగా కనెక్షన్లు ఇవ్వకుండా మండపాల నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు, స్థానికులకు, వాహనదారులకు ఎటువంటి




అసౌకర్యం కలగకుండా మండపాలు నిర్మించుకోవాలని, విజ్ఞప్తి చేశారు. గణేష్ నిమజ్జనం రోజున విగ్రహాలతో క్రమశిక్షణగా ప్రకాశం స్టేడియం కు సాయంత్రం 4 గం.లకు చేరుకొని అక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం శోభాయాత్రగా సూపర్ బజార్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన స్వాగత వేదిక వద్దకు చేరుకోవాలని చెప్పారు. పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ మద్యం, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ యువత భక్తి భావంతో ఈ కార్యక్రమం నిర్వహించాలని ఈ కార్యక్రమంలో పేర్కొన్నారు. గణేష్ మండపాలకు బ్యానర్లు, జెండాలు, పూజా ద్రవ్యాలు ఉచితంగా పంపిణీ చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కొదమ సింహం పాండురంగాచార్యులు, పరివేల సాంబశివరావు, విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ ప్రధాన కార్యదర్శి గడదేశి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దారా రమేష్, ఉపాధ్యక్షులు మెరుగు చింటేశ్వరరావు, కోశాధికారి వందనపు శ్రీధర్, ప్రచార కార్యదర్శి గుమలాపురం సత్యనారాయణ, కొల్లు పద్మ, సాగర్, సందీప్, పులిగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల బంద్‌కు సిద్ధమైన రేషన్ డీలర్లు

**- వచ్చేనెల 5న రాష్ట్ర వ్యాప్త రేషన్ షాపుల బంద్**

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 25 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఊకే శేఖర్ రావు ఆధ్వర్యంలో వచ్చేనెల 5న రాష్ట్ర వ్యాప్త రేషన్ డీలర్ల సమ్మె, గౌరవ వేతనం , కమిషన్ పెంపు కొరకు సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కి రేషన్ డీలర్ల వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డీలర్ల కొరకు మానిఫెస్టో లో పెట్టిన 5000 రూపాయల గౌరవ వేతనం, రూ.300 కమీషన్ పెంపును వెంటనే ప్రకటించాలని కోరారు. రేషన్ షాపులను మినీ సూపర్ మార్కెట్లుగా గుర్తించి మరిన్ని నిత్యావసర సరుకులను పేద ప్రజలకు అందుబాటులోకి తేవాలని, దుమ్ము, ధూళితో తరుచూ అనారోగ్యం పాలవుతున్న రేషన్ డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు జారీ చేయాలని, బియ్యం దిగుమతి చార్జీలను ప్రభుత్వమే భరించాలని, రేషన్ డీలర్ చనిపోతే రేషన్ డీలర్ కుటుంబానికి దహన సంస్కారాలకు రూ.30000 చెల్లించాలని, గత 10 సంవత్సరాలుగా



పేరుకుపోయిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలని, గోదాముల నుండి భారీ ఆన్లైన్ వెయింగ్ కాంటాల(లారీని తూకం వేసే విధంగా)ద్వారా రేషన్ షాపులకు సరుకుల పంపిణీ జరిగేలా గోదాం ప్రాంగణంలో శాశ్వత ప్రతిపదికన వేబ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వుకే శేఖర్ రావు , జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరం ముత్తయ్య , జిల్లా కోశాధికారి బానోత్ బాలు, గౌరవ సలహాదారుడు జి హేమచందర్ , టేకులపల్లి మండల అధ్యక్షులు అంగోత్ సంతులాల్ , జిల్లా ప్రచార కార్యదర్శి వెంకటేష్ , జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్ భాగ్యమ్మ , డీలర్లు పి రాణి , కే పద్మ, అనంతరాములు, ఎస్ రాణి, వెంకటేశ్వర్లు, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ బస్టాండ్‌లో వరదనీటి సమస్యను పరిష్కరించాలి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 25 – ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణంలోని బస్టాండ్ లో చేరుతున్న వరదనీటి సమస్య పరిష్కారం, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల నుంచి విముక్తి కోసం ఇండియన్ స్కాట్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్ కోరారు. సోమవారం ఐడీవోసీలో అదనపు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ప్రముఖ పట్టణంగా నిత్యం వేలాదిమంది ప్రయాణించే, జాతీయ రహదారి పక్కన ఉన్న పాల్వంచ బస్టాండ్ పరిస్థితి అధ్వానంగా మారింది. వర్షం కురిస్తే చాలు వరద నీరంతా బస్టాండు ప్రాంగణంలో చేరుతోంది. బస్టాండ్ నుంచి బయటకు వచ్చే దారి పూర్తిగా వరద నీటితో నిండి ప్రయాణికులకు, పాదాచారులకు వాహనదారులకు తీవ్ర



ఇబ్బందిగా మారింది. ఈ సమస్య చాలా జటిలంగా ఉంది. వర్షం వరద నీరు బయటకు పోకుండా బస్టాండ్ ప్రాంగణంలోనే నిలువ ఉండి, వరద నీరు బయటకు పోయే మార్గం మూసివేయడం వల్ల ఇబ్బందికరంగా మారింది. దయచేసి ఇది సామూహిక ప్రజా సమస్యగా పరిగణించి ఈ సమస్యను పరిష్కరించగలరని అభ్యర్థిస్తున్నాను.

## క్వార్టర్ల కోసం కౌన్సిలింగ్

రుద్రంపూర్, ఆగస్టు 25 – ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియాలోని ఎస్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్‌ను సోమవారం నిర్వహించడం జరిగింది. క్వార్టర్స్ కౌన్సిలింగ్‌కు 41 మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకోగా వారి యొక్క అర్హత, కేటగిరి, పదవిని బట్టి పూర్తి పారదర్శకతతో వారికి క్వార్టర్స్ కౌన్సిలింగ్‌ను నిర్వహించి వారికి క్వార్టర్స్‌ను కేటాయించటం జరిగింది. 41 దరఖాస్తులకు గాను 11 మంది వారి అర్హతకు తగిన క్వార్టర్స్ ను తీసుకోగా, 01 మంది కౌన్సిలింగ్ కి హాజరై క్వార్టర్స్ తీసుకోలేదు, 29 మంది కౌన్సిలింగ్ కు హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఏరియా ఏ.ఐ.టి.యు.సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డివైపిఎం జి. హరీష్, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, క్వార్టర్స్ కౌన్సిలింగ్‌కు హాజరైన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- జీఎంకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు**

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 25 – ప్రభాతవార్త:



మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కార్మికుల వారసులకు త్వరగా ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్‌కొత్తగూడెం ఏరియా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జీఎం షాలెంరాజు నీ కలిసి పలు కార్మిక సమస్యల పై మెమొరాండం ఇచ్చారు, ముఖ్యంగా మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కార్మికుల వారసులకు సుమారు 42మందికి మెడికల్ ఎగ్జామినేషన్ పూర్తి అయి 5 నెలలు గడుస్తున్న వారి వారసులకు ఇంకా నియామక ప్రక్రియను పూర్తి చెయ్యలేదు అని అన్నారు. దాని వల్ల 42 కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు అదేవిధంగా వారు ఉద్యోగాల ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్నారని వారికి వీలైనంత త్వరగా ఉద్యోగ నియామక పత్రాలను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, సహాయ కార్యదర్శి గట్టయ్య,సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్, సివిల్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ,జీఎం కార్యాలయం పిట్ కార్యదర్శి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక ఆధార్ కేంద్రం

*కల్లూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త*

కల్లూరు లోని మండల వనరుల కేంద్రంలో విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక ఆధార్ కేంద్రం ప్రారంభించినట్లు మండల విద్యాశాఖ అధికారి నివేదిత తెలిపారు. ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు ఆధార్ కార్డు లేని విద్యార్థిని విద్యార్థులకు కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యాలయంలో ప్రత్యేక ఆధార్ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆధార్ లేని వారు తప్పనిసరిగా ఈనెల చివరిలోపులో ఆధార్ కేంద్రంలో గుర్తింపును పొందుకోవాలని కోరారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు 141 మంది విద్యార్థులు ఆధార్ లేనివారు ఉన్నారని వారి కోసం ఈ ప్రత్యేక కేంద్రాన్ని ఈనెల చివరి వరకు కొనసాగిస్తున్నట్లు ఎంఈఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సఫి ,కీర్తి ,ఆధార్ కేంద్రం ఇన్చార్జి నిర్వాహకులు రామారావు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొంటున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ తెలిపారు

## ఉల్లాస్‌పై శిక్షణ కార్యక్రమం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



కేంద్ర రాష్ట ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న నవ భారత్ సక్షరత కార్యక్రమం ఉల్లాస్‌పై శిక్షణ కార్యక్రమం నర్సపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం జరిగింది. మండలంలోని 37 గ్రామపంచాయతీలకు సంబంధించిన వివో, ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ స్థాయిలో ఎన్నికోబడిన వాలెంటీయర్ టీచర్ నిరక్షరాసులకు విద్యను అభ్యసించే వారిని 3 నెలల కాల వ్యవధిలో అక్షరాసులగా మార్చాలని, అక్షరాస్యత సంధించిన వారికి, పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణులకు సర్టిఫికెట్లు అందజేయనున్నారు. మధ్యలో చదువు మనివేసిన పదవ తరగతిలోపు విద్యార్థులను ప్రోత్సాహించి ఓపెన్ టెన్త్ ద్వారా పరీక్షలు రాయించడం, ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్మీడియట్ చేయించడం, తద్వారా పూర్తి స్థాయిలో అక్షరాస్యత సంధించడం ఉల్లాస్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్ని శిక్షణలో తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంపీడీవో వివేక్ రాం, ఎంఈవో సున్నం సమ్మయ్య, ఏపీవో జగదీష్, నర్సపురం హెచ్‌ఎం బెక్కంటి శ్రీనివాస్‌రావు, ఆర్కేలు మోహన్‌కుమార్, శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## ములకనపల్లి గ్రామంలో సమస్యలు పరిష్కరించాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



దుమ్ముగూడెం మండలం ఛత్తీస్‌గఢ్ సరిహద్దు గ్రామమైన ములకనపల్లి గ్రామంలో నెలకొని ఉన్న ప్రజ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ములకనపల్లి గ్రామాన్ని సందర్శించి, సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ములకనపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 2లో సుమారు 50 మంది రైతులకు పట్టాలు రాలేదని, ఈ సమస్యని అధికారులు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గ్రామానికి మిషన్ భగీరథ ద్వారా పూర్తి స్థాయిలో పైప్‌లైన్ నిర్వహించి త్రాగునీరు అందించాలన్నారు. సోయం వీర్రాజు, పాయం హరిబాబు, ప్రవీణ్, బాబురావు, లక్ష్మయ్య, దుర్గరావు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరత తీర్చాలి

**-బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



దుమ్ముగూడెం మండలంలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరతను నివారించాలని, రైతులకు పూర్తిస్థాయిలో యూరియాను అందించాలని బీఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాలతో, దుమ్ముగూడెం వ్యవసాయ అధికారి నవీన్ కుమార్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని నర్సపురం రైతు వేదిక వద్ద సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను గాలికి వదిలేసిందని, యూరియా అందక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో యూరియా కొరత అనేది రైతులకు తెలియదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కన్వీనర్ కనికి రాముడు, కల్వ పూర్ణయ్య, కొత్త మల్లేశ్వరావు, తునికి కామేశ్వరావు, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం ఫోటోగ్రాఫర్ టీంకు ద్వితీయ బహుమతి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి ఫోటో గ్రాఫర్లు సంఘం ఆధ్వర్యంలో దమ్మపేటలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో దుమ్ముగూడెం మండలానికి చెందిన ఫోటోగ్రాఫర్ యూనియన్ టీం మూడవ బహుమతిని స్వాధిన పరుచుకుంది. దమ్మపేట మండలం పెద్దగొల్లగూడెం గ్రామంలో జరుగుతున్న ఫోటోగ్రాఫర్ల క్రికెట్ టోర్నమెంట్ తృతీయ బహుమతి కోసం సోమవారం సింగరేణి ఫోటోగ్రాఫర్ యూనియన్‌తో దుమ్ముగూడెం ఫోటోగ్రాఫర్ యూనియన్ జట్టు తలబడ్డాయి. దుమ్ముగూడెం ఫోటోగ్రాఫర్ నిర్ణీత 8 ఓవర్లలో 57 పరుగులు చేయగా, తర్వత బ్యాటింగ్‌కి దిగిన సింగరేణి టీం 8 ఓవర్లలో కేవలం 45 పరుగుల చేసింది. 12 పరుగులతో దుమ్ముగూడెం ఫోటోగ్రాఫర్ యూనియన్ టీం విజయం సాధించి, తృతీయ బహుమతిగా రూ.10వేల నగదు, షీల్డ్‌ను ఆ టీం సభ్యులు అందుకున్నారు.

## కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాలను తరలిస్తే ఆందోళన తప్పదు

**- గిరిజన విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం తగదు**

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్**

**- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కి వినతి**

**కల్లూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త**

కల్లూరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ను సత్తుపల్లి కి తరలింపు విరమించుకోకపోతే ఆందోళన తప్పదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కల్లూరు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ కల్లూరు డివిజన్ కేంద్రంలోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో సుమారుగా వందమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, విద్యా సంవత్సరం ప్రారంభమైన అప్పటి నుంచి ఆశ్రమ పాఠశాలలో తరచుగా ఇప్పటికి మూడుసార్లు ఫుడ్ పాయిజన్ అవడం బాధాకరమన్నారు. విద్యార్థుల పట్ల ఆశ్రమం పాఠశాల వార్డెన్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి పర్యవేక్షణ లోపంతోనే ఇలాంటి ఘటనలు మరలా పునరావతం అవుతున్నాయన్నారు. ఐటీడీఏ పిఓ ఐదు రోజుల క్రితం ఆశ్రమం పాఠశాలను సందర్శించి ఆశ్రమ పాఠశాల మరమ్మత్తుల కోసం సుమారుగా పది లక్షల రూపాయలు మంజూరు చేస్తున్న అని చెప్పి ఇప్పుడు రెండు రోజులు క్రితం ఖమ్మం జిల్లా గిరిజన డిప్యూటీ డైరెక్టర్ కల్లూరు ఆశ్రమ పాఠశాలను సత్తుపల్లికి తరలించాలని ఆదేశాలు ఇచ్చారు. కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గల కారణాలను సమీక్షించకుండా కల్లూరు డివిజన్ కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను సత్తుపల్లి కి తరలించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు కల్లూరు లోనే గిరిజన ఆశ్రమ పాఠశాలను కొనసాగించాలని ఆయన అన్నారు సత్తుపల్లికి తరలించాలని ఆలోచనలను విరమించుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, ఏఐఎస్ఎఫ్ కల్లూరు డివిజన్ సమితి నాయకులు వేము సందేశ్, క్రాంతి, తనీష్ ,ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు అవంతిక శశికళ నందిని రచిత రేణుక తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో యూరియా అందించాలి

**బూర్గం పహాడ్ ఆగస్టు 26, ప్రభాతవార్త:**



రైతులకు సకాలంలో యూరియా అందించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎంఎల్ రేగా కాంతారావు ఆదేశాల మేరకు బూర్గంపాడు బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్ శంకర్కు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న తీవ్ర యూరియా అందాక వేసిన పంటలు దెబ్బ తింటున్నాయని, రైతులు పక్షపాతిగా చెప్పుకునే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు తీరనున్న యూరియా కష్టాలు

**బూర్గంపహాడ్, ఆగస్టు 26, ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో సొసైటీ కార్యాలయంలో 225 బస్తాల యూరియాను వ్యవసాయ శాఖ ఏడి తాతారావు సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు వైస్ చైర్మన్ ఆవుల నాగిరెడ్డి లచే ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ అవసరమైనంత మేర యూరియా అందించేందుకు ప్రభుత్వంగా ప్రభుత్వం సిద్ధంగా ఉందని. యూరియా అందని రైతులు అధైర్య పడవద్దని ప్రతి రైతుకు అందించిన స్లిప్పుల ప్రకారం యూరియా సరఫరా చేయబడుతుందని అన్నారు. రైతుకు ఉన్న పొలాన్ని బట్టి ఈ యూరియా సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కుందురు పెద్దిరెడ్డి, ఏఈఓ శృతి, సొసైటీ సీఈవో ప్రసాద్, తిరుపతి రెడ్డి లతోపాటు రైతులు పాల్గొన్నారు.

## యూరియా కొరత నివారణ చర్యలు చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలి

**- సీపీఐ రైతు సంఘం డిమాండ్**

**పెనుబల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త:**



మండల వ్యాప్తంగా వరితో పాటు పత్తి, మిరప వంటి మెట్ట పైరులు సాగవుతున్నాయని, కానీ రైతాంగానికి యూరియా కొరత తీవ్రం గా వేధిస్తున్నదని తక్షణం యూరియా కొరత తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భం గా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మినేని సుధాకర్ మాట్లాడుతూ యూరియా రైతాంగ అవసరాల కోసం కాకుండా వాణిజ్య ఇతర అవసరాలకు వాడుతున్నారని, ప్రైవేట్ వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని విమర్శించారు.తక్షణం మండల రైతులకు సరిపడా యూరియా ను దిగుమతి చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సరియం నాగేశ్వరరావు, సిపిఐ మండల నాయకులు పొదిల భాస్కర్, చిల్లిముంత మధు, పి ఏ సి ఎస్ డైరెక్టర్ పద్దం జోగయ్య, వట్టం శ్రీను, గుంజా వెంకటేశ్వరావు,గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి..

**- రేషన్ డీలర్ల సంఘం డిమాండ్**

పెనుబల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:



పెనుబల్లి మండలంలో రేషన్ డీలర్లు వారికి రావాల్సిన ఐదు నెలల కమీషన్ తో పాటు ఇతర సమస్యలపై సోమవారం పెనుబల్లి మండల తహశీల్దార్ నారాయణమూర్తిని రేషన్ డీలర్లు కమీషన్ రాష్ట్ర ప్రభత్వం ఇచ్చే కమిషన్ విడివిడిగా వేస్తున్నారని దీనివల్ల డీలర్లు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం ఐదు నెలల కమీషన్ వెంటనే డీలర్లకు వేయాలని, వేసి డీలర్ల బాధను అర్థం చేసుకొని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల కమిషన్లు విడివిడిగా కాకుండా కలిపి వేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ముష్టికుంట్ల గ్రామంలోని వివిధ సమస్యలపై గ్రామపంచాయతీ కార్యదర్శి మెమోరాండం అందించిన సిపిఎం

బోనకల్, ప్రభాతవార్త:



మండలంలోని ముష్టికుంట గ్రామపంచాయతీ కార్యదర్శికి వివిధ సమస్యలపై మెమోరాండం జరిగింది. సిపిఎం పార్టీ నాయకత్వన ఇటీవల కురిసిన వరసాలకు బీసీ కాలనీలో రోడ్లన్నీ అధ్వానంగా తయారై ఏనాడో తీసిన సైడు కాలువలలో సిల్టు పేరుకుపోయి ఉన్నాయి కరెంట్ లైట్లు వెలగడం లేదు.ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన అందర్నీ గుర్తించి ఇవ్వాలని గ్రామంలో మలేరియా డెంగ్యూ ఫీవర్ వచ్చినది. అయినా బ్లీచింగ్ చల్లాలేదని.టవర్ బజార్లో నీళ్ల రాక ప్రజల ఇబ్బందులు పడుతున్నా. గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని.పంచాయతీ కార్యదర్శిని కోరారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మధిర డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ బంధం రాజ్యం పార్టీ మండల కమిటీ సభ్యులు కొరివి కందికొండ శ్రీను అప్పారావు గ్రామ కమిటీ సభ్యులు వీరబాబు నజీర్ ఎస్.కె హసన్ కోటేశ్వరరావు భద్రాచలం పిల్లలు నాగేశ్వరావు మోదుగుల శ్రీను బోయినపల్లి గురవయ్య చింతాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## యూరియా సరఫరా పెంచి కొరత నివారించాలి: కొండవర్తి

చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 25:



కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరా పెంచి రాష్ట్రంలోని కొరతని నివారించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐకేఎస్ చింతకాని మండల కమిటీ ఆధ్వర్యంలో యూరియా కొరతపై తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కొండవర్తి గోవిందరావు మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభ మవడంతో వర్షాలు కూడా సమృద్ధిగా కురవడంతో రైతులు యూరియా వాడకం విరివిగా పెరిగిందని యూరియా వాడకాన్ని తగ్గించాలని కోరుతూ ప్రధాని మోడీ కేవలం ఒక పత్రిక ప్రకటన విడుదల చేసి రైతులకు అవగాహన కల్పించకుండా రాష్ట్రాలకు కేటాయింపుల్లో 30శాతం తగ్గించి సరఫరా చేయడం వల్లే నేడు ఈ పరిస్థితి ఏర్పడి రైతులు ఆందోళనకు గురవుతన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని తక్షణమే యూరియా సరఫరా పెంచాలన్నారు. రామగుండం ఫ్యాక్టరీని తెరిచి ఎరువుల సరఫరా పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ కరుణాకర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపుడి రవి, గౌరవ అధ్యక్షులు ఏపూరి రవింద్రబాబు, జిల్లా నాయకులు పావులూరి మల్లిఖార్జునరావు, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, ఏఐకేఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల వెంగళరావు, నాయకులు కొండపర్తి బాలాజీ, కన్నెబోయిన నర్సింహారావు, గోగుల ఆది, సింగారపు సత్యనారాయణ, అబ్బూరి మహేష్, మార్గం శ్రీను, కొల్లి రవి మాజీ ఎంపీటీసీ నారపోగు హేమ తదితరులు పాల్గొన్నారు

## రేషన్ డీలర్ల సమస్యలపై తాసిల్దార్‌కి వినతి

**- గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని డీలర్ల డిమాండ్**

ముదిగొండ, ప్రభాతవార్త ఆగస్టు 25 :



తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముదిగొండ మండల రేషన్ డీలర్లు తమ సమస్యలను వివరించి మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 17,200 మంది రేషన్ డీలర్లు పనిచేస్తున్నప్పటికీ, తగిన గుర్తింపు, భద్రతా చర్యలు, గౌరవ వేతనాలు నెలవారీగా రావాల్సిన కమిషన్ కూడా అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నెలవారీ కమిషన్ సరిపోకపోవడంతో జీవనోపాధి కష్టమైందని తెలిపారు. డీలర్లకు కనీస వేతనం నెలకు 7 నుండి 10 వేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. "పని భారం పెరుగుతున్న తరుణంలో తగిన న్యాయం చేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి" అని సంఘ ప్రధాన కార్యదర్శి ఆర్.సంజీవరెడ్డి, అధ్యక్షులు కె.శ్రీనివాసులు స్పష్టం చేశారు. తహసీల్దార్ ఈ వినతిపత్రాన్ని స్వీకరించి, ఉన్నత అధికారుల దృష్టికి సమస్యను తీసుకుపోతానని రేషన్ డీలర్లకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు, డీలర్లు పాల్గొన్నారు.

## పంట ధ్వంసం చేసిన నిందితులను శిక్షించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

బోనకల్, ప్రభాతవార్త :



పంట ధ్వంసం చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఆయన సతీమణి మల్లు నందిని పేర్లు పదే పదే ప్రస్తావిస్తూ అర్ధరాత్రి సమయంలో గ్రామ కాగ్రెస్ పార్టీ నాయకుల అండతో అరాచకవాదులు పంటలను ధ్వంసం చేశారని, శాంతిభద్రతలను కాపాడవలసిన చింతకాని పోలీసులు శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తున్నారని, అరాచకవాదులకు అండగా ఉంటున్నారని నున్నా నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామ సమీపంలో, నాగులవంచ రెవిన్యూ పరిధిలోగల ధ్వంసం చేసిన పంటలను సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు బాధిత రైతు సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, చింతకాని మాజీ జెడ్పిటిసి వత్సవాయి జానకి రాములు చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన రైతులు సోమవారం పరిశీలించారు. అనంతరం నున్నా నాగేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ.. మండల పరిధిలోని చొప్పకట్టపాలెం గ్రామానికి చెందిన సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ 2016 సంవత్సరంలో మూడు ఎకరాల వ్యవసాయ భూమిని రూ 18.50 లక్షలకు అదే గ్రామానికి చెందిన నంజాల నాగేశ్వరరావు కు చెందిన చింతకాని మండలం నాగులవంచ రెవెన్యూ పరిధిలోగల వ్యవసాయ భూమిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి సురేష్ రూ. 14.50 లక్షలు అగ్రిమెంట్ ప్రకారం నాగేశ్వరరావుకు చెల్లించినట్టు తెలిపారు. మిగిలిన పైకాన్ని అగ్రిమెంట్ ప్రకారం చెల్లిస్తామని ఆయనని సురేష్ ఎన్నిసార్లు పిలిచిన రాలేదన్నారు. దీంతో చివరికి సురేష్ జిల్లా కోర్టుని ఆశ్రయించినట్లు తెలిపారు. జిల్లా కోర్టు మిగిలిన పైకాన్ని కోర్టులో జమ చేయాలని, ఆ వెంటనే నాగేశ్వరరావు సురేష్ కు రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. కోర్టు ఆదేశాల ప్రకారం సురేష్ మిగిలిన పైకాన్ని కోర్టు లో జమ చేశారని తెలిపారు. అయినా నాగేశ్వరరావు రిజిస్ట్రేషన్ చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. 2016 నుంచి నేటి వరకు ఆ పొలం సురేష్ ఆధీనంలోనే ఉందన.ఆ సంఘటన మరువకముందే ఈనెల 23వ తేదీన అర్ధరాత్రి సమయంలో నాగేశ్వరరావు, అతని కుటుంబ సభ్యులు ట్రాక్టర్ తో పెసర పంటను పూర్తిగా ధ్వంసం చేశారని తెలిపారు. అదేవిధంగా గడ్డి మందు కొట్టి వరి పంటను నాశనం చేశారని తెలిపారు. ఇదంతా చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు స్వయంగా నాగేశ్వరరావుని ప్రోత్సహించి మనకు డిప్యూటీ సీఎం మల్లు విక్రమార్క, ఆయన సతీమణి మల్లు నందిని ఉన్నారని, పంటను ధ్వంసం చేయమని ప్రోత్సహించారని తెలిపారు. సుబ్బారావు ప్రోత్సహంతోనే ఆ పంటలను నాగేశ్వరరావు ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. డిప్యూటీ సీఎంకు, మల్లు నందిని కి తాను చెప్పానని, నీవు ఏది చేసినా చింతకాని పోలీసులు నీ జోలికి రారని సుబ్బారావు ప్రోత్సహించటం వలనే నాగేశ్వరరావు పదేపదే పంట ధ్వంసానికి పాల్పడినట్లు ఆయన తెలిపారు.పదేపదే డిప్యూటీ సీఎం, మల్లు నందిని పేర్లు ప్రస్తావిస్తూ పంటలను ధ్వంసం చేస్తున్నారని, ఇటువంటి అరాచక వాదులకు, నిజంగా వారి మద్దతు, ప్రోత్సాహం ఉందా లేదా అని డిప్యూటీ సీఎం, నందిని సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.20 సంవత్సరాల క్రితం గ్రామాలలో పంటల ధ్వంస, అండగా ఉండటానికా ప్రసాద్ గారు అంటూ ఆయన పోలీసులను ప్రశ్నించారు. సుమారు రూ. 2 లక్షల వరకు పంట నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు. గతంలోనే పంట ధ్వంసం విషయాన్ని వైరా ఏసిపి, వైరా సీఐ కి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. అయినా వారి నుంచి సరైన స్పందన రాలేదన్నారు. పోలీసులు స్పందించకపోవడం వల్లనే రెండోసారి పంట చేతికి వచ్చే దశలో పెసర, వరి పంటను ధ్వంసం చేశారని ఆయన తెలిపారు. ప్రజలు తిరుగుబాటు చేసేవరకు కాంగ్రెస్ నాయకులు ఇటువంటి పనులే చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. పోలీసులు సురేష్ కు న్యాయం జరిగే వరకు సిపిఎం జిల్లా కమిటీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు చలమల హరి కిషన్ రావు, ఉన్నం వెంకటేశ్వర్లు, బండి శ్రీనివాసరావు, తోటకూర మాధవరావు, ఆవుల నాగేశ్వరరావు, గుగులోత్ నరేష్, బూసి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.